# ఎంపిక చేసిన బసవాది శరణుల వచనాలు

## Selected Vachanas in Telugu



All the vachans are selected from the book:
**"Vachanamu"** (A collection of Sharanas Vachanas)
First Published – 2012
Edited in Kannada by: **Dr. M. M. Kalaburgi**.
Editor Telugu translation: **G. Chandrasekhara Reddy.**
Published by: Basava Samithi, Basava Bhavan,
Sri Basaveshwara Circle, Benguluru 560001 Karnataka.

www.lingayatreligion.com

Contents


| | | |
|---|---|---|
| 1. | వచనసాహిత్యం | 7 |
| 2. | గురు బసవన్న (Guru Basava) | 8 |
| 3. | అల్లమప్రభు (Allamaprabhu) | 18 |
| 4. | చెన్న బసవన్న (Chennabasavanna) | 22 |
| 5. | సిద్ధరామేశ్వర (Siddharameshwara) | 27 |
| 6. | అక్క మహాదేవి (Akkamahadevi) | 28 |
| 7. | అక్కమ్మ | 29 |
| 8. | అముగె రాయమ్మ | 29 |
| 9. | ఆయ్దక్కి లక్కమ్మ | 30 |
| 10. | ఉరలింగపెద్దిగారి పుణ్యస్త్రీ కాళవ్వె | 30 |
| 11. | ఎడమఠం నాగిదేవయ్యగారి పుణ్యస్త్రీ మసణమ్మ | 31 |
| 12. | కదిర రెమ్మవ్వ | 31 |
| 13. | కన్నడికాయకద (అద్దంపనుల) రెమమ్మ | 31 |
| 14. | కాటకూటయ్యగారి పుణ్యస్త్రీ రేచవ్వ | 32 |
| 15. | కాలకంటి కామమ్మ | 32 |
| 16. | కొండ మంచన్నగారి పుణ్యస్త్రీ లక్ష్మమ్మ | 32 |
| 17. | కొట్టణపు (దంపుడు) సోమమ్మ | 32 |
| 18. | గజేశ మసణయ్యగారి పుణ్యస్త్రీ మసణమ్మ | 32 |
| 19. | గుండయ్యగారి పుణ్యస్త్రీ కేతలదేవి | 33 |
| 20. | దసరయ్యగారి పుణ్యస్త్రీ వీరమ్మ | 33 |
| 21. | దుగ్గలదేవి | 33 |
| 22. | నాగలాంబిక | 33 |
| 23. | నీలమ్మ | 34 |
| 24. | బత్తలేశ్వరుని పుణ్యస్త్రీ గుడ్డమ్మ | 34 |
| 25. | బాచికాయకపు బసవయ్యగారి పుణ్యస్త్రీ కాళవ్వె | 34 |
| 26. | బొంతాదేవి | 34 |
| 27. | ముక్తాయక్క | 35 |
| 28. | మొళిగె మహాదేవి | 35 |
| 29. | రాయసం మంచనగారి పుణ్యస్త్రీ రాయమ్మ | 36 |
| 30. | రేవణ సిద్ధయ్యగారి పుణ్యస్త్రి రేకమ్మ | 36 |
| 31. | సత్యక్క | 36 |
| 32. | సిద్ధబుద్ధయ్యగారి పుణ్యస్త్రీ కాళవ్వే | 37 |
| 33. | సూళె (వేశ్య) సంకమ్మ | 37 |
| 34. | అడపం అప్పన్నగారి పుణ్యస్త్రీ లింగమ్మ | 37 |
| 35. | హాదరద మారయ్యగారి పుణ్యస్త్రీ గంగమ్మ | 38 |
| 36. | అంగసోంకు లింగతందె (తండ్రి) | 38 |
| 37. | అంబిగర (సరంగు) చౌడయ్య | 38 |
| 38. | అగ్ఘవణి హంపయ్య | 40 |
| 39. | అగ్ఘవణి హొన్నయ్య | 40 |
| 40. | అజగన్న | 40 |
| 41. | అనామిక నాచయ్య | 40 |
| 42. | అప్పిదేవయ్య | 41 |
| 43. | అమరగుండ మల్లికార్జున తండ్రి | 41 |
| 44. | అముగి దేవయ్య | 41 |


www.lingayatreligion.com

| | | |
|---|---|---|
| 45. | అరివిన మారితందె (తండ్రి) | 42 |
| 46. | అవసరం రేకణ్ణ | 42 |
| 47. | ఆదయ్య | 43 |
| 48. | ఆనందయ్య | 44 |
| 49. | ఆయ్దుక్కి (పరిగబియ్యం) మారయ్య | 44 |
| 50. | ఉగ్ఘడింపుల గబ్బిదేవయ్య | 44 |
| 51. | ఉప్పరగుడి సోమిదేవయ్య | 45 |
| 52. | ఉరిలింగదేవుడు | 46 |
| 53. | ఉరిలింగపెద్ది | 46 |
| 54. | ఉళియుమేశ్వర చిక్కన్న | 47 |
| 55. | ఎచ్చరిక కాయకపు ముక్తనాథయ్య | 48 |
| 56. | ఎలెగార (ఆకుల) రామయ్య | 48 |
| 57. | ఏకాంత రామితందె (తండ్రి) | 49 |
| 58. | ఏలేశ్వరం కేతయ్య | 49 |
| 59. | ఒక్కలిగ (కాపు) ముద్దణ్ణ | 49 |
| 60. | కంబం మారితందె (తండ్రి) | 50 |
| 61. | కన్నడి (అద్దం) కాయకపు అమ్మిదేవయ్య | 50 |
| 62. | కన్నాల మారితందె (తండ్రి) | 50 |
| 63. | కరుళ (పేగుల) కేతయ్య | 51 |
| 64. | కలకేతయ్య | 51 |
| 65. | కిన్నెర బ్రహ్మయ్య | 51 |
| 66. | కిలారం భీమణ్ణ | 52 |
| 67. | కూగిన (కూతల) మారయ్య | 53 |
| 68. | కోల శాంతయ్య | 53 |
| 69. | గజేశ మసణయ్య | 54 |
| 70. | గావుది మాచయ్య | 54 |
| 71. | గుప్త మంచన్న | 55 |
| 72. | గురుపురం మల్లయ్య | 56 |
| 73. | గోరక్షుడు | 56 |
| 74. | ఘట్టివాళయ్య | 56 |
| 75. | చందిమరసు | 57 |
| 76. | జగళగంటి (జగడాల) కామన్న | 58 |
| 77. | జేడర దాసిమయ్య | 58 |
| 78. | జోదర మాయణ్ణ | 59 |
| 79. | డక్కా బొమ్మన్న | 59 |
| 80. | డోహార (డొక్కల) కక్కయ్య | 60 |
| 81. | తలారి కామిదేవయ్య | 61 |
| 82. | తురుగాహి (పసులకాపరి) రామన్న | 61 |
| 83. | తెలుగేశ మసనయ్య | 61 |
| 84. | దశగుణ సింగిదేవయ్య | 62 |
| 85. | దసరయ్య | 62 |
| 86. | దాసోహల సంగణ్ణ | 62 |
| 87. | నగెయ (నవ్వుల) మారితందె | 65 |
| 88. | నిజగుణయోగి | 66 |


www.lingayatreligion.com

| | | |
|---|---|---|
| 89. | నివృత్తి సంగయ్య | 66 |
| 90. | నులియ (నులకల) చందయ్య | 66 |
| 91. | పురం నాగణ్ణ | 68 |
| 92. | ప్రసాది భోగణ్ణ | 68 |
| 93. | ప్రసాది లెంక బంకన్న | 69 |
| 94. | బహురూపి చౌడయ్య | 69 |
| 95. | బళ్ళేశ మల్లయ్య | 70 |
| 96. | బాచికాయకం బసవన్న | 70 |
| 97. | బాలబొమ్మన్న | 71 |
| 98. | బాల సంగన్న | 71 |
| 99. | బాహూరు బొమ్మన్న | 72 |
| 100. | బిబ్బి బాచయ్య | 72 |
| 101. | బొక్కసం చిక్కన్న | 73 |
| 102. | భోగన్న | 74 |
| 103. | మడివాళ మాచిదేవుడు | 74 |
| 104. | మడివాళ మాచిదేవుని సమయాచారపు మల్లికార్జునుడు | 76 |
| 105. | మధువయ్య | 76 |
| 106. | మనసంద మారితందె (తండ్రి) | 77 |
| 107. | మనుముని గుమ్మటదేవుడు | 78 |
| 108. | మరుళ శంకరదేవుడు | 78 |
| 109. | మల్లికార్జున పండితారాధ్యుడు | 79 |
| 110. | మళుబావి సోమన్న | 80 |
| 111. | మాదార చెన్నయ్య | 80 |
| 112. | మాదార (మాదిగ) ధూళయ్య | 81 |
| 113. | మారేశ్వరొడెయడు | 81 |
| 114. | మెరె మిండయ్య | 81 |
| 115. | మేదర కేతయ్య | 82 |
| 116. | మైదున (మరిది) రామయ్య | 82 |
| 117. | మోళిగె మారయ్య | 83 |
| 118. | రాయసం మంచన్న | 83 |
| 119. | లద్దె సోమయ్య | 84 |
| 120. | వచనభండారి శాంతరసు | 84 |
| 121. | వీర గొల్లాళుడు | 85 |
| 122. | వేదమూర్తి సంగణ్ణ | 85 |
| 123. | వైద్యుడు సంగన్న | 85 |
| 124. | శంకర దాసిమయ్య | 86 |
| 125. | శివ నాగమయ్య | 86 |
| 126. | శివలెంక మంచన | 86 |
| 127. | సంగమేశ్వరపు అప్పన్న | 87 |
| 128. | సకలేశ మాదిరాజ | 87 |
| 129. | సగరం బొమ్మణ్ణ | 88 |
| 130. | సత్తిగె (గొడుగుల) కాయకం రామయ్య | 89 |
| 131. | సిద్ధాంతి వీరసంగయ్య | 89 |
| 132. | సొడ్డళ 'బాచరసు' | 90 |
| 133. | అడపం అప్పన్న | 91 |


www.lingayatreligion.com

134. అడపం రేచన్న 93
135. హావినహాళు కల్లయ్య 93
136. హుంజినకాళగ (కోడి పంద్యాల) దాసయ్య 94
137. హెండద (సారాయి) మారయ్య 94
138. హెుడెహుల్ల బంకన్న 94
139. కరస్థల మల్లికార్జునదేవుడు 94
140. కాడసిద్ధేశ్వరుడు 95
141. కుష్టగి కరిబసవేశ్వరుడు 96
142. గణదాసి వీరన్న 97
143. గురు సిద్ధదేవుడు 98
144. గుహేశ్వరయ్య 99
145. గోణి మారయ్య 99
146. చెన్నయ్య 100
147. జక్కణయ్య 100
148. తోంటద సిద్ధలింగ శివయోగి 101
149. స్వతంత్ర సిద్ధలింగేశ్వరుడు 102
150. దేశికేంద్ర సంగన బసవయ్య 103
151. నిరాలంబ ప్రభుదేవుడు 103
152. పరంజ్యోతి 103
153. బసవలింగదేవుడు 104
154. బాలసంగయ్య 104
155. మడివాళప్ప 105
156. ముమ్మిడి కార్యేంద్రుడు 106
157. షణ్ముఖస్వామి 106
158. హేమగల్లు హంప 107


www.lingayatreligion.com

## వచనసాహిత్యం

వచన మనేది వేదాలు, బైబల్, కురాన్లవలె పవిత్ర సాహిత్యం. కన్నడ భాషలో బసవాది శరణుల పన్నెండవ శతాబ్దంలో సమకూర్చిన ***"వచనసాహిత్యం"*** అనంతమైన విశ్వసాహిత్యంలో అత్యంత విలక్షణమై, వైశిష్ట్యయుతమై నిత్య నూతన జీవంతో తొణికిసలాడుతూవుంది. అందరికీ శ్రేయొదాయకమైన ఒక కొత్త చైతన్యమయ జీవన విధానాన్ని రూపించి, ఆ జీవన సౌష్ఠవతను ఎత్తిచూపే సమవస్త్రం నిర్దేశించి కీకారణ్యం లాంటి మానవ జన్మపథంలో చెట్లో మిట్టలా పడగొట్టి, ముళ్ళూరాళ్లూ తొలగించి కరుణాత్మకమైన మానవత్వపు రాచబాటను పరచినవాడు మన భక్తి భండారి బసవన్న. ఆ దారిలో నడుస్తూ సులభంగా గమ్యం చేరడానికి ఆనాటి శరణులందరూ నిలబెట్టిన దారిదీపాలూ, చలివేందిరాలూ, సాత్వికాహార విశ్రాంతి ధామాలూ ఈ వచనాలు. మరికొన్ని వారి దారిలోనే నడచి తత్వ వివేచన చేసిన తదుపరి కాలపు శరణుల రచనలు.

www.lingayatreligion.com

# గురు బసవన్న (Guru Basava)

అంగము పైన, లింగ సాహిత్యమైన పిదప
స్థావర దైవాలకు మ్రొక్క కూడదు
తన పురుషుని వదలి న్యులతో కూడిక తగునా?
కర స్థలమున దేవుడుండగా
ధరణిపైని ప్రతిష్ఠలకు మ్రొక్కితే
నరకంలో వుంచుతాడు మా కూడల సంగమదేవుడు/4

నాడు నేడు మరో నాడనవద్దు
నేడే సరి శివ శరణమను వారికి
నేడే తగు హర శరణమను వారికి
నేడే మంచిది మా కూడల సంగని మానక తలచేవారికి. -గురు బసవన్న/8

నాయన మా మాల చెన్నయ్య
పెదనాయన మా డొక్కల కక్కయ్య
చిక్కయ్య మా అయ్య కనవయ్య
అన్నయ్య మా కిన్నరి బ్రహ్మయ్య
నన్నెందుకు గురుతించరు కూడల సంగయ్యా? - గురు బసవన్న/14

లక్కను తిని కరగే దైవాన్నెలా ఒప్పుకొనేదయ్యా
మంటను చూడగానే మొరిగే దైవాన్నెలా ఒప్పుకొనేదయ్యా
అవసరంవస్తే అమ్ముకొనే దైవాన్నెలా ఒప్పుకొనేదయ్యా
బెదిరినపుడు పాతిపెట్టే దైవాన్నెలా ఒప్పుకొనేదయ్యా
సహజభావుడు నిజైక్యుడు కూడల సంగమ దేవుడొక్కడే దైవం. /17

ఎల్లప్పుడూ లోకుల ఇళ్ళవాకిళ్ళ వద్ద
కాచుకొని వుంటున్నాయి కొన్ని దైవాలు
పొమ్మన్నా పోవు
కుక్క కన్నా హీనం కొన్ని దైవాలు
లోకులను వేదించుకొని తినే కొన్ని దైవాలు
తామేమి ఈయగలవు కూడల సంగమదేవా./33

ఆద్యుల వచనాలు పరుషవేది చూడన్నా
సదాశివుడను లింగం నమ్ముతుంది
నమ్మడంతో నీది గెలుపు కనుమన్నా
అధరానికి చేదు ఉదరానికి స్వాదు (రుచి)
కూడల సమగని శరణుల వచనాలు వేము జుర్రినట్లు! - గురు బసవన్న/39

ఎవరు కోపించి మాత్రం మమ్మేమి చేయగలరు
ఊరికి ఊరే కోపించినా మమ్మేమి చేయగలరు
మా వరునికి కన్నే నీయకండి

మా శునకానికి తళియలో పెట్టకండి
ఏనుగు పై పోయేవాణ్ణి కుక్క కరవగలదా?
మాకు మా కూడల సంగడున్నంత వరకు? - గురు బసవన్న/51

ఇరువురు ముగ్గురు దేవుళ్ళని రెచ్చిపోయి మాట్లాడకు,
ఒక్కడే చూడండిరా, ఇర్వురనేది అసత్యం చూడుమా
కూడల సంగమదేవుడు గాక ఇహలేదన్నది వేదం./61

తినే కంచంలోని కంచు వేరుకాదు
చూచే అద్దం యొక్క కంచు వేరుకాదు
భాండం ఒకటే భాజనం ఒకటే
మెరిస్తే అద్దమనిపించినదయ్యా
తెలుసుకొంటే శరణుడు - మరచిపోతే మానవుడు
మరువక పూజించు కూడల సంగని! /65

కలవారు శివాలయం కట్టించారు
పేదను నేనేమి చేయగలనయ్యా
నా కాళ్ళే స్థంభాలు, దేహమే దేవాలయం
శిరస్సు పసిడి కలశమయ్యా
కూడల సంగమదేవా వినవయ్యా
స్థావరానికి క్షతివుంది, జంగమానికి లేదు. - గురు బసవన్న/ 75

ఎందెందు చూసినా అందందు నీవే దేవా!
సకల విస్తారపు రూపు నీవే దేవా
"విశ్వతో: చక్షు"వు నీవే దేవా
"విశ్వతోముఖుడ"వు నీవే దేవా
"విశ్వతోబాహు"వు నీవే దేవా
"విశ్వతో పాదమీవే" దేవా, కూడల సంగమదేవా! - గురు బసవన్న/85

మావాళ్ళొప్పుకొంటే శుభలగ్న మనండయ్యా
రాశి కూటం, ఋణ సంబంధం వుందని చెప్పండయ్యా
చంద్రబలం తారాబలం ఉందని చెప్పండయ్యా
రేపటి కన్నా నేడే మంచిదని చెప్పండయ్యా
కూడల సంగమదేవుని పూజాఫలం మీదయ్యా -గురు బసవన్న/101

ఎప్పుడొచ్చారు బావున్నారా అన్నంతనే
మీ ఐశ్వర్యం ఎగిరి పోతుందా?
కూర్చోండి అంటే నేలలో గుంత పడుతుందా?
వెంటనే పలుకరిస్తే మీ తల పగిలి పోతుందా?
పెట్టలేక పోయినా ఒక్క గుణమైనా లేకుంటే
ముక్కును కోయక వదిలేనా కూడల సంగమదేవుడు - గురు బసవన్న/112

నాగశిలలు కనిపస్తే పాలు పోయమంటారు

www.lingayatreligion.com

నిజమైన పాముల్ని కనపడగానే చంపమంటారయ్యా
తినగోరే (ఆకలితో) జంగముడొస్తే పదపద మంటారు
నినలేని లింగానికె బోనం చేయమంటారయ్యా
మా కూడల సంగని శరణులను చూచి ఉదాసీనం వహిస్తే
రాతిని గ్రుద్దుకొన్న మట్టిపెళ్ళలా ఔతారయ్యా/148

కాకి ఒక మెతుకగపడ్డా పిలువదా తన బలగాన్ని?
కోడి ఒక పురుగును చూస్తే పిలువదా తన కులాన్నంతా?
శివభక్తుడై భక్తిపక్షంగా లేకుంటే కాకి కోళ్ళకన్నా హీనం కదా?
కూడల సంగమదేవా! - గురు బసవన్న/152

కీటకం పట్టుదారాల గూడు చేసుకొని చుట్టినట్లు
దారానికి నూలేడనుండి తెచ్చిందయ్యా
రాట్నంలేదు, దానకి దూది మొదటే లేదు నేసిన వారెవరో
తనదేహపు నూలు తీసి ప్రసరింప జేసి
అందులో నానందంగా ఆటలాడి
చివరికి తనలోనే దాన్ని దాచుకొన్నట్లు
తనవల్ల నైన జగతిని తనలోనే చేర్చుకోగలడు
మా కూడల సంగమదేవుడు - గురు బసవన్న/160

నరకువాడే మాదిక మురికి తినువాడే మాల
కులమేదీ? వారల కులమేదీ?
సకల జీవాత్ములకు మేలునె కోరెడు
మా కూడల సంగని శరణులే కులజలు - గురు బసవన్న/175

చిలుక ఇతరులకు జోస్యం చెప్పి ఏమి ఫలం?
పిల్లి వచ్చు టెరుగదు
జగమంతా చూచుకన్న
తనను చంపు బాణాన్ని చూడనేరదు
ఎదిరి గుణం తెలుసునంటారు, తమగుణ మెరుగరు
కూడల సంగమదేవా - గురు బసవన్న/185

జంబూ ద్వీప నవఖండ పృథ్విలో
వినండయ్యా ఇరువురు చేసిన బాసలు
చంపుతాననే బాస దేవునిది గెలుస్తాననే బాస భక్తునిది
సత్యమనే మొనదేలిన కత్తిని చేబట్టి
సద్భక్తులు గెలిచారు కనుమా కూడల సంగమదేవా - గురు బసవన్న/200

జగమంత, గగనమంత మిక్కిలియంత మీయంత
పాతాళనికి క్రిందుగా అట్టట్టు మీ శ్రీ చరణం
బ్రహ్మాండంపై అట్టట్టు మీ శ్రీ మకుటం
అగమ్య అగోచర అప్రతిమ లింగమా! కూడల సంగమదేవా
నా కరస్థలానికి వచ్చి చులక నైతిరయ్యా - గురు బసవన్న/201

www.lingayatreligion.com

జాగ్రతస్వప్న సుషుప్తుల్లో మరొకటి తలిస్తే
తలపందెం తలపందెం
పొల్లయితే దేవా తలదండం తలదండం
కూడల సంగమదేవా
మీరుగాక ఇతరుల తలిస్తే తలదండం తలదండం./204

జాతిని బట్టి మైల నెన్నుతావు
జ్యోతిని బట్టి చీకటిని వెదుకుతావు
ఇదేలోయ్ పిచ్చి మానవా? జాతిలో ఆధికుడంటావ్
విప్ర శతకోటులుండినా ఫలమేమోయ్
"భక్తుడె శిఖాంణి" అంటుంది వచనం
మా కూడల సంగమదేవుని శరణుల పాదపరుషాన్ని నమ్మి
చెడిపోకు మానవా - గురు బసవన్న/205

జోన్నవాళినిగాను వేళవాళి వాణ్ణి నేనయ్యా
మాలిమిచెడి పరుగెతే బంటును నేను కానయ్యా
విను, కూడల సంగమదేవా
మరణమే మహార్నవమి - గురు బసవన్న/ 206

జ్ఞానబలంతో అజ్ఞానానికి కీడు చూడవయ్యా
జ్యోతిబలంతో కారుచీకటికి కీడు చూడవయ్యా
సత్యబలంతో అసత్యానికి కీడు చూడవయ్యా
పరుసవేది బలంలో అవలోహాలకు కీడు చూడవయ్యా
కూడల సంగని శరణుల అనుభావ బలంతో
నా భవానికి కీడు చూడవయ్యా - గురు బసవన్న/207

తనువు మీదన్న మీదట నాకు వేరే తనవు లేదు
మనసు మీదన్న మీదట నాకు వేరే మనసు లేదు
ధనము మిదన్న మీదట నాకు వేరే ధనము లేదయ్యా
ఇటులి త్రివిధాలూ మీవని తెలిసికొన్నాక
నాకు ఇతర విచారాలుంటాయా కూడల సంగమదేవా - గురు బసవన్న/208

తన నాశ్రయించిన రతి సుఖం, తాను తినే భోజనం
ఇతరులతో చేయించవచ్చునా?
తన లింగానికి చెసె నిత్యనేమాల్ని తానే చేయాలిగాని
ఇతరుల చేతులతో చెయించవచ్చునా
ఊరక నెపానికి చేసేరుకాని
మిమ్మ నెక్కడ తెలియగలరు కూడల సంగమదేవా! -ధర్మ గురు బసవన్న/215

దాసి పుత్రుడుకాని వేశ్యా పుత్రుడుకానీ
శివదీక్ష గొన్న పిదప సాక్షాత్ శివుడని వందించి పూజించి
పాదోదక ప్రసాదాలు స్వికరించుటే ఉచితం

www.lingayatreligion.com

అలాగాక ఔదీశీన్యం పూని తొలగేవారికి
పంచ మహాపాతక నరకం కనుమా
కూడల సంగమదేవా - గురు బసవన్న/224

దేవా, దేవా విన్నప (మవధారు) మాలించు
విప్రుడు మొదలు అంత్యజుని వరకూ
శివభక్తులైన వారి నెల్లరినీ ఒకటే అంటాను
బాపన మొదలు శ్వపచుని వరకూ
భవియైన వారి నెల్లరినీ, ఒక్కటే నంటాను
ఇట్లని నమ్ముతోంది నా మనసు
ఈ పలికిన పలుకులతో సూదిమొన అంత తేడావున్నా
పళ్ళు కనిపించేలా ముక్కు కోసేయ్ కూడల సంగమదేవా - గురు బసవన్న/229

దేవుడొకడు పేరుల అనేకం
పరమ పతివ్రతకు వరుడొకడే
మరొకరిపై వాలితే చెవిముక్కులు కోస్తాడు
పలువురు దేవతల ఎంగిలి తినేవాళ్ళ నేమనేది
కూడల సంగమదేవా!/230

దేవలోక మర్త్యలోకం అనేవి వేరుగా లేవు చూడండిరో
సత్యం చెప్పడమే (పలకడమే) దేవలోకం మిథ్య నాడటమే మర్త్యలోకం
ఆచారమే స్వర్గం, అనాచారమే నరకం
కూడల సంగమదేవా నీవే ప్రమాణం -గురు బసవన్న/231

దేవలోకం మర్త్యలోకములని వేరుగా ఉన్నాయా?
ఈ లోకంలోనే మళ్ళీ అనంత లోకాలా?
శివలోకం శివాచారమయ్యా
శివభక్తుడున్న తావే శివలోకం
భక్తుని ముంగలే వారణాసి, కాయకమే కైలాసం
ఇది సత్యమయా కూడల సంగమదేవా! - గురు బసవన్న/232

దేవ సహితుడై భక్తుడు ఇంటికి వస్తే
కాయక మేదని అడిగితినంటే
మీ ఆన! పురాతనులాన! తలదండం తలదండం
కూడల సంగమదేవా భక్తులందు కులాన్ని ఎంచితే
మీ రాణివాసంపై ఆన. - గురు బసవన్న/233

నమ్మిన భార్యకు మగడొకడే చూడండిరో
నమ్మగల భక్తునికి దేవుడొకడే చూడండిరో
వద్దు వద్దు అన్యదైవాల సంగము! నీచం
వద్దు వద్దు పరదేవుల సంగము నీచం
కూడల సంగమదేవుడు చూస్తేనే ముక్కుకోసేస్తాడు చూడండిరో/241

www.lingayatreligion.com

రేపు రానున్నది మాకినాడే రానీ
నేడు రానున్నది మాకిప్పుడే రానీ
దీనికెవరు బెదురుతారు దీనికెవరు అదురుతారు
"జాతస్య మరణం ధృవం" అని వున్నందున
మా కూడల సంగమ దేవుడు వ్రాసిన వ్రాతను తప్పించగా
హరిబ్రహ్మాదుల కలవిగాదు - గురు బసవన్న/249

నీళ్ళు కనిపిస్తే మునక లేస్తారయ్యా
చెట్టు కనిపిస్తే ప్రదక్షిణలు చేస్తారయ్యా
ఇంకిపోయే నీటిని, ఎండే చెట్టును
మెచ్చు కొనేవాళ్ళు మిమ్ము నెక్కడ తెలియగలరు
కూడల సంగమదేవా/257

పలికితే ముత్యాల హారంలా వుండాలి
పలికితే మాణిక్యపు కాంతిలా వుండాలి
పలికితే స్పటికపు శలాకలా వుండాలి
పలికితే లింగం మెచ్చి ఔనౌననాలి
పలికినట్లుగా నడవకుంటే
కూడల సంగమ దేవుడేట్లా దయ చూస్తాడయ్యా. - గురు బసవన్న/260

నేల ఒకటే మాలవాడకూ శివాలయానికీ,
నీరొకటే శౌచాచమనములకు
కులం ఒక్కటే తన్ను తానెరిగిన వారికి
ఫలమొకటే షడ్దర్శన ముక్తికి
నిలువొకటే కూడల సంగమదేవా నిన్నెరిగిన వానికి! - గురు బసవన్న/263

న్యాయనిష్ఠురి, దాక్షిణ్యపరుడ గాను
లోకవిరోధి శరణుడెవరికీ బెదిరేవాడు కాడు
కూడల సంగమ దేవుని రాజతేజంలో ఉండటం వలన - గురు బసవన్న/266

పట్టముకట్టిన పిదప లక్షణాల నెంచడమా?
లింగదేవుని పూజించి కులమడుగుతారా? అయ్యా
కూడల సంగమ దేవుడు
భక్తకాయం మమకాయ మన్నాడు కదా! /267

పరచింతలు మనకేలనయ్యా మనచింతలు మనకు చాలవా?
కూడల సంగమదేవుడు ప్రసన్నుడయ్యాడో లేదో నన్నుచింత
పరచుకోనూ వుంది కప్పుకోనూ వుంది - గురు బసవన్న/268

వచ్చినదేమైనా స్వీకరించడం నేమం
ఉన్నదాంట్లో వంచన చేయకుండుటే నేమం
నడచి తప్పకుంటే నేమం పలికి బొంక కుండుటే నేమం
మా కూడల సంగని శరణులు రాగా

www.lingayatreligion.com

ఆ దొరలకు సిరుల నొప్పించడమే నేమం - గురు బసవన్న/271

జలారి నీరు తేటగా నుంటే మాత్రమేమి?
చెల్లని రూపాయి మరెక్కడుంటేనేమి?
ఆకాశ మామిడి పండైతే మాత్రమేమి?
కొయ్యలేదు మెయ్యలేదు
కూడల సంగుని శరణుల అనుభావం లేనివాడు
ఎక్కడుంటేనేమి? ఎలా వుంటేనేమి? - గురు బసవన్న/274

భక్తుడు భక్తుని ఇంటికొస్తే భృత్యాచారం చేయాలి
కర్తగా కాళ్ళు కడిగించుకొంటే
మున్ను పూనిన భక్తికి హాని
లక్ష ఆమడలు దారిని పోయి
భక్తుడు భక్తుణ్ణి చూడటం సదాచారం
అక్కడ కలసి దాసోహం చేశారా
కలసుకొంటాడు మా కూడల సంగయ్య తానుగా - గురు బసవన్న/294

భక్తుల్ని చూడగానే బోడులప్పిరయ్యా
సవణుల చూడగానే బిత్తల లప్పిరయ్యా
బాపనల చూడగానే హరినామ మంటారయ్యా
వారివారిని చూచనప్పుడు వారివారిలాగా!
లంజకు పుట్టిన వారిని చూపకవయ్యా
కూడల సంగయ్యను పూజించి అన్యదైవాలకు వ్రాలి
భక్తులనిపించుకొనే అజ్ఞానలను నేనే మందునయ్యా?/296

మట్టి మూకుడు దైవం, చేటదైవం, వీధిలో రాయి దైవం
దువ్వెన దైవం, వింటినారి దైవం కనండిరో
కొలతసేరు దైవం, చిరుచెంబు దైవం కనండిరో
దైవము దైవమే అంతా నిండి కాలూన చోటులేదు
దేవుడొక్కడే! కూడల సంగమ దేవుడు./309

మూకుడు చేయాలంటే మొదట మన్నుండాలి
సింగారపు నగలకు మొదట బంగార ముండాలి
శివపథం గ్రహించానికి మొదట గురుపథం పట్టాలి
కూడల సంగమ దేవుని తెలియాలంటే
మొదట శరణుల సంగం కావాలి - గురు బసవన్న/310

ఇల్లు చూస్తే పేదలు ఉల్లం ఎంతో ఘనం
జవ్వనుల ఎడ శుచులు సర్వాంగాల్లో మొనగాళ్ళు
సరకుల కనువులేదు తదవసరానికున్నది
కూడల సంగని శరణులు స్వతంత్ర ధీరులు - గురు బసవన్న/ 313

లోకపు వంకరలు మీరెందుకు దిద్దడం

మీమీ తనువులు సరిచూసుకోండి
మీమీ మనసులు సరిచేసుకోండి
పొరుగింటి దు:ఖానికి ఏడ్చేవారిని మెచ్చుడు
మా కూడల సంగమదేవా! - గురు బసవన్న/352

విష్ణువును పూజించి భుజము కాల్పించుకొనడం చూచా
జినుని పూజించి బత్తలియగుటను చూచా
మైలారుని పూజించి కుక్కై మొరిగింది చూచా
మా కూడల సంగము పూజించి దేవా
భక్తులనిపించుకొనుట చూచా/357

వేదాన్ని వేదానికి ఒర కడతా
శాస్త్రాలకు సంకెళ్లు వేస్తాను
తర్కం వీపున తోలు వలుస్తాను
ఆగమాల ముక్కు కోస్తాను చూడవయ్యా
మహాదాని కూడల సంగమదేవా
మాదిక చెన్నయ్య ఇంటిబిడ్డను నేనయ్యా - గురు బసవన్న/359

వేదం గడగడ వణికింది
శాస్త్రం జారి నేలకూలిందయ్యా
తర్కం తర్కించడం తెలియక ముక్కుపట్టుకొన్నదయ్యా
ఆగమాలు దవ్వుగా తొలిగినవయ్యా
మా కూడల సంగయ్య
మాదిగ చెన్నయ్య ఇంట భుజించి నందుకు - గురు బసవన్న/360

వేదాలు చదివితేనేమీ? శాస్త్రాలు వింటేనేమి?
జపం చేస్తే నేమీ? తపం చేస్తేనేమీ?
ఏమి చేస్తే మాత్రమేమి?
మా కూడల సంగయ్య మనసులో దూరనంత వరకు? - గురు బసవన్న/361

శరణుడు నిద్రిస్తే జపం చూడండిరో
శరణుడు మేలుకోని వుంటే శివరాత్రి చూడండిరో
శరణుడు నడచిందే పవిత్రం చూడండిరో
శరణుడు పల్కిందే శివతత్త్వం చూడండిరో
కూడల సంగని శరణుని కాయమే కైలాసం చూడండిరో - గురు బసవన్న/363

శాస్త్రం ఘనమందునా? కర్మను భజిస్తుంది
వేదం ఘనమందునా? ప్రాణి వధను చెబుతోంది
శ్రుతులు ఘనమందునా? ముందుంచి వెతుకుతాయి
అక్కడెక్కడా నీవు లేవు కనుక
త్రివిధ దాసోహముల ద్వారా కాక చూడరాదు
కూడల సంగమ దేవుని!/364

www.lingayatreligion.com

శివజన్మలో పుట్టి లింగైక్యులై
తన అంగం మీద లింగం ఉండగా
అన్యులనే పాడి, అన్యులనే పొగిడి
అన్యుల వచనాలను పొగిడితే కర్మవదలదు భవబంధనం తప్పదు
శునకయోనిలో వచ్చుట తప్పదు
అందువలన కూడల సంగమదేవా
మిమ్ము నమ్మీ నమ్మని డాంభికులకు
ఇసుక గోడనుకట్టి నీట కడిగినట్లయినదయ్యా/366

సంసారమను అడివిలో పులులుండే ఎలుగులుండే
శరణుడు వెరవడు వెరవడు మహాధీర శరణుడదరడు బెదరడు
కూడల సంగని శరణునికి నిర్భయము - గురు బసవన్న/373

సతిపతిలిద్దరూ పరస్పరం సమరసంగా వుంటే
అదే చెయ్యము
కూడల సంగమదేవా దేవుని కూడే కూటము - ధర్మ గురు బసవన్న/378

సార సజ్జనుల సంగమది మంచిది కనుమయ్యా
దూర దుర్జనుల సంగమది భంగమయ్యా
సంగములు రెండుంటాయి. ఒకటి పట్టు రెండో దొడగొట్లు
మంగళమూర్తి మా కూడల సంగని శరణుల సంగములు. - గురు బసవన్న/383

సారం సజ్జనుల సంగము సలుపదగినది
దూర దుర్జనుల సంగం వద్దయ్యా
ఏపామైతేనేమి? విషం ఒక్కటే
అలాంటివారి సంగం వద్దయ్యా
అంతరంగం శుద్ధంగా లేనివారి సంగం
హాలాహలం కాలకూట విషమె కూడల సంగమదేవా. - గురు బసవన్న/384

సెట్టి అనగలనా? సిరియాళుని
మడివాలుడన గలనా? మాచయ్యను
డొక్కలవాడన గలనా? కక్కయ్యను
మాదిగవాడన గలనా? చెన్నయ్యను
నేను బాపడనంటే కూడల సంగయ్యా నవ్వుతాడయ్యా - గురు బసవన్న/388

పాలవాగులో బెల్లమే బురద చక్కెర ఇసుక
తవరాజపు మీగడ లాగా ఆద్యుల వచనాలుండగా
మరో బావిని త్రవ్వి ఉప్పునీరు త్రాగేవాని గతిలా
అయిపోయిందీ నామతి, కూడల సంగమదేవా! - గురు బసవన్న/404

పాల నేమం, పాలమీగడ నేమం
మీగడ తిసిన పిదప కిచ్చిడి నేమం
వెన్న నేమం, బెల్లం నేమం

అంబలి నేమం వారి నెవరిని గాన!
కూడల సంగని శరణల్లో
అంబలి నేమంవాడు మాదిగ చెన్నయ్య - గురు బసవన్న/405

పాల ఎంగిలి దూడది; నీళ్ళ ఎంగిలి మత్స్యానిది
పూల ఎంగిలి తుమ్మెదది
ఎలా పూజించేది శివశివా! ఎలా పూజింతును?
ఈ ఎంగిళ్ళను దాటడం నావల్ల కాదు
దక్కిందే గైకో కూడల సంగమదేవా! - గురు బసవన్న/406

ముట్టు నిలిచికాక పిండం నెలవుకు ఆశ్రయమేదయ్యా
శుక్ల - శోణితముల వ్యవహారం ఒకటే
ఆశ - ఆమిషాలు, రోష హర్షాలు, విషయాదులున్నీ ఒకటే
ఏమి చదివి, ఏమి విని, ఏమి ఫలం?
కులజు డనడానికి ఏమిటి సాక్ష్యం?
"సప్తధాతు సమం పిండం సమయోని సముద్భవం|
ఆత్మజీవసమాయుక్తం వర్ణానాంకిం ప్రయోజనం?|
అనడంవల్ల కాచి కమ్మరియైనాడు! ఉతికి చాకలియైనాడు
మగ్గంపట్టి సాలెయైనాడు! వేదము చదివి పారుడైనాడు
చెవుల్లోంచి పుట్టినవారున్నారా? లోకంలో
అందువల్ల కూడల సంగమదేవా
లింగస్థల మెరిగిన వాడే కులీనుడు - గురు బసవన్న/428

మాల మాదిగ భక్తుడైతే ఆతనింటి కుక్కను
పంచమహావాద్యాలతో సన్మానించనా?
నెలవు ప్రకటించి ఊఘే ఛాంగు భళాయని
కులమెక్కువ పారుని సిద్ధికి మెచ్చునా?
మీ శరణుల మహిమ గొప్పకే గొప్ప
ఒరే ఒరే కూడల సంగమదేవా మిము నమ్మనివాడే మాల? - గురు బసవన్న/429

పొలియుంటుందా లింగ మున్నచోట
కులముంటుందా జంగమ మున్నచోట
ఎంగిలుంటుందా ప్రసాద మున్నచోట
అపవిత్రపు మాటలాడే సూతకమే పాతకం
నిష్కళంక నిజైక్య త్రివిధ నిర్ణయం
కూడల సంగమదేవా మీ శరణులకు గాక వల్లకాదు./ 431

# అల్లమప్రభు (Allamaprabhu)

అజ్ఞానమనే ఉయ్యాలలో
జ్ఞానమనె శిశువును పడుకోబెట్టి
సకల వేదశాస్త్రములనే తాళ్లు కట్టి
పట్టి ఊపుతూ జోల పాడుతోంది
భ్రాంతి అనే తల్లి.
ఊయల విరిగి తాళ్లు తెగి
జోల పాట నిలువక పోతే
గుహేశ్వరుడనే లింగం కానలేము - అల్లమప్రభు/447

అమృతసాగరంలోనే వుండి ఆవును గురించిన చింత ఎందుకు?
మేరువు మధ్యదాగి బంగరు పోడిని కడిగే చింత ఎందుకు?
గురునితో చేరి తత్త్వవిద్యల చింత ఎందుకు?
ప్రసాదంలో వుండి ముక్తిని గురించి చింత ఎందుకు?
కరస్థలాన లింగమున్న తరువాత
ఇంక వేరే చింతలెందుకు చెప్పరా గుహేశ్వరా?/ 451

బంగారు మాయ అంటారు - బంగారు మాయకాదు
అంగన మాయ అంటారు - అంగన మాయకాదు
కనుముంగిట మట్టిమాయ అంటారు - మట్టిమాయ కాదు
మనసు ముంగిట ఆశే మాయ కనమా గుహేశ్వరా. - అల్లమప్రభు /464

రెండు కళ్లకు ఒకే చూపైనట్లు
దంపతులేక భావంతో నిలిచినపుడు
గుహేశ్వర లింగానికి నివేదనమైనది సంగన బసవన్న -అల్లమప్రభు/472

కల్యాణమను ప్రమిదలోన
భక్తి రసమను నూనెను పోసి
ఆచారమనె ఒత్తితో
బసవన్న అను జ్యోతి తాకించగా
పూని వెలుగు చుండెనయ్యా శివుని ప్రకాశం
ఆ వెలుగులో ఒప్పియుండిరయ్యా
అసంఖ్యాత భక్త గణములు
శివభక్తులున్న క్షేత్రమే అవిముక్త క్షేత్రమనేది అబద్ధమా?
గుహేశ్వర లింగమందు
నా పరమారాధ్యుని సంగని బసవన్నను గని
బ్రతికితిని కనుమా సిద్ధరామయ్యా. -అల్లమప్రభు/496

కుమ్మరి పురుగులా
ఒంటికి మన్నంటకుండ వున్నావుగా బసవన్నా
నిటిలోని తామర (పువ్వు)లా

www.lingayatreligion.com

తడిసి తడియనట్లు వున్నావుగా బసవన్నా
జలంలోని తామరలా
అంటి అంటనట్లు వున్నావుగదా బసవన్నా
గుహేశ్వరలింగం అనతి మీద
దేహాభిమాన మత్తులైన
ఐశ్వర్యాంధ కుల మతము
నేమి చేయ వస్తివయ్యా
సంగన బసవన్నా -అల్లమప్రభు/509

తనువు బత్తలగా నుంటేనేమి శుచి కాకున్నంత వరకు
తల బోడైతేనేమి భావము బయలుకానంత వరకు
భస్మము పూసితే నేమి?
కరణాదుల గుణాల నొత్తి త్రొక్కి కాల్చనంత వరకు
ఇట్లాంటి ఆశల వేషపు భాషకు
గుహేశ్వరా నీవు సాక్షిగా ఛీకొడతాను. - అల్లమప్రభు/530

తల్లిదండ్రులు లేని కన్నా
నీకు నీవే పుట్టి పెరిగితివి కదా
నీ పరిణామమే నీకు ప్రాణతృప్తిగా ఉంది కదా!
భేదకులకు అభేద్యుడనై నిన్ను నీవే వెలుగుచున్నావు కదా!
నీ చరిత్ర నీకు సహజము గుహేశ్వరా - అల్లమప్రభు/536

దేహంలో దేవాలయముండి
మరినేరే దేవళ మేలయ్యా
రెండింటిని చెప్పరాదయ్యా
గుహేశ్వరా నీవు రాయివైతే నేనేమౌతాను? - అల్లమప్రభు/541

మానులోని ఆకులూ పళ్లు
క్రమానుగుణంగా కనుపించినట్లుగా
హరునిలోపలి ప్రకృతి స్వభావాలు
హరుని భావేచ్ఛతో కానుపించు కొంటాయి
లీల యైతేను ఉమాపతి
లీల మానితే స్వయంభువు గుహేశ్వరా - అల్లమప్రభు/587

మర్త్యలోకములోని మానవులు
దేవళమందొక దేవుని చేయ
నేనబ్బుర పడితిని
నిత్యానికి నిత్యంగా అర్చన పూజనలు చేయించి
వైభోగము నెరపే వారిని చూచి నేనబ్బుర పడితిని
గుహేశ్వరా
మీ శరణులు, గతమున లింగమునుంచి పోయారు - అల్లమప్రభు/588

మాటన్నది జ్యోతిర్లింగం స్వరమనేది పరతత్వం

www.lingayatreligion.com

తాళవాద్య సంపుటమన్నది నాదబిందు కళాతీతం
గుహేశ్వరుని శరణులు
మాట్లాడి మైలచెందరు వినరా ఉన్మాదీ. - అల్లమప్రభు/592

స్నానించి దేవుని పూజింతుననే సందేహి మానవా వినరోరీ
స్నానించదా చేప? స్నానించదా మొసలి?
తాను స్నానించి తనమనసు శుచికానంత వరకు
ఈ మాయల మాటలు మెచ్చునా మా గుహేశ్వరుడు. - అల్లమప్రభు/593

మబ్బుల మాటున మెరపులా
బయలు మాటున ఎండమావిలా
శబ్దము మాటున నిశ్శబ్దములా
కన్నుల మాటున వెలుగులా
గుహేశ్వరా మీ తీరు. - అల్లమప్రభు/596

వేదాలనేవి బ్రహ్మయ్య బూటకం
శాస్త్రములనేవి సరస్వతమ్మ పితలాటకం
ఆగమాలనేవి ఋషుల ఉన్మాదం
పరాణాలనేవి పూర్వుల నాటకం
ఈలాగున వీటిని తెలిసిన వారిని వీధికిలాగి
నిజంగా నిందించేవాడే గుహేశ్వరునిలో
అచ్చంగా లింగైక్యుడు. - అల్లమప్రభు/607

వేదం ప్రమాణం కాదు శాస్త్రమూ ప్రమాణం కాదు
శబ్దం ప్రమాణం కాదు చూడండహో లింగానికి
అంగసంగం నడుమ నుండి, దాచుకొని వాడకొన్నాడు
గుహేశ్వరా మీ శరణుడు - అల్లమప్రభు/608

వేదమనేది చదువుల మాట
శాస్త్రమనేది సంతల సుద్దులు
పురాణములనేది దొంగల గోష్ఠి
తర్కమనేది టగరుల పోరు
భక్తి అనేది, కోరి, అనుభవించే లాభం
గుహేశ్వరడు అందని ఘనము. -అల్లమప్రభు/ 609

వేదాలు అందుకోవడం తెలియక చెడ్డాయి
శాస్త్రాలు సాధించుటెరుగక చెడ్డాయి
పురాణాలు పూరించుట తెలియక చెడ్డాయి
పెద్దలు తమ్ముతా మెరుగక చెడ్డారు
తమ బుద్ధి, తమనే తిన్నది
మిమ్మెక్కడ తెలిసేరురా గుహేశ్వరా. - అల్లమప్రభు/610

సతిని గాంచి వ్రతియైనాడు బసవన్న

www.lingayatreligion.com

వ్రతియై బ్రహ్మచారియైనాడు బసవన్న
బ్రహ్మచారియై భవరహితుడైనాడు బసవన్న
గుహేశ్వరా మిలో బాలబ్రహ్మచారియైనది బసవన్న ఒక్కడే. -అల్లమప్రభు/618

చుట్టి చుట్టి వస్తే లేదు లక్షగంగల్లో మునిగిన లేదు
కొట్టకొనల మేరుగిరినెక్కి కెకలిడిన లేదు
నిత్య నేమముతో తనువు తాకినా లేదు
నిత్యానికి నిత్యం తలచే మనసును
ఆనాటి కానాటికి అట్టిట్టు తిరిగే మనసును
చిత్తంలో నిలుపగల్గితే నిర్మలమైన వెలుగు గుహేశ్వరలింగము - అల్లమప్రభు/625

పాల నేమము పట్టినవాడు పిల్లియై పుడతాడు
శనగల నేమము పట్టినవాడు గుర్రమై పుడతాడు
ఆర్ఘ్యపు నేమము పట్టినవాడు కప్పయై పుడతాడు
పూల నేమము పట్టినవాడు తుమ్మెదై పుడతాడు
ఇది షడు స్థలమునకు వెలుపలనే సుమా
నిజభక్తి లేనివారిని చూసియు మెచ్చడు గుహేశ్వరుడు - అల్లమప్రభు/635

www.lingayatreligion.com

## చెన్న బసవన్న (Chennabasavanna)

అంగంపై లింగసాహిత్యమైన పిదప
తీర్థ క్షేత్రయాత్ర లెందుకయ్యా!
అంగం మీది లింగం స్థావర లింగాన్ని తాకితే
దేన్ని ఘనమనను! దేన్ని చిన్నదనగలను!
తాళ సంపుటానికిరాని ఘనం తెలియక చెడ్డారు
జంగమ దర్శనం శిరసు తాకి పావనం
లింగ దర్శనం కరం తాకి పావనం
దరిసున్న లింగాన్ని మిథ్య చేసి
దూరాననున్న లింగానికి మొక్కే
వ్యర్థవ్రతుణ్ణి చూపించకయ్యా
కూడల చెన్న సంగయ్యా /653

అంగం మీద లింగదారణ మయ్యాక
మళ్ళీ భవిని మిత్రుడని కలిపితే
కోండమారికి బలికావడం తప్పదు
పచ్చిమట్టితో చేసిన కుండ అగ్నిముఖం నుండి వచ్చాక
అది తన పూర్వకులాన్ని కలపుకుంటుందా?
అగ్ని దగ్ధ ఘట: ప్రాహెుర్న భూయొ మృత్తికాయతే|
తచ్చి వాచార సంగేన నపునర్మానుషో భవేత్|
అందువల్ల, నాస్తి పూర్వకుదైన భక్తుడపూర్వుడు
కూడల చెన్న సంగమదేవా/654

తినేది తినిపించేది శివాచారం
ఇచ్చేది పుచ్చుకునేది కులాచారం అనే
అనాచారపరుని మాట వినరాదు
విప్రుని మొదలు అంత్యజునిదాకా శివభక్తులొక్కటే అని
ఇచ్చిపుచ్చు కోవడం సదాచారం, తక్కినదంతా అనాచారం
అదెలాగంటే
స్పటిక కలశంలో మరకను వెదకినట్లు
తీపిలో చేదు వెదికినట్లు
రజస్యూతకం, కులసూతకం, జనన సూతకం
ప్రేతసూతకం, ఉచ్చిష్ట సూతకం - అంటే
వానకి గురువులేడు, లింగంలేదు, జంగమంలేదు, తీర్థ ప్రసాదాలు లేవు
ఇలా ఈ పంచ సూతకాలను తొలగించుకుంటే తప్ప భక్తుడు కాడు
ఇలాంటి భక్తులలో ఇచ్చి పుచ్చుకోవడం సదాచారం
కూడల చెన్న సంగమదేవా/ 707

ఉదయ, మధ్యాహ్న, సాయం, సంధ్యాకాలాలను చూసి
చేసే కర్మిష్ఠుడివి, నీవు వినుమా
ఉదయ మేమిటోయి శరణునకు?

www.lingayatreligion.com

అస్తమాన మేమిటోయి శరణునకు?
మహా మేరువు మరుగున నుండి
తమనీడ వెతుక్కోనే భావ భ్రమితుల మెచ్చడు
మా కూడల చెన్న సంగమ దేవుడు /712

కర్మజాతుని తొలగించి గురులింగ పుణ్యజాతుని చేసిన పిదప
శివకులంకాక అన్యకులం శరణుని కున్నదా?
శివధర్మ కులేజాత: పూర్వ జన్మ వివర్జిత:|
ఉమామాతా పితారుద్ర ఈశ్వరం కులమేవచ|
కూడల చెన్నసంగయ్యా
మీ శరణులకు ఎదురులేదు, శివుని కులంకాక -చెన్న బసవన్న/738

జాతి సూతకం విడువదు, జనన సూతకం విడువదు
ప్రేత సూతకం విడువదు, రజస్సూతకం విడువదు
ఎంగిలి సూతకం విడువదు, భ్రాంతి సూతకం విడువదు
వర్ణ సూతకం విడువదు
వీరెలాంటి భక్తులు
పైపూతతో క్షుద్ర దేవతను చేస్తే
నోటికి బెల్లం పూస్తే
సద్గురు లింగడు ముక్కు కోయక వదలుతాడా?
కారుచిచ్చుతో గరిక గడ్డి కోయించి నట్లుండాలి భక్తి
వెనుక మెదలేదు, ముందు గడ్డిలేదు
అందువల్ల కూడల చెన్న సంగని భక్తి స్థలం
నీ శరణునికి కాక పరులకు లభించదు./ 777

పాతాళగంగను తాడులేక తేవచ్చునా?
సోపానాల బలంతోకాక తేవచ్చునా?
శబ్ద సోపానాలమర్చి మడిపారు పురాతనలు
దేవ లోకానికి దారిని, చూడండిరా
మర్త్యుల మనోమాలిన్యం పోగొట్టాలని
గీత పలుకులనే జ్యోతిని వెలిగించి ఇచ్చారు
కూడల చెన్న సంగని శరణలు/ 833

బసవన్న మర్త్యలోకానికి వచ్చి మహాగృహాన్ని నిర్మించి
భక్తి జ్ఞానాలనే దీపమెత్తి చూపగా
సుజ్ఞానమనే ప్రభ ప్రసరించిందయ్యా లోకంలో
వెలుగులో తెలిసి చూడండి
విడిపోయిన శివగణమంతా చేరి ఒక్కటైందయ్యా
కూడల చెన్న సంగమదేవా
మీ శరణ బసవన్న కృపతో
ప్రభుదేవుల నిజమెరిగి నిశ్చింతులయ్యారయ్యా
శివగణమంతా -చెన్న బసవన్న/840

బ్రాహ్మణుడు భక్తుడైతేనేమయ్యా? సూతక పాతకాలను విడువడు
క్షత్రియుడు భక్తుడైతేనేమయ్యా? క్రోధం విడువడు
వైశ్యుడు భక్తుడైతేనేమయ్యా? కపటం విడువడు
శూద్రడు భక్తుడైతేనేమయ్యా? స్వజాతిని విడువడు
ఇలాంటి జాతి డంభికులను మెచ్చుకుంటాడా కూడల చెన్న సంగమ దేవుడు -చెన్న్
బసవన్న/848

తలమాసితే మహామజ్జనం చేయాలి
గుడ్డ మాసితే చాకళ్ళకు వేయాలి
మనసు మైల కడగాలంటే
కూడల చెన్న సంగయ్య శరణుల అనుభావం అభ్యసించాలి /862

మాంసపు పిండమనికాక మంత్ర పిండమనిపించాడు బసవన్న
వాయు ప్రానికాక లింగప్రాణి అయ్యాడు బసవన్న
జగద్భరితుడనే కీర్తిని కాంక్షించక, శరణ భరిత లింగమయ్యాడు
కూడల చెన్న సంగయ్యనిలో బసవన్న - చెన్న బసవన్న/872

వారాలేడు కులాలు పద్దెనిమిదంటారయ్యా
దాన్ని మేము కాదంటాము
రాత్రి ఒక వారం, పగలొక్క వారం
భవి ఒక కులం భక్తుడొక కులం
మాకు తెలిసినది, కనుమా కూడల చెన్నసంగమదేవా -చెన్న్ బసవన్న/900

శరణుడు శరణుడిని చూచి
'శరణ'ని చేతులు జోడించడమే భక్తి లక్షణం
శరణుడు శరణుడిని చూచి
పాదభివందనం చేయడమే భక్తి లక్షణం
శరణుని పాదాలు పట్టక
చూచీ చూడక వెళ్ళినాడంటే
కూడల చెన్న సంగని శరణులు మన్నించరయ్యా/ 905

శీలవంతులు శీలవంఉలంటారు మాకిది తెలియదయ్యా
అంగనల అధరపానం
తన కడుపులోనికి పోతున్నంతకాలం శీల మెక్కడిదో?
ఈషణ త్రయమనే శునకం వెన్నంటి వస్తూవుంటే శీలమెక్కడిదో?
వెనుకంజ వేసి మనసు మహాశివునిలో నిలిస్తే శీలం
పరిణామం లభిస్తే శీలం
అందువల్ల కూడల చెన్న సంగనిలో శీలవంతులు విరళం. - చెన్న బసవన్న/911

శీలం శీలమని గర్వించి పలుకుతున్నారు, శీలమేదని తెలియరు
ఉన్నదాన్ని వంచన చేయక ఇవ్వడమే శీలం
లేనందుకు తిరిపెము వేడకుండడమే శీలం

పరధన పరస్త్రీల కాశపడకుండుటె శీలం
పరదైవ పరసిద్ధాంతాల కోరకుండుటే శీలం
గురునింద దేవనింద జంగమనింద వినకుండుటే శీలం
కూడల చెన్న సంగని శరణుల రాకకు
మనసారా సంతోషపడ గలిగితే అచ్చపు శీలం - చెన్న బసవన్న/913

శీలం శీలమంటారు శీలం భక్తిలో లేదు
కారణమదేమంటే
ధాన్యం ధరణి ఎంగిలి
కలశ జలం మేఘపు ఎంగిలి
పరిమళం గాలి ఎంగిలి
పాకం అగ్ని ఎంగిలి
చేతిలో దివ్వె పట్టుకుని
కన్నులు కానక తొట్రుపడిపోయే కుటిల శీలులను మెచ్చుతాడా?
కూడల చెన్న సంగమ దేవుడు - చెన్న బసవన్న/914

సారభూత పదార్థాన్ని వెదకాలని
శరణుడు మర్త్యలోకానికి వచ్చి
తన ఇరవైఐదింద్రియాలను భక్తులను చేసి,
మెల్లమెల్లగా వారి పూర్వాశ్రయాలను తొలగించి
కల్పితం లేకుండా అర్పితం చేయగా
ఇంద్రియాలు తమతమ రీతిలో గ్రహించజాలక
కూడల చెన్న సంగనికి కావాలని పట్టుకొనే వున్నాయి./924

సోమవారం మంగళవారం శివరాత్రి అని ఆచరించె భక్తులను
లింగభక్తునికి నేనెలా సరి అనగలనయ్యా?
దినం శ్రేష్ఠమా? లింగం శ్రేష్ఠమా?
దినం శ్రేష్ఠమని చేసే
పంచ మహాపాతుకుల ముఖం చూడరాదు
సొమే భౌమే వ్యతిపాతే సంక్రాంతి శివరాత్రయో:|
ఏక భుక్తోప వాసేన నరకం కాలమక్షయమ్|
అందువల్ల, కూడల చెన్న సంగయ్యా
ఇలాంటి వారి ముఖం చూడరాదు. /928

పాలుంచుకొని వెన్న వెదకడమా?
లింగం పట్టుకుని పుణ్యక్షేత్రానికి వెళ్ళడం తగునా?
లింగ సంగం చేశాననే వానికి అన్యదైవ భజన ఎందుకయ్యా?
ఇష్టలింగమ విశ్వస్య యొన్యదైవ ముపాసతే|
శ్వాన యొని శతం గత్వా చండాల గృహ మాచరేత్|
ఇలా అన్నందువల్ల,
ఇలాంటి పాతకికి ఘోర నరకం తప్పదు కనుమా!
కూడల చెన్న సంగమదేవా. - చెన్న బసవన్న/934

www.lingayatreligion.com

కనకం కోసం వచ్చినవాడు కాడు, కాంత కోసం వచ్చినవాడు కాడు
అశనం కోసం వచ్చినవాడు కాడు, వసనం కోసం వచ్చినవాడు కాడు
కూడల చెన్న సంగయ్య
భక్తి మార్గాన్ని చూపవచ్చాడయ్యా బసవన్న -చెన్న బసవన్న/939

www.lingayatreligion.com

# సిద్ధరామేశ్వర (Siddharameshwara)

మా ఒక వచన పారాయణానికి
వ్యాసుని ఒక పురాణం సమం కాదయ్యా
మా నూటెనిమిది వచనాల అధ్యయనానికి
శతరుద్రీయ యాగం సమం కాదయ్యా
మా సహస్ర వచనాల పారాయణానికి
గాయత్రీ లక్షజపం సమం కాదయ్యా
కపిల సిద్ధ మల్లికార్జునా/969

కులజుడినై నేనేమి చేయాలయ్యా?
కులం చెంత దేవుడవుకావు, మనసు కలిగిన దేవుడవే, సరి,
ఏయొనజుడైతేనేం?
నీవను గ్రహించిన వాడే కులజుడయ్యా
కపిల సిద్ధ మల్లికార్జునా - సిద్ధరామేశ్వర/995

కులమని పోరాడే అన్నలారా వినండోయి
డొక్కలునిది కులమా? మాదిగది కులమా? దుర్వాసునిద కులమా?
వ్యాసునిది కులమా? కులమా వాల్మీకిది? కులమా కౌండిన్యునిది?
కులం చూస్తే గొప్పలేదు
వారి నడత చూస్తే అలా నడిచేవారు ముల్లోకాలలో లేరు కనవొయి
కపిల సిద్ధ మల్లికార్జునా - సిద్ధరామేశ్వర/996

తనువుతో దాసోహం చెసి గురు ప్రసాది అయ్యాడు బసవన్న
మనసుతో దాసోహం చెసి లింగ ప్రసాది అయ్యాడు బసవన్న
ధనంతో దాసోహం చెసి జంగమ ప్రసాది అయ్యాడు బసవన్న
ఇలా ఈ త్రివిధ దాసోహం చెసి
సద్గురు కపిల సిద్ధమల్లికార్జునా
మీ శరణుడు స్వయం ప్రసాది అయ్యాడయ్యా బసవన్న - సిద్ధరామేశ్వర/1015

తాను సృష్టించిన స్త్రీ తన తలనెక్కింది
తాను సృష్టించిన స్త్రీ తన ఒడికెక్కింది
తాను సృష్టించిన స్త్రీ బ్రహ్మ నాలుకకెక్కింది
తాను సృష్టించిన స్త్రీ నారాయణ ఎదకెక్కింది
అందువల్ల స్త్రీ స్త్రీ కాదు, స్త్రీ రాక్షసి కాదు
స్త్రీ ప్రత్యక్షంగా కపిల సిద్ధ మల్లికార్జునుడే కనవయ్యా. - సిద్ధరామేశ్వర / 1018

www.lingayatreligion.com

# అక్క మహాదేవి (Akkamahadevi)

కామారిని గెలిచాను బసవా మీవలన
సోమధరుని పట్టుకొన్నాను బసవా మీ దయవలన
నామంలో ఆడదన్న పేరైనంతలో ఏమిలోటు
భావించి చూస్తే మగరూపు బసవా మీ కృపవలన
అతికామి చెన్నమల్లికార్జుని తొందరించి
మరియొకటెరుగక కూడితిని బసవా మీ కృపవలన. - అక్క మహాదేవి/1161

తన వినోదానకై తానే సృజించెను సకల జగము
తన వినోదానకై తానే దానికి కట్టబెట్టెను సకల ప్రపంచము
తన వినోదానకై తానే త్రిప్పెను సకల భవ దు:ఖములందున
ఇట్లు నా చెన్నమల్లికార్జునుడను పరశివుడు
తన జగన్నాటకము చాలైన పిమ్మట
తానె త్రెంచి వేయును దాని మాయాపాశము -అక్కమహాదేవి/1191

నేలదాగిన నిధానంలా
పండున దాగిన చవిలా
రాతిని దాగిన పుత్తడిలా
నువ్వులలో దాగిన నూనెలా
మానులదాగిన తేజంలా
భావమునదాగి బ్రహ్మమై వున్న
చెన్నమల్లికార్జునుని నిలువు తెలియలేము -అక్కమహాదేవి/1199

వేదశాస్త్ర ఆగమ పురాణములన్ని
పొల్లున దంచిన నూకతౌడు కనండహో
ఇవి దంచనేల? దించ నేల?
అటు ఇటు పరుగుదేయ మనసు లోతులను తెలిసికొంటే
పట్టితనపు బట్టబయలు చెన్నమల్లకార్జునా - అక్క మహాదేవి/1225

సంగము నుండి కాక అగ్ని పుట్టదు
సంగము నుండి కాక విత్తు మొలకెత్తదు
సంగము నుండి కాక పూవు వికసించదు
సంగము నుండి కాక ఏ సుఖమూ అనుభవమునకు రాదు
చెన్నమల్లికార్జునయ్యా
మీ మహానుభావుల సంగంతో నేను
పరమ సుఖియైతినయ్యా -అక్కమహాదేవి/1227

చావులేని, కీడులేని, రూపలేని, అందగాణ్ణి నేవలచాను
ఎడంలేని కడయులేని, తెరవులేని, గురుతులేని
అందగాణ్ణి నేవలచాను అమ్మలారా
భవములేని, భయములేని, నిర్భయుడందగాణ్ణి వలచాను నేను
ఊరలేని, పేరులేని వానిని వలచాను నేను
చెన్నమల్లికార్జునుడను మగని
ఎక్కెక్కువ నేవలచాను అమ్మలారా! -అక్కమహాదేవి/1230

www.lingayatreligion.com

## అక్కమ్మ

కామికి వ్రతం వుంటుందా? నిష్కామికి కాక?
క్రోధికి వ్రతం వుంటుందా? ఓర్పుగల వానికి కాక?
లోభికి వ్రతం వుంటుందా? ఉదారికి కాక?
ఇలాంటి క్షమ, దమ, శాంతి, ఓరిమి, సంపద మొదలుగా
గురులింగ జంగమాలకు, తను మన ధనాలతో నిరతుడై
తన శక్తికి తగినట్టు చిత్త శుద్ధాత్ముడై ఉండే
మహా భక్తుడే కృత్యం లేని శరణుడు
ఆతని పాదం నా హృదయంలో అచ్చొత్తినట్టుగా ఉంటుంది
అచారమే ప్రాణమైన రామేశ్వర లింగం
వారి ఎద్దులను కట్టివేసే గూటమై వున్నాడు. /1246

దుష్టులకు భయపడి కఠినమైన వ్రతాన్ని చేపట్టవచ్చునా
ఆ వ్రత విచారం ఎలాంటిదంటే
వింటి మొన కంటిన నేతి రుచిని లాలసతో నాకితే
ఆ బాణం పదును నాలుకకు తగిలి ఆ ప్రాణి కనలినట్లుగా
ప్రేమలేని భక్తి, పట్టుదల లేని నిష్ఠ
బూరుగ చెట్టు మీదున్న విహంగంలాగు,
ఇలాంటిదే మూలాన్నెరుగని వారి వ్రతనిష్ఠ
హత్య, ఆశుచి, సూతకాలకు అనువైనది
ఆచారమే ప్రాణమైన రామేశ్వరలింగానికి వ్యతిరేక నియమం./1254

వ్రతమంటే ఏమిటి? వస్తువును చూడడానికి నిచ్చెన
వ్రతమంటే ఏమిటి? ఇంద్రియాల సందడిని కూల్చే కులకుఠారం
వ్రతం అంటే ఏమిటి? సకల వ్యాపకాలకు దావానలం
వ్రతం అంటే ఏమిటి? సర్వ దోష నాశనం
వ్రతం అంటే ఏమిటి? చిత్తం జాగ్రత్తతో
వస్తువును చూడడానికి కట్టిన కప్పం
వ్రతమంటే ఏమిటి? ఆచారమే ప్రాణమైన రామేశ్వరలింగం
వారికి చిన్నారి కొడుకై వుంటాడు. /1259

## అముగె రాయమ్మ

ఉత్తమమైన గుర్రాన్ని చర్నాకోలతో అదలించిన వాళ్ళుంటారా?
పట్టణానికి దొర అయ్యాక జాతిగోత్రాలను తెలుసుకొనేవాళ్ళుంటారా?
పరమ సుజ్ఞానికి ప్రాణం మీద తీపి ఉంటుందా?
లింగాన్ని నమ్మిన శరణుని ఎవరెవరో దూషిస్తే, సందేహించాలా?
ఇహలోకంవారు తిట్టారని బాధపడ్డం ఎందుకు?
అముగేశ్వర లింగాన్ని తెలుసుకున్న శరణునికి
ఎవరు పొగడితే ఏమిటి? ఎవరు తిడితే ఏమిటి? /1266

www.lingayatreligion.com

# ఆయ్దక్కి లక్కమ్మ

అంగానికి పేదరికం కాని
మనసుకు పేదరికం ఉంటుందా?
కొండ ఎంత కఠినంగా ఉన్నా
ఉలిమొన పదునుగా ఉంటే పగులదా?
ఘన శివ భక్తులకు పేదరికం లేదు
సత్యులకు దుశ్కర్మం లేదు
నాకు మారేశ్వరప్రియ అమరేశ్వర లింగం ఉన్నప్పుడు
ఎవ్వరి హంగూలేదు మారయ్యా / 1291

ఆశ అనేది రాజుకు కాక
శివభక్తులకు ఉంటుందా అయ్యా
రోషమనేది యమదూతలకు కాక
అజాతుల కుంటుందా అయ్యా
బియ్యం ఆశ నీకేందుకు, ఈశ్వరుడొప్పుకోడు
మారయ్య ప్రియ అమరేశ్వరలింగానికి దూరం మారయ్యా /1293

భక్తుల కాయకం అని దాయగారికంగా తెచ్చి
దాసోహం చెయవచ్చునా?
ఒక్క మనస్సుతో తెచ్చి ఒక్క మనస్సుతో చేసి
రెమడు విధాలు కాక మునుపే
మారయ్య ప్రియ అమరేశ్వరలింగంలో చెల్లుబాటు కావాలి మారయ్యా /1296

మనస్సు శుద్ధంగా లేనివాడికి ద్రవ్యానికి పేదరికమేగానీ
చిత్తశుద్ధితో కాయకం చేసేటప్పుడు
సద్భక్తునికి లక్ష్మి ఎక్కడ చూస్తే అక్కడ తానే అయి ఉంటుంది
మారయ్య ప్రియ అమరేశ్వర లింగం కొలువు ఉన్నంత వరకు /1297

# ఉరలింగపెద్దిగారి పుణ్యస్త్రీ కాళవ్వే

కృత్య కాయకం చేయనివారు భక్తులుకాదు
సత్యం శుద్ధం కానిది కాయకం కాదు
ఆశ అనేది భవ బీజం
నిరాశ అనేది నిత్యముక్తి
ఉరిలింగ పెద్ధిరేనిలో సరికాదు కనవమ్మా? - ఉరలింగపెద్దిగారి పుణ్యస్త్రీ కాళవ్వే/1298

ఊకతో వేసిన మంటలా మండేవాడు భక్తుడా?
అసత్యమాడి తెచ్చి చేసేవాడు భక్తుడా?
భక్తుల కులాన్నెత్తి నిందించేవాడు భక్తుడా?
నిందయా శివభక్తానాం కోటి జన్మని సూకర:
సప్తజన్మని భవేత్ కుష్టీ దాసీ గర్భేషు జాయతే|
అన్నట్లుగా, తన ప్రాణం మీద కొచ్చినారానీ, వీళ్ళను వదిలేయాలి
వదలకుంటే ఉరిలింగపెద్ధిరేడు ఒప్పుకోడమ్మా /1299

వ్రతమనేది నాయక రత్నం
వ్రత అనేది పులుకడిగిన ముత్యం
వ్రత అనేది జీవనకళ
వ్రత అనేది సమాధానం
వ్రతాన్ని తప్పితే ఉరిలింగ పెద్ధిరేడు ఒప్పుకోడమ్మా! /1301

## ఎడమఠం నాగిదేవయ్యగారి పుణ్యస్త్రీ మసణమ్మ

కాకి రెట్టను తిన్నవాళ్ళు లేరు
వ్రత భ్రష్టుని కూడిన వాళ్ళులేరు
కుక్కకు బత్తాయిపండు నచ్చుతుందా?
లోకంలోని నరులకు వ్రతం చెల్లుతుందా శివబీజానికి కాక
నీవే సాక్షి నిజగుణేశ్వర లింగంలో / 1302

## కదిర రెమ్మవ్వ

నేను తిప్పే రాట్నం కుల జాతులను వినండన్నా
కింద పీట బ్రహ్మ, తోరణం, విష్ణువు
నించున్న బొమ్మ మహారుద్రుడు
రుద్రుని వెనక ఉన్నవి రెండు సూత్రకర్ణాలు
జ్ఞానమనే కదిరు, భక్తి అనే చేతిలో తిప్పబడి
చుట్టుకుంది నూలు, కదిరు నిండింది
రాట్నం తిప్పలేను, నా భర్త కొట్టాడు
ఇంకేం చేయను, కదిర రెమ్మియొడెయ గుమ్మేశ్వరా /1303

## కన్నడికాయకద (అద్దంపనుల) రెమమ్మ

చేతిలో అద్దం ఉండగా తనను తాను చూచు కొనరాదా?
లింగ జంగమ ప్రసాదానికి తప్పితే దండింపకూడదా?
దండించినప్పుడు ముక్తిలేదనే వారి నోట
కావలివాని పాదరక్షను కుక్కుతాను
తల నెత్తండిరా భ్రష్ట భవులారా
చనిపోయిన కుక్క తోకను ఎత్తలేకపోతే
నాలికను చీల్చండిరా సద్గురు సంగ నిరంగలింగంలో /1304

## కాటకూటయ్యగారి పుణ్యస్త్రీ రేచవ్వ

గొడ్డుటావుకు పాలుంటాయా?
వ్రతహీనుడిని కూడవచ్చునా?
నీవు కూడినా కూడు, నేనొల్లను నిజశాంతేశ్వరా /1305

## కాలకంటి కామమ్మ

నా కరణాలను లింగంలో కడతాను
గురులింగ జంగముల కాళ్ళు కడతాను
వ్రతభ్రష్టుల ఊపిరితేస్తాను
కాల్చి తురుతురుమని మంట రేపుతాను
నిర్వృతి నిజలింగంలో. /1306

## కొండ మంచన్నగారి పుణ్యస్త్రీ లక్షమ్మ

ఆయుస్సు తీరితే మరణం
వ్రతం తప్పితే శరీరమే తుది!
మేలు వ్రతమనే ఆర్భాటం మెచ్చడు
మా అగజేశ్వర లింగం /1307

## కొట్టణపు (దంపుడు) సోమమ్మ

అదనుతప్పి దంచడానికి నూకలే కాని బియ్యం లేవు
వ్రతహీనుని దరి నరకమేకాని ముక్తిలేదు
తెలియకుంటే పోనీ, తెలిసి కలసిన వాడనైతే
కాల్చిన కత్తితో చెవిని కోస్తారయ్యా
మంచి తెలిసిన వాడనయ్యా
మీ ఆన నిర్లజ్జేశ్వరా / 1308

## గజేశ మసణయ్యగారి పుణ్యస్త్రీ మసణమ్మ

బంగారన్నొదిలి లింగాన్ని ఆరాధించమని అంటారు
బంగారానికి లింగానికి విరోధం ఉందా?
స్త్రీని వదిలి లింగాన్ని చేరమని అంటారు
స్త్రీకి లింగానికీ విరోధం ఉందా?
మన్ను నొదలి లింగాన్ని చేరమంటారు
మన్నుకు లింగానికి విరోధం ఉందా?
అంగాన్ని వదలి లింగాన్ని చేరమంటారు
అంగానికి లింగానికి విరోధం ఉందా?
ఇంద్రియాల నొదిలి లింగాన్ని చేరమంటారు
ఇంద్రియాలకూ లింగానికి విరోధం ఉందా?
జగాన్ని వదిలి లింగాన్ని చేరమంటారు
జగానికి లింగానికి విరోధం ఉందా?
ఇది కారణం, పరంజ్యోతి పరమ కరుణి
పరమ శాంతుడనే లింగం
అలిగిన కారణం చించివేస్తే చూడవచ్చు

మరచిపోతే చూడలేం
తెలివితో చూచినప్పుడు కలిగినదే సుఖం
మసణయ్య ప్రియ గజేశ్వరా. - గజేశ మసణయ్యగారి పుణ్యస్త్రీ మసణమ్మ /1309

## గుండయ్యగారి పుణ్యస్త్రీ కేతలదేవి

నున్నని మన్నుతో తప్ప కుండను చేయలేం
వ్రతహీనునితో కూడజాలం
కూడితే నరకం తప్పదు
నాకొద్దు తెలుసు కనుక కుంభేశ్వరా /1310

మగవాడు మోహించి స్త్రీని పట్టుకున్నప్పుడు
ఆమె ఒకని సొమ్ము అని తెలుసుకోవాలి
స్త్రీ మోహించి పురుషుని పట్టుకున్నప్పుడు
ఉత్తరమేమిటనుకోవాలి?
ఈ రెంటి యందలి ఉభయత్వాన్ని
చెరపి సుఖి తానవగలిగినప్పుడు
నాస్తినాథుడు పరిపూర్ణుడని అంటాను - గొగ్గవె /1311

చన్నులు పొంగివస్తే ఆడదంటారు
మీసం మొలిచివస్తే మగ అంటారు
ఈ ఉభయాల జ్ఞానం
ఆడా? మగా? నాస్తి నాథా! - గొగ్గవె /1312

## దసరయ్యగారి పుణ్యస్త్రీ వీరమ్మ

చరణాయుధ వేళను తెలుసుకోండయ్యా
భక్తుడు వ్రతహీనుని తెలుసుకుని దరి చేరడయ్యా
దరిచేరినచో నరకం గురుశాంతేశ్వరా / 1313

## దుగ్గలదేవి

భక్తుడైతే బసవణ్ణ వంటి వాడవ్వాలి
జంగమమైతే ప్రభుదేవునివంటి వాడవ్వాలి
యోగి ఆయితే సిద్ధరామయ్యవంటి వాడవ్వాలి
లింగభోగి అయితే చెన్న బసవణ్ణవంటి వాడవ్వాలి
ఐక్యుడయితే అజగణ్ణవంటి వాడవ్వాలి
ఇలాంటి వాళ్ళ కారుణ్య ప్రసాదాన్ని గొని
చచ్చినట్లుండాలి కాని తత్త్వమనే మాట నాకెందుకయ్యా
దాసయ్య ప్రియ రామనాథా / 1314

## నాగలాంబిక

మనోనాథుడు మహాదేవుడు మనసు పడ్డాడని
మునుషుల చేత ఒక్కొక్కటి మాట్లాడిస్తుంటాడు
ఇందుకు కలతపడకు మనసా, ఆతురపడకు తనువా
నిజాన్ని మరజిపోకు చూడు, నిశ్చింతగా ఉండు మనసా
బసవన్న ప్రియ చెన్న సంగయ్య
కొండంతటి అపరాధాన్ని ఒక్క వ్రేలితో తుడుస్తాడు. /1315

www.lingayatreligion.com

## నీలమ్మ
బాగుకు కోపించకు
ఓగుకు వెంటపడకు
ఆహా మనసా, నిన్ను నీవు సమాధానించుకో
బాగు నీవశం, కాదు, ఓగు నీ ఇచ్ఛకాదు
భోగాది భోగాన్ని సంగయ్య ఆధీనంలోనే కదా! / 1316

ఆకులు రాలిన చెట్టు నుండి నీడను వెదకలేము
కొడిగట్టిన దీపంలో కాంతిని వెతుకలేము
గుర్తు మాసిన మూర్తిలో రూపాన్ని వెతుకలేము
శబ్దమణగి నిశ్శబ్దమైన బసవన్నలో శబ్దాన్ని వెతుకలేము
సంగయ్యలో కాయంలేని కరుణినయ్యాను నేను /1317

పార్వతిదేవి రూపాన్ని చూచి పరశివుని సంగం నిస్సంగమై
తల్లి కుమారుని అంగం నుండి తనువునష్టమై నిరాభార రూపనొంది
బసవన్న అనుభవం వల్ల వివరాన్ని తెలిసి
విచారపత్నినయ్యా సంగయ్యా / 1318

## బత్తలేశ్వరుని పుణ్యస్త్రీ గుడ్డమ్మ
తనువు బత్తలైతే మాత్రమేమిటి, మనసు బత్తల కానప్పుడు
వ్రతం ఉంటే ఏమిటి, వ్రతహీనులైన తరువాత
అట చేరడం నరకమయ్యా నింబేశ్వరా / 1319

## బాచికాయకపు బసవయ్యగారి పుణ్యస్త్రీ కాళవ్వె
కాయకం తప్పితే సహించ కూడదూ
వ్రతం తప్పితే అసలు సహించ కూడదూ
కర్మహర కాళేశ్వరా / 1320

చేయి తప్పి చెక్కితే కాలికి మూలం
మాట తప్పి పలికితే నోటికి మూలం
వ్రతహీనుని చేరితే నరకానికి మూలం
కర్మహర కాళేశ్వరా /1321

## బొంతాదేవి
ఊరి లోపల బయలు
ఊరి బయట బయలనేవి ఉంటాయా
ఊరి లోపల బ్రాహ్మణ బయలు
ఊరి బయట మాల బయలని ఉంటుందా
ఎక్కడ చూసినా బయలొక్కటే
గోడకు లోనబయట అనే పేరుందా
ఎచట చూచి పిలిచినా ఓ అనేవాడే బిడాడి - బొంతాదేవి/1322

www.lingayatreligion.com

## ముక్తాయక్క
తెలివిని దవడలో నుంచుకొని నములుతోంది మర్త్యలోకమంతా
తెలివిని దాచుకోడం తెలియక లోకం అంతా చెడింది
నేనెలా బతకగలనన్నా
చీకటి వెలుగును చూచే సందేహిని నేనొక్కతెను
నా కళ్ళు కట్టి అద్దం చూపింది కదా అజగణ్ణా నీయోగం! /1324

పూవులో దాగిన పరిమళంలా
అర్కనిలో అణగిన అనలంలా
శశిలో దాగిన షోడశ కళలా
సడిలో అణిగిన వాయువులా
ఉరుములో అణగిన గాత్ర తేజంలా
ఉండాలయ్యా యొగం, నా అజగన్న తండ్రిలా! /1325

చెడు మాటల నాడకూడదు
చెడు నడతల నడువకూడదు
పలికితే ఏమిటి? పలుక కుంటే ఏమిటి
పట్టిన వ్రతాన్ని విడవనప్పుడు, అదే మహాజ్ఞానాచరణం
అంటాను అజగన్న తండ్రి! /1329

## మొళిగె మహాదేవి
ఊర్వశి కర్పూరాన్ని నమిలి
అందరికి ముద్దిస్తే మెచ్చుతారు కాని
పంది కర్పూరాన్ని తిని
అందరిని చుంబిస్తే మెచ్చుతారా
హుడుహుడు అని తోలుతారు తప్ప
మాట నడవడి శుద్ధంగా లేనివారు
పురాతనలు వచనాలను చదివితే
అనుభావం చూపితే మెచ్చగలరా?
మాట నడత శుద్ధంగా లేనివారు
పురాతనలు వచనాలను చదివినప్పుడు
ఆ పందికంటే కనాకష్టం
మా అయ్య ప్రియ ఇమ్మడి నిష్కళంక మల్లికార్జునా! /1332

కాణీ కోసం పొరాడి కనకనాన్ని పొగొట్టుకోవడం ఎందుకు?
తొణకుతూ నిండిన బిందెను ఎత్తి పడేయడం ఎందుకు?
నీ అంగాన గురువిచ్చిన లింగమనే దొకటి గుర్తుగా ఉన్నప్పుడు
ఆ నిజలింగ సంగాన్ని ఎరుగక
సందుగొందుల్లోకి దూరుతాననే గొందలమెందుకు
తానున్నచోట పొయిన నగను మరోచోట, భ్రాంతితో వెతికితే
అది తిరిగి తనకు దక్కుతుందా
ఘనలింగం నీ అంగంలో ఉన్నట్టుగా, చూశాను, చూడలేననే
నీ నిజాన్ని నీ ఉన్న తావునే సందేహాన్ని తీర్చుకో
నా ప్రియ ఇమ్మడి నిష్కళంక మల్లికార్జునునిలో /1335

పలికిన ప్రతిమాట మహా ప్రసంగం అయిన తరువాత

లెక్కలేనన్ని వేదాలు, అసంఖ్యాత శాస్త్రాలు
అద్యంత మధ్యాలు లేని పురాణాలను చదువడం ఎందుకు?
కత్తి దూయడం తెలిసిన వాడికి శస్త్ర భయం ఎందుకు?
అలుగు కవచం గలవాడికి బాణంవల్ల గాయం బెదురు ఎందుకు?
శబ్దం ముగ్ధమైన వానికి ఇచ్ఛ తెలిపి కుచిత్తుడు కావడం ఎందుకు?
అది తన మూలంగానే అవును-కాదు అనడానికి ఋజువుగా అయింది
వెలుగు ముఖం నుండి వెలుగు కళను తెలుసుకున్నట్టు
నీనుండి నీవే తెలుసుకో
నా అయ్య ప్రియ ఇమ్మడి నిష్కళంక మల్లికార్జునుని
గురిందిన మరో భావంలేకనే /1339

## రాయసం మంచనగారి పుణ్యస్త్రీ రాయమ్మ

గరడీలో కాక, కర్ర యుద్ధంలో ఉంటుందా
భవికి మంచి వ్రతం పునర్దీక్ష కాక భక్తునికుంటుందా
వ్రతం తప్పినా ప్రాణంపోని పాపికి ముక్తిలేదు
అముగేశ్వర లింగంలో / 1340

## రేవణ సిద్ధయ్యగారి పుణ్యస్త్రి రేకమ్మ

లింగబాహ్యుని, ఆచారభ్రష్టుని వ్రతం తప్పేవాడిని
గురులింగ జంగమలకు తప్పిన వానిని
పాదోదక ప్రసాద దూషకుని
విభూతి రుద్రాక్షల నిందకుని చూసినప్పుడు
శక్తి ఉంటే సంహారం చేయాలి
శక్తి లేనప్పుడు కళ్ళు చెవులు మూసుకుని
దేవ (శివ) మంత్రం జపించాలి
అంతకూడా కాకపోతే, ఆ స్థలాన్ని వదిలేయాలి
అలా కాకుంటే కుంభిపాత నాయక నరకంలో ఉంచుతాడు
శ్రీ గురు సిద్ధేశ్వరుడు /1341

## సత్యక్క

అర్చన, పూజ నియమం కాదు
మంత్ర తంత్రాలు నియమం కాదు
ధూప దీపారతులు నియమం కాదు
పరధనం, పరస్త్రీ, పరదైవాలకు లొంగనిదే నియమం
శంభు జక్కేశ్వరునిలో ఇవే చూడండన్నా నిత్య నియామాలు /1342

దారిలో బంగారు వస్త్రం పడివుంటే
నేను చేతితో దానిని తాకి ఎత్తితే
మీ ఆన, మీ ప్రమథులపై ఆన
ఆదేమిటి అంటే, నీవు పెట్టిన భిక్షలో ఉన్నాను కనుక
ఇలా కాకుండా నేను కొంచబుద్ధితో
పరద్రవ్యానికి ఆస పడినట్లయితే
నీవప్పుడే నన్ను నరకంలో అద్ది
నీవు లేచి వెళ్ళిపోరా శంభుజక్కేశ్వరా / 1346

www.lingayatreligion.com

వక్షోజాలు, కొప్పు ఉన్నదే స్త్రీ అన్నది ప్రమాణం కాదు
కాసె, మీసం, కఠారి ఉంటే పురుషుడని నిర్ధారణ కాదు
అది లోకం తీరు, తెలిసిన వాళ్ళు చెప్పిన నీతి కాదు
ఏ రకం పండైనా దనిలో తీపియే కారణం / అందంగాలేని
కుసుమానికి వాసనే కారణం
దీంట్లోని అందం నీకే తెలుసు శంభు జక్కేశ్వరా. - సత్యక్క / 1348

## సిద్ధబుద్ధయ్యగారి పుణ్యస్త్రీ కాళవ్వే

వ్రతభ్రష్టుని, లింగబాహ్యుని చూసినప్పుడు
చచ్చిన కుక్కను కాకిని చూసినట్లు
వాళ్ళతో మాట్లాడకూడదు భీమేశ్వరా / 1350

## సూళె (వేశ్య) సంకమ్మ

ఒప్పందం చేసుకుని మరో ఒప్పందాన్ని పట్టను
అలా పడితే బట్టలూడదీని చంపుతారయ్యా
వ్రతహీనుని తెలిసి కలుసుకుంటే
వేడి కత్తితో చేయి, చెవులు, ముక్కు కోస్తారయ్యా
ఒద్దొద్దు, తెలిసినది కనుక నీ ఆన నిర్లజ్జేశ్వరా! /1351

## అడపం అప్పన్నగారి పుణ్యస్త్రీ లింగమ్మ

ఆశ అనేది ఉన్నాక రోషం వదలదు
కామం ఉన్నాక కలవరం వీడదు
కాయగుణం ఉన్నాక జీవన బుద్ధి విడదు
భావం ఉన్నాక కోరిక పోదు
నడక ఉన్నప్పుడు పలుకుట తప్పదు
ఇవన్నీ ముందుండగా వెనుకను తెలుసుకున్నానన్న
సందేహులారా, మీరు వినండిరా
మా శరణులు వెనుకను ఎలా తెలుసుకున్నారంటే
ఆశను వదలారు, రోషాన్ని వీడారు
కాముని కాల్చారు, కలవరాన్ని మింగారు
కాయగుణాన్ని మాపారు, జీవన బుద్ధిని వీడారు
భావాన్ని బయలు కావించారు కోర్కెను అరగదీశారు
వెనుకను తెలుసుకుని, ముందు లింగమే గూడైన శరణులను
ఈ సందేహులెలా తెలుసుకుంటారు. అప్పన్న ప్రియ చెన్న బసవన్నా /1357

కళ్ళముందు మాణిక్యం ఉండి ఎందుకు చూడరయ్యా
వాకిలి ముందు పాల సంద్రం ఉండి గుంటలోని నీళ్ళకు పరిగెత్తినట్లు
కళ్ళముందు మహాశరణుడు ఉండి చీకటి అనడం ఎందుకు?
మరి వేరే లింగాన్ని వెతుకుతాను అనడం ఎందుకు?
ఆ మహా శరణుడు మా అప్పన్న ప్రియుడు చెన్నబసవన్నయే వుండగా? /1358

కైలాసం మర్త్యలోకం అని అంటారు
కైలాసం అంటే ఏమిటో
మర్త్యలోకం అంటే ఏమిటో
అక్కడ నడత అంతా ఒక్కటే
ఇక్కడ నడతా ఒక్కటే

అక్కడ పలుకూ ఒక్కటే, ఇక్కడి పలుకూ ఒక్కటే
చూడండయ్యా అంటారు
కైలాసం వారె దేవర్కులని అంటారు
మర్త్యలోకం వారే మహాగణాలని అంటారు
సురలోకంలో వేయి ఏళ్ళకుకాని తుదిలేదని అంటారు
నరలోకంలో చచ్చి, చచ్చి పుడుతుంటారు
దీనిని చూసి మా శరణులు
సురలోకాన్ని, నరలోకాన్ని తృణమని భావించి
భవాన్ని దాటి తమ పుట్టుకను ఎగిరి,
మహావెలుగును కూడి వెలుగులో బయలయ్యారయ్యా
అప్పన్న ప్రియ చెన్న బసవన్నా /1361

నరులను వేడను, సురలను పాడను
కాముని వలకు చిక్కను భ్రాంతికి లోనవను
ప్రణవ పంచాక్షరిని జపించాను
తనువును మరచి నిజముక్తురాలనయ్యా
అప్పన్న ప్రియ చెన్న బసవన్నా / 1365

## హాదరద మారయ్యగారి పుణ్యస్త్రీ గంగమ్మ

ఏ కాయకం చేసినా ఒక్కటే కాయకం అయ్యా
ఏ వ్రతం అయినా ఒక్కటే వ్రతం అయ్యా
అపాయం తప్పితే చావులేదు, వ్రతం తప్పితే కూడలేదు
కాకపికాలవలె కూడడం నాయక నరకం
గంగేశ్వర లింగంలో - హాదరద మారయ్యగారి పుణ్యస్త్రీ గంగమ్మ/1374

## అంగసోంకు లింగతందె (తండ్రి)

చెట్టులోని అగ్ని తనను తానె దహించగలదా
రాతిలోన వెలుగు, తనకు తానే కాంతి నివ్వగలదా
అలాంటిదే కుటిలుని భక్తి, నీచుని విరక్తి
మధించికాని దిట్టమైన విరక్తిని చూడలేం
సత్యాసత్యాలను ప్రత్యక్షంగా ఋజువు చేయకుండా
నిజం తెలుసుకోలేం
గురువైనా లింగమైనా జంగమమైనా
పరీక్షించి గ్రహించని భక్తి, విరక్తి
చిల్లుపడిన కుండలో నీరు, సూత్రం తెగిన (గాలిపటం) బొమ్మ
నిజ నేత్రానికి తప్పిన దృష్టి
వేళ్ళు పైకి ఉన్న చెట్టుకు నీళ్ళు పోసే ఆలనపాలన వుందా?
ఇలా ఏ క్రియలో అయినా భావ శుద్ధాత్ముడైన ఆలనపాలన ఉండాలి
భోగ బంకేశ్వరలింగ సంగంలోని శరణుని సుఖం /1375

## అంబిగర (సరంగు) చౌడయ్య

అగ్ని దిటమైనదంటే అదసత్యం, కాష్ఠం లేకపోతే!
కాష్ఠంలో అణగి మండని భేదాన్ని తెలుసుకున్నప్పుడు
ప్రాణలింగి అని అంటానన్నాడు అంబిగ చౌడయ్య / 1379

అడవికి పంపింది
ఉడుకు నీటలో అద్దింది

www.lingayatreligion.com

జడలు కట్టి భస్మాన్ని పూసింది
ఉడుపులూడ దీసింది
పట్టి ఒత్తి కేశాలను లాగింది
ఎదురు ప్రశ్నలడిగింది ఊళ్ళో అంతా
ఈ భ్రాంతి మాయల
బడాయి సమయుల మాటలకు
సిగ్గుపడతాడు అంబిగ చౌడయ్య /1380

అడవిలో వెతికేటప్పుడు చెట్టు చేమలును కాదు
మడుగులో వెతికేటప్పుడు మత్స్యమండూకం కాదు
తపస్సు చేసేటప్పుడు వేషానికి వలచేవాణ్ణి కాదు
దేహాన్ని దండింపజేసుకొని వేడగా ఇచ్చే అప్పులవాడు కాడు
అష్ట తనుముల్లో దాగిన లింగాన్ని
తొంగిచూసి కాంచాడు అంబిగ చౌడయ్య -అంబిగర చౌడయ్య/1381

అసుర మాలలు లేవు
త్రిశూల డమరుకం లేదు
బ్రహ్మ కపాలం లేదు
భస్మ భూషణం లేదు
వృషభ వాహనం లేదు
ఋషుల వద్ద ఉన్నవాడు కాదు
పైబడిన సంసారం గుర్తు లేదాతనికి
పేరేదీ లేదు అన్నాడు అంబిగర చౌడయ్య -అంబిగర చౌడయ్య/1387

కట్టిన (ఇష్ట)లింగాన్ని తక్కువగా చేసి
కొండ మీద లింగాన్ని పెద్దది చేసిన పద్ధతిని చూడు
ఇలా ఉండే డాంబికులను చూస్తే
గట్టిగా ఉన్న పాదరక్షలను తీసుకుని
లొటలొటమని కొట్టమన్నాడు మన అంబిగర చౌడయ్య/ 1393

రాతి దేవుని పూజను చేసి
కలియుగాన గాడిదల్లా పుట్టారు
మట్టిదేవుని పూజించి, మానహీనులయ్యారు
కట్టెనే దేవుడని పూజించి మట్టిలో కలిశారు
దేవుణ్ణి పూజించి స్వర్గానికి చేరలేక పోయారు
జగద్భరియమైన పరమ శివునిలో
సేవకుడైన శివభక్తుడే శ్రేష్ఠుడన్నవాడు
మా అంబిగర చౌడయ్య/ 1395

పర్వత లింగాన్ని పెద్దది చేసి విలువనిచ్చే మూర్ఖులారా
వదలి పెట్టండి మీ ఇష్టలింగాన్ని
మా చేతికి ఇవ్వకపోతే
నట్టనడి నీటిలో పడేసి
కట్టి ముంచి
మిమ్ములను లింగైక్యులను చేస్తానన్నవాడు
మా అంబిగ చౌడయ్య/ 1407

www.lingayatreligion.com

బెల్లానికి చతురస్రం కాక తీపికి చతురస్రం ఉంటుందా
చిహ్నానికి పూజకాక జ్ఞానానికి పూజ ఉంటుందా
తెలివి జడమైతే చేతిలోని చిహ్నానికి
అక్కడే లోపం అన్నాడు అంబిగ చౌడయ్య/ 1408

## అగ్ఘవణి హంపయ్య

నీచంగా మాట్లాడడు భక్తుడు
వ్యసనానికి లోబడడు భక్తుడు
విషయాలతనకి తృణం చూడుమా
కోరేవాడు కాదు భక్తుడు
దయ అనేది ఆతని చేతిలో
స్మరణ అనేది అతనికి తొత్తయి ఉంటుంది
కోపం ఎలాంటిదో అతడెరుగడు
తాపత్రయాలతని నంటవు
వ్యాపులణగి ఉంటాయి
లింగాన్ని లోగొన్న పరిణామి
ఆతని పథం లోకానికి కొత్త
అతని కొక్కటే లింగధ్యానం
ఘనులఘనుని మహిమను పొగడడం నాతరం కాదు
పన్నగధరుడా వినవయ్యా, చెన్న పంప విరూపయ్యా
మిమ్ము నమ్మిన సత్య శరణుడు పరిణామి /1417

## అగ్ఘవణి హొన్నయ్య

అయిందవనీ కానిది కాకపోనీ అనకూడదు
నియమం కలవాడికి పట్టుదల కవాలి, పట్టుదల కావాలి
పట్టినది విడవడం కుదరదయ్యా
హిలిగిరి వరద సోమనాథుడు
మనసను తాకిన ధిరులకు కాని లొంగేవాడు కాదు /1418

## అజగన్న

సూర్యుణ్ణి కాంచిన చీకటిలా అయింది నా గురూపదేశం
వాయువు చేతిలో దీపంలా అయింది నా గురూపదేశం
మంటలలోని కర్పూరంలా అయింది నా గురూపదేశం
మహాఘన సౌరాష్ట్ర సోమేశ్వరుని
సద్గురువు నా కరస్థలాన కృప చేసిన కారణాన
సకల ప్రపంచం తొలగి పోయింది / 1419

## అనామిక నాచయ్య

ఆకలికి చావు లేదు - విషయాలకు కులం లేదు
మరణానికి మన్నన లేదు - ఆశకు అంతు లేదు
వీటికి వంచకుడు, అనామిక నాచయ్య ప్రియ చెన్న రామయ్యా / 1420

www.lingayatreligion.com

## అప్పి దేవయ్య

మగువ - మన్ను - కనకాలను విడిపించని గురూపదేశాన్ని నేనొల్లను
రోషాన్ని, హర్షాన్ని, చెరపని లింగాన్ని పూజించను
తామస భ్రమను మాపని జంగమానికి దాసోహం చేయను
పరమానందం కాని పాదోదకాన్ని తీసుకోను
పరిణామంలేని ప్రసాదాన్ని తినను
నేననేదాన్ని చెపని ఈశ్వరీయ
వరద మహాలింగాన్ని ఏమని అనను. / 1421

## అమరగుండ మల్లికార్జున తండ్రి

కాయమనే పట్టణానికి సత్యమనే కోటనుకట్టి
ధర్మార్థ కామ మొక్షాలనే
కావపలావాళ్ళూ లేవండి, లేవండి
భయం ఘనం, భయం ఘనం
అజ్ఞానమనే తీవ్ర తమస్సు మరీఘనం, మరీఘనం
నవద్వారాలు జాగ్రత్త చేయండి, జాగ్రత్త చేయండి
జ్ఞాన జ్యోతిని ప్రబలం చేయండి, ప్రబలం చేయండి
ఐదుగురు దొంగలు కన్నం తవ్వుతున్నారు
జాగ్రత్తగా ఉండండి, జాగ్రత్తగా ఉండండి
జీవధనం జాగ్రత్త చేయండి, జాగ్రత్త చేయండి
భళిరా భళిరా
ఆ పట్టణ మూలస్థాన శిఖరం మీద
ద్వారాన్ని తెరచి, నడవడమే సుపథం స్వయంభునాధుని వద్దకు
దీనినెరిగి మహామహిమ మాగుడ మల్లికార్జున దేవుని వద్ద
హెచ్చరికను కోల్పోకండి హెచ్చరికను కోల్పోకండి / 1422

## అముగి దేవయ్య

శివుని తలుస్తే భవం పోతుందన్న
అపవాదుల మాట వినకూడదు
చెప్పకండయ్యా
జ్యోతిని తలుస్తే చీకటి పోతుందా?
ఇష్టాన్నాన్ని తలుస్తే పొట్ట నిండుతుందా?
రంభను తలుస్తే కామ కలవరం అణుగుతుందా అయ్యా?
తలుస్తేకాదు, నిజం నిర్ధారించి తాను తాను కానంతవరకు
సద్గురు సిద్ధ సోమనాథ లింగాన్ని తలచరాదు /1430

దుమ్ము సోకని గాలిలా
కాటుక అంటని కంటిపాపలా
జిడ్డంటని నాలుకలా
కుమ్మరి పురుగుకు మన్ను కలవనట్లు
సిద్ధ సోమనాథా

మీ శరణుడు సకల సుఖాలను
అనుభవిస్తూనే వేరుగా ఉండడు / 1431

## అరివిన మారితందె (తండ్రి)

నీళ్ళు మన్ను కలసి ఘటం అయినట్లు
చిత్తు శక్తి కలసి నాకు ఇష్టలింగమై నిలిచాయి కదా!
చిత్తం నిలుచుటకు గురుతై
ఆ చిహ్నం మరపులో
నేను పొందిన సకలేంద్రియాలను ఈదడానికి తెప్పవై
భవసాగరం దాటించావు కదా!
భక్తి ప్రియ సత్యకరండ మూర్తి
సదాశివ లింగమా
నా అంగంలో కరగిపోక ఉండు /1432

పాలిచ్చే పశువుకు తృణ ధాన్యాలను వేసినపుడు
పాలను అధికంగా ఇచ్చినట్టు
త్రిశుద్ధతతో మన: వచన కాయాలు
త్రికరణ శుద్ధిగా ఉన్నప్పుడు
వస్తువు ఆధిక్యం లభిస్తుంది
అనిత్యత వీడి వెలుగు నిండుతుంది
సదాశివమూర్తి లింగ సంతోషానికి నెలవు. /1439

రాయి, రప్ప, మన్నుల మాటున పూజలందుకునేది వస్తువా?
తన మనస్సులోని తెలివి కాని
అక్కడున్నది తెలిసికొనే తెలివి తానే నిజవస్తవై వెలుగుతుంది
సదాశివమూర్తి లింగమై /1441

## అవసరం రేకణ్ణ

వేపచెట్టు కింద కూచుని
బెల్లాన్ని తింటే చేదు అవుతుందా?
అంధకుడు అమృతాన్ని తాగితే పులుపు తగులుతుందా?
కుంటివాడు పయనానికి దారిలేదు అంటే
అతనిని చంపేవాళ్ళున్నారా?
ఇది క్రియా శ్రద్ధ, శుశ్రూషా భావం సద్యోజాత లింగానికి /1467

చెట్టెక్కనిదే పండు కోయవచ్చా
కుసుమం లేకుండా వాసన్ను ధరించవచ్చా
ఉపదృష్టి లేకుండా నిజదృష్టను చూడవచ్చా
క్రియా శ్రద్ధ లేనిదే త్రివిధ కర్తత్వం సాధ్యామౌతుందా
ఇది కారణం, గురువు ఎడల సద్భావం లింగం పట్ల మూర్తిధ్యానం
జంగమంలో త్రివిధమల దూరుడై ఉండాలి
సద్భక్తుని అంగం, చిద్ఘన వస్తువు సంగం, సద్యోజాతలింగానికి సుసంగం. /1468

www.lingayatreligion.com

# ఆదయ్య

ముత్యంలో కాంస్యంలా
అంచులోని పట్టునూలులా
బంగారంలోని రంగులా
చీరలోని నూలు పోగులా
నాలో భిన్నం లేక ఉన్నావు కదయ్యా
సౌరాష్ట్ర సోమేశ్వరా! /1478

కరస్థలంలో లింగం ఉండగా
ఈ హస్తమే కైలాసం, ఈ లింగమే దేవుడు (శివుడు)
ఇది కారణం, ఇక్కడే కైలాసం
ఇది కాకుండా వేరే వెండి కొండయే కైలాసం అని
అక్కడుండే రుద్రుడే శివుడని
కైలాసానికె వెళ్ళాను వచ్చాను అన్న భ్రాంతి వద్దు వినండన్నా
కాయంలోని అనుగ్రహ లింగంలో శ్రద్ధ లేకుండాపోతే
ఇంకెక్కడి నమ్మకం అయ్యా
అక్కడిక్కడకు చిందరవందరై చెడిపోకు వినండన్నా
అంగంలోని లింగాంగ సంగాన్ని తెలుసుకుని
లోపలబయట ఒక్కటిగా
శిఖి సంగంలో కర్పూరం మంటలా అయ్యేట్టు
సర్వాంగంలో లింగం సోకి
అంగభావం చెరిగి, లింగభావం తన్మయం అయ్యే
తద్గత సుఖం ఉపమాతీతం అయ్యా
సౌరాష్ట్ర సోమేశ్వరా. - ఆదయ్య/1482

రాయిలో బంగారం తాపడం చేస్తే
బంగారం రాయకి సేవకత్వం చేస్తుందా
ముత్యపుచిప్పలో మౌక్తికం ఒదిగితే
ముత్యం చిప్పకు కింకరమౌతుందా?
ధరలో సురతరు నడగితే, సురతరువు ధరకు కింకరమౌతుందా?
జనని ఉదరంలో ఘన శరణుడు ఒదిగితే
జనని జన్మజునికి కింకరత్వం చేస్తుందా
సౌరాష్ట్ర సోమేశ్వరా మీ శరణులు
స్వతంత్ర శీలురు అగ్రగణ్యులు. /1483

ఘటాన్ని చేసిన కుమ్మరి ఆ ఘటంలో ఉండనట్టు
పంటను నాటిన వాడు ఆ పంటలో ఉండనట్టు
రథాన్ని చేసిన రథికుడు తా నా రథంలో ఉండనట్టు
సర్వమునాడించే ఈశర్వుడు యంత్ర యంత్రిగా ఉన్నందువలన
సర్వమూ శివుడనే అజ్ఞానులను మెచ్చుతాడా
మా సౌరాష్ట్ర సోమేశ్వరుడు? / 1491

చౌషష్టి విద్యలను నేర్చితే మాత్రం ఏమిటి?
అష్టాషష్టి క్షేత్రాలను మెట్టితే మాత్రం ఏమిటి?
వదిలితే ఏమిటి? కడితే మాత్రం ఏమిటి?
తెలుసుకున్న ఆచారం తోడుకుని పోనంత వరకు

www.lingayatreligion.com

ఘనలింగం వెలుగు స్వయంగా శరణునికి కాక
సౌరాష్ట్ర సోమేశ్వరలింగ సుఖం అలవడదు. / 1492

వేదాల వెనుక తిరుగాడకు, తిరుగాడకు
శాస్త్రాల వెనుక తిరుగకు, తిరుకగు
పురాణాల వెనుక పడకు, పడకు
ఆగమాల వెనుక వేలాడకు, వేలాడకు
సౌరాష్ట్ర సోమేశ్వరుని చెయిని పట్టి
శబ్దజాలానికి వేసరిల్లకు, వేసరిల్లకు./ 1511

## ఆనందయ్య

స్థావర లింగాన్ని పట్టి మారికి గురియౌతారు
ఘోసిగొని జన్మజన్మల్లో వస్తారు
ఈశ్వరుని చూస్తానన్నది ఉట్టి ఆశ
ఈ దోషులను
ఆనందసింధు రామేశ్వరుడు అసహ్యించుకొంటాడు / 1518

## ఆయ్దక్కి (పరిగబియ్యం) మారయ్య

కాయకంలో నిమగ్నమైనపుడు
గురు దర్శనమైనా మరచిపోవాలి
లింగపూజనైనా మరచిపోవాలి
జంగముడు ఎదుట నిలబడ్డా దాక్షిణ్యం చూపరాదు
ఎందుకంటే కాయకమే కైలాసం కనుక!
అమరేశ్వర లింగమైన కాయకం తరువాతే - ఆయ్దక్కి మారయ్య/1520

నేమము చేసికొని భక్తుల ఇళ్ళల్లో దూరి,
కాయకం వదలి, ధనం బంగారం వేడడమనేది,
సద్భక్తునికి కష్టం కాదా?
ఆ గుణం అమరేశ్వరలింగానికి దూరం. - ఆయ్దక్కి మారయ్య/1524

భక్తులకు పేదతనముంటుందా? సత్యవంతులకు కర్మ ఉంటుందా
మనస్ఫూర్తిగా సేవ చేసే భక్తునికి
మర్త్యలోకం కైలాసం అనేవికలవా?
అతడున్నదే సుక్షేత్రం
అతని అంగమే అమరేశ్వరలింగని సాంగత్య సుఖం - ఆయ్దక్కి మారయ్య/1526

కాణీ పనిచేసి వరహనిమ్మంటే
అది నిజమైన కాయకమయ్యేనా?
భక్తుల చేసినదానికి తక్కువ కొరడమే
అమరేశ్వరలింగానికి చిత్తశుద్ధ కాయకం. - ఆయ్దక్కి మారయ్య/1527

## ఉగ్గడింపుల గబ్బిదేవయ్య

జ్ఞానమా రా, మాయా, వెళ్ళు అని పంపిస్తున్నాను

తెలివీ రా, అజ్ఞానం వెళ్ళు అని పంపిస్తున్నాను
ని:కల రా, సకల వెళ్ళు అని పంపిస్తున్నాను
నిష్ప్రపంచం రా, ప్రపంచం వెళ్ళు అని పంపిస్తున్నాను
కూడల సంగమ దేవునిలో బసవన్న నెరిగిన వారిని లోనికిపంపి
తెలియనివారిని బయటనే ఆపుతున్నాను /1528

భావ భ్రమలో జీవించేవారు రాకండి
జ్ఞాన హీనులు త్వరగా వెళ్ళిపోండి
త్రివిధ మలాలకు గొడవ పడేవారు దూరంగా ఉండండి
నిరంతరం స్వయానుభావులు రండి
పరబ్రహ్మ స్వరూపలు రండి
ఏకలింగ నిష్ఠాపరులు, దృఢవంతులు రండి
సన్మార్గులు, సత్క్రియావంతులు రండి
అని నాకు కాయకం ఏర్పరిచాడు
కూడల సంగమదేవునిలో బసవన్న. /1529

## ఉప్పరగుడి సోమిదేవయ్య

తానే దేవుడయ్యాక
పూజలందే వారి వద్దకు మాటిమాటికీ ఏటిగట్లకు రావడమేందుకు?
తాను పరమ నిర్వాణంలో తిరిగి
మాటాడే వారిని కూడేవారిని
కొంత సంభ్రమంతో, పలికేవారితో కూడి
తలుపు, చావడి యింట్లో
నిలు, రా పో అనిపించుకోవడం ఎందుకు?
వారెక్కడ కనిపిస్తే, అక్కడనే చూచి
వారు సల్లీలలు చేయుటం విని
అక్కడే పరమానందంలో సుఖియైన మహాత్మునికి
అక్కడ ఇక్కడ అనే భ్రమలు లేవు
గారుడేశ్వర లింగాన్ని గ్రహించిన శరణునికి! /1530

పాములో విషం ఉందంటే
సర్వాంగాలో విషం తప్పకుండా ఉంటుందా?
విషమున్న స్థలం ఒక్కటే కదా!
పృథ్విలో నిధి దాగి వుందంటే
అక్కడక్కడా అన్ని స్థలాల్లో దాగి వుంటుందా?
శరణకులంలో పరవస్తువు పరిపూర్ణమైనదంటే
దర్శన పాషండుల్లో పరవస్తు పరిపూర్ణుడై వుంటాడా?
ఉంటాడు - సత్య సమ్యక్తులలోనే కాకుండా, పరమ విరక్తునిలోనే కాకుండా,
విషమున్న నోటిని మూసి ఉంచడం
నేలలో వున్న నిధానము నెరిగి త్రవ్వటం
దాగి ఉన్న పరవస్తువును గుర్తించి పూజించడం
ఇలా ఈ ఆశకు, ఆశల సముహానికి త్రివిధ మలాలు
యశస్సుకై భూతహిత ప్రదర్శన
ఎరిగిన వారితో ఎడబాటు లేని కలయిక,
ఈ ప్రపంచంలో జ్ఞానవంతుని ఆనందం

ఇటువంటివి ప్రపంచంలో తెలిసి చేసే వారి ప్రమోదాలు,
గారుడేశ్వరలింగం అద్వితీయమౌ కలయిక /1531

## ఉరిలింగదేవుడు

అంతరంగంలో ఆవరించి
బాహ్యంగా కనిపిస్తావు
కంటి కొలుకుల్లో రూపమై
మనసు మొనలో కనిపిస్తావు
నా బ్రహ్మ రంధ్రంలో కనబడే పరంజ్యోతి
నువ్వేనయ్యా ఉరిలింగదేవా! / 1532

ప్రియుని రూపం నా కళ్ళల్లో నిండింది,
ప్రియుని మాటలు నా చెవులు నిండాయి,
ప్రియుని సుగంధం నా నాసిక నిండింది,
ప్రియుని చుంబనంతో నా జిహ్వ నిండింది,
ప్రియుని ఆలింగనంతో అంతరంగ బహిరంగాలల్లో,
ప్రియుని ప్రేమ, నా మనసులో నిండింది
కూడి సుఖినైతి ఉరిలింగ దేవునితో! /1539

## ఉరిలింగపెద్ది

అమృతం అందరికీ అమృతంగానే వుంటుంది కానీ
కొందరికి అమృతమూ, మరి కొందరికి విషము కాదు.
ఎంతో అంతే,
శ్రీ గురువు అందరికీ గురువై వుండాలయ్యా
ఉరిలింగ పెద్దిప్రియ విశ్వేశ్వరా! /1543

బ్రహ్మ, విష్ణువు మొదలైన దేవదానవ మానవులందరిని
ఆశ వెంటాడి వేధిస్తుంది
మహత్త్యమైన వ్రత నియమ గురుత్వ తత్త్వమున్న వాళ్ళని
చెడిపి, పలుచన చేసి పరిహాసం చేస్తుంది
ఈ సామర్థ్యం వున్న పురుషులను గాయపరచి, ఓడించి
తాను గెలవగలిగిన సామర్థ్యం కలది ఈ ఆశ! ఇదేమిటో
అని విచారిస్తే
శివ సంబంధుడు ఆశకు ఆసక్తుడైనప్పుడు
శివుని ఆజ్ఞచే వేధిస్తుంది
శివుని దయగనువారిని చేరజాలదయ్యా
ఉరిలింగ పెద్ది ప్రియ విశ్వేశ్వరా! - ఉరిలింగపెద్ది/1573

లింగవంతుడు లింగం లేని వారిని ఆశిస్తే ఆతనికి లింగము లేదు
లింగం లేని వాడు ఎవరికీ ప్రయోజనం లేదు
ప్రయోజనం లేని వారితో ఎవరూ స్నేహం చేయరు ఎవరూ ఏమి ఇవ్వరు
ఇది కారణం
దురాశను వదిలి నిరాశావంతుడై

లింగణ్ణి ఆశ్రయించినపుడు ప్రసాదం లభిస్తుంది
ప్రసాదం వల్ల ఇహ పర సిద్ధి
ఉరిలింగ పెద్ధి ప్రియ విశ్వేశ్వరా! /1579

లింగాన్ని తెలుసుకున్న లింగవంతుడు సర్వాంగ లింగమూర్తి
అతని మాటే వేదం
అతని నడతే శాస్త్ర పురాణ ఆగమ చరిత్రలు
ఆ మహామహుని మాటలతో తర్కించకూడదు
నడతలో నాస్తికత వెదికితే నరకం తప్పదయ్యా
లింగణ్ణి తెలసుకున్న మహా మహునికి నమో నమో అంటాను
ఉరిలింగ పెద్ధి ప్రియ విశ్వేశ్వరా! /1581

సూర్యుడు లేకుండా పగలుంటుందా? అయ్యా
దేపం లేకుండా వెలుగుంటుందా? అయ్యా
పువ్వు లేకుండా పరిమళాన్ని తెలుసుకోగలమా? అయ్యా
సకలం లేకుండా నిష్కలం చూడటం కుదరదు
మహాగణ నిరాళ పరమశివుణ్ణి
లింగం చూపించింది, ఉరిలింగ పెద్ధి ప్రియ విశ్వేశ్వరా! /1588

చనుబాలసుధ త్రాగే శిశువు చక్కెరనడుగుతాడా?
పరసవేది దొరికించుకొన్న పురుషుడు బంగారు రజనును కడుగ నిచ్చుస్తాడా?
దాసోహము చేసే భక్తుడు మొక్షాన్నాశిస్తాడా?
ఈ ముగ్గురుకి మరే ఇచ్ఛా లేదు
రుచియైన పదార్థాంలా, లింగ పదం సహజ సుఖవయ్యా
ఉరిలింగ పెద్ధి ప్రియ విశ్వేశ్వరా! /1590

## ఉళియుమేశ్వర చిక్కన్న

నేను భక్తుణ్ణి, నేను శరణుణ్ణి, నేను లింగైక్యుడనంటే
లింగం నవ్వదా?
పంచేంద్రియాలు నవ్వవా?
అరిషడ్వర్గాలు నవ్వవా?
నా శరీరంలోని
సత్వరజతమో గుణాలు నవ్వవా?
చెప్పయవయ్యా ఊళి ఉమేశ్వరా! /1592

నా మనస్సు మంచం చేసి
నా తనువు పాన్పచేసి పరుసతాను రావయ్యా
నా అంతరంగంలో వుందువు రావయ్యా
నా బహిరమగంలో వుందువు రావయ్యా
నా శివలింగ దేవుడా రావయ్యా
నా భక్త వత్సలా రావయ్యా
ఓం నమ:శివాయ అని పిలుస్తాను
ఉళి ఉమేశ్వర లింగమా రావయ్యా! /1593

వారణాసి, అవిముక్తి, ఇక్కడే వున్నాడు

www.lingayatreligion.com

మంచు కేదారుడు, విరూపాక్షుడు ఇక్కడే వున్నాడు
గోవర్ణ సేతు రామేశ్వరడు ఇక్కడే వున్నాడు
శ్రీశైల మల్లికార్జునుడిక్కడే వున్నాడు
సకళ లోక పుణ్యక్షేత్రుడు ఇక్కడే వున్నాడు
సకల లింగ ఉళి ఉమేశ్వరుడు తనలో వున్నాడు!/ 1595

## ఎచ్చరిక కాయకపు ముక్తనాథయ్య

అంగ వికారము చాలు లేవండి
బహువైవిధ్యమయ ప్రకృతిని మరచి లేవండి
మీ భక్తి ముక్తుల లింగపు చేరిక తలచి లేవండి
మీ గురువాజ్ఞను
మీ విరక్తి జ్ఞానపు సావధానత తెలిసి లేవండి
చాటిం పైనది, రెప్పవేస్తే లేదు
శుద్ధ సిద్ధ ప్రసన్న కురంగేశ్వర లింగమును కలియనెరిగితే లేవండి! /1596

నాలుగు జాముల్లో ఒక జాము
ఆకలి, కోరిక, మిగిలిన విషయాశకు సరిపోయింది
మరొక జాము నిద్ర, స్వప్నం, కలత నానా అవస్థలకు వదిలింది
మరోక జాము స్త్రీల వక్షస్థలం, ఆధర చుంబనం
వంటి అనేక విధ అంగ వికారాలతో చచ్చింది
ఇంకొక జాముంది
మీరు మీరు వచ్చిన దారిని తెలిసి
ముందరి బాగోగులను గమనించి
నిత్య నియమాలను విస్తరించుకొని
మీ శివార్చన, పూజ, ప్రణవపు ప్రమథాళి
భావం బలుపు, విరకద్తి విడుదల, సద్భక్తిముక్తి
ఇట్టి కర్తవ్యపు కట్టళ్ళు తప్పకండి
అరణోదయానికి ముందే
ఖగ, విహంగాలు, పశుమృగాలు, నరమను కులం లేవకముందే
ధ్యానారూఢులు కండి
శుద్ధ సిద్ధ ప్రసిద్ధ, ప్రసన్న
కురంగేశ్వర లింగం కలియనెరిగితే...! /1597

## ఎలెగార (ఆకుల) రామయ్య

ఆకు పక్వమై ఆరునేలలు వుంటుంది
వ్రతం చెడగా ఆక్షణం భ్రష్టుడంటారు
ఆకు ఎండినా అది శివార్పణం
వ్రతం నష్టం చెందిన క్షణాన మరణమేనయ్యా
ఆతురేశ్వర లింగమా! / 1598

## ఏకాంత రామితందె (తండ్రి)

అశనం, వ్యసనం, సర్వ విషయాలలో మునిగిపోయి
పిసినిగొట్టుతనంతో నసుగుతూ
చేసే పూజతో సద్గురువుకి సంబంధం లేదు
నువులనూనె - నీటి బేధంలా
ముత్యంలోని - దారంలా
కుప్పసం వదిలిన పాము శరీరంలా
గురుస్థల సంబంధం
నా తండ్రి చెన్నరాంమేశ్వర లింగమును తెలుసుకోగల్గితే /1599

తనువుల్లో భేదాలుండి
ఆత్మ ఒకటే అనడం అదెట్టిమాట
నిప్పుతో వచ్చిన వెలుగు కాల్చగలదా నిప్పు లేకుండా?
కొన్ని ఘటాల్లో వారివారి దారుల్లో అనుభవిస్తూ
మరొక దానిలో కూటస్థమైన సుఖం వుంటుందా?
ఈ గుణం నా తండ్రి చెన్న రాముని తెలుసుకొన్నప్పుడే! /1600

## ఏలేశ్వరం కేతయ్య

ఏ వ్రతం నేమం పట్టినా
ఆ వ్రతనేమభావం శుద్ధంగా వుండాలి
కత్తి, కృషి, యాచక, వాణిజ్యత్వాల ద్వారా వచ్చిన ద్రవ్యాల్లో
బాహ్యంలో వాడకం - అంతరంగంలో క్రమం
ఉభయాల్లో శుద్ధుడై వున్న భక్తుని అంగమే ఏలేశ్వరలింగపు అంగం! /1602

తండ్రిని కొడుకు, పిలిచి, కొడుకును తండ్రి పిలిచి
బావ మరిదిని పిలిచి, మరిది బావను పిలిచి
ఇలా తమ బంధువులను జంగములని కలుసుకుని భుజించే
నిస్సిగ్గుల నియమం సుసాంగత్యం కాదు, ఏలేశ్వర లింగానికి! /1606

## ఒక్కలిగ (కాపు) ముద్దణ్ణ

అంగమే నేలయై లింగమే పైరై
విశ్వాసమనీ పరిపంట పండి
భుజించి సుఖంగా ఉండాలంటాడు కామ భీమ జీవధనాధీశుడు /1612

వేద శాస్త్రాలను చదవడానికి బ్రాహ్మణ్ణి పండితుణ్ణి కాను,
సాముచేసి మెరిపించడానికి క్షత్రియుణ్ణి కాను,
వ్యాపారం చేయడానికి వైశ్యుణ్ణి కాను,
దుక్కి దున్నే కాపు కొడుకుని తప్పెంచక ఒప్పుకొనవయ్యా
కామ భీమ జీవధానాధీశుడు నువ్వే ఎరుగుదువు /1613

## కంబం మారితందె (తండ్రి)

నానా జన్మల్లో వచ్చినా
నానా యుక్తుల్లో పలికినా
నానా లక్షణాలలో శ్రుత దృష్ఠ అనుమానాలను
లక్షించి పలికేటప్పుడు
ఏమవుతుంది? ఏమి కాదు అన్న సత్యం తెలుసుకోవాలి
మాట్లాడ వస్తుందని పలుకక
నీతిమంతుణ్ణి ఊరికే వుండక
సమయానికి తగునీతి నెరిగి
సాత్విక లక్షణాలతో వున్నవాని లక్షణమే నిరీక్షణం
కదంబలింగా! /1614

## కన్నడి (అద్దం) కాయకపు అమ్మిదేవయ్య

ఏయే జాతి గోత్రాల నుండి వచ్చినా
తమ తమ కాయకానికి, భక్తికి సూతకం ఉండకూడదు
ఏ వ్రతాలను స్వీకరించినా
ఎదుటి దాక్షిణ్యం మరచి
తన త్రికరణ శుద్ధిగా సాగాలి
పర పురుషార్థాన్ని మూగ అరిగించుకో(గలడా)
మేధావులు చెప్పారని అమంగళాన్ని కలపవచ్చా?
ఇలా క్రియలో భావశుద్ధుడై
భావంలో దివ్య జ్ఞాన పరిపూర్ణుడైన గురుచర భక్తునికి
చెన్న బసవని సాక్షిగా
కమలేశ్వరలింగము తానే అని భావిస్తాడు - అద్దం కాయకపు అమ్మిదేవయ్య/1615

దివిటీ పట్టిన వానికి సందేహం కానీ
మండే కాంతికి సందేహమా?
సంసారపు సందడిలో
మన్మథుని ఆతృతలో
మునికి వేగేవానికి ఒత్తిడి కానీ
నిజ ప్రసంగి నిరతిశయ లింగాంగి, పరబ్రహ్మ పరిణామి
లోకపు జంజాటంలో చిక్కి పరిభ్రమణకు లోనవుతాడా?
ఈ నిజం తెలుసుకున్న వాడే
చెన్న బసవన్న సాక్షిగా
కమళేశ్వర లింగము తానే అన్నాడు /1616

## కన్నాల మారితందె (తండ్రి)

చీకటిలో కన్నం వేస్తే

www.lingayatreligion.com

నాకు కత్తినిచ్చిన కర్తకు భంగం
వారు మరచి వున్నప్పుడు ఇల్లు దూరితే
నా చోర తనపు తెలివికి భంగం
మరచిన వారిని హెచ్చరించి వారికి వారి సొమ్ములు చూపి
నా సొమ్ములు తెచ్చాను మారుని వైరి మారేశ్వరా! /1617

## కరుళ (పేగుల) కేతయ్య

ఎప్పటికైన మరణం తప్పదని తెలిసిన తరువాత
వ్రత భంగుడై చావడమెందుకు? మాటి మాటికీ
నిందకు గురికాక ముందే
లింగము గెలిచి చిత్తం నిజలింగం చేర్చు
హృదయ మనోహర శంకేశ్వర లింగాన్ని కూడు /1618

తనకు కాని దేహం స్పర్శ తగిలితే అక్కడే నరికేస్తాను
తనకు కానిది చెయ్యి ముట్టితే అక్కడే విరిచేస్తాను
తనకు కానిది చెవి వింటే అక్కడ గూటం దింపుతాను
తనకు కానిది నాసిక వాసన చూస్తే అక్కడే మూతలు బిగిస్తాను
దృష్టి గతితప్పి చూస్తే అక్కడే పెకిలించి వేస్తాను
చిత్తం గతితప్పి మరొకటి తలిస్తే
ఆత్మను అక్కడే పీకి పారేస్తాను
దీనికి మీరే సాక్షి
హృదయ మనోహర శంకేశ్వర లింగా! /1619

## కలకేతయ్య

వేడుకోవడమెందకు కాయకం చేశానని
ఇవ్వకపోతే కలబడి తిట్టడమెందుకు
జంగములకు, భక్తులకు చేశానని
పొలిమేరల్లో, మందిరం, ముందర సందుల్లో
నిలబడి ఎదురు చూడడమెందకు?
ఈ గుణాన్ని కాయకం అంటారా?
ఈ గుణం కడుపుకు దొరకని సమసార స్థితి స్వరూపం
ఉభయ భ్రష్టునికి ఇచ్చిన ద్రవ్యం
మేఖలేశ్వర లింగానికి అందకనే పోయింది /1620

## కిన్నెర బ్రహ్మయ్య

మీగడ పాలతో బంగారపు పళ్ళెంలో భుజించడం భూషణం కానీ
మట్టి పళ్ళెం భూషణం కాదా!
తాను చేసే (శివ) ఇష్టలింగపూజకు తనవు పవిత్రంగా, కాక
అపవిత్రమెలా? త్రిపురాంతక లింగమా? /1621

www.lingayatreligion.com

నీ ఎలప్రాయం రూప సౌందర్యం, మాట జాణతనం
సిరుల సంతోషం
ఏనుగు, ఆశ్వం, రథం, పదాతి గుంపుల
సతి, సుత బంధువుల సమొహాల
నీ కులాభిమానాల
గర్వాన్ని విడువు, మరులు కొనబోకు
అకటకట రోమజునికన్న వృద్ధుడవా?
అనంగునికన్న అందగాడివా?
సురపతి కన్న సంపన్నుడివా?
వామదేవ వసిష్ఠుల కన్న కులజుడివా?
యముని దూతలు వచ్చి చెయ్యి పట్టుకులాగిగొని పొయ్యేటప్పుడు
మాటలాడడానికి సమయ ముండదు వినరా మానవుడా
నా మహాలింగ త్రిపురాంతక దేవుని పూజిస్తే
చెడని మార్గం లభిస్తుందిరా! పిచ్చివాడా! / 1622

అసత్యమనే ఖడ్గానికి శరీరమే గురి ఆయింది
ఏమందు నేమందు విధి చేతని
శమదమాలు నెలవూనక పోయాయి
మహాలింగ త్రిపురాంతకుని శరణులే
నా ప్రభువులని తెలియని కారణంగా
తెరపు మరపుల్లో అవి మరుగయ్యాయి /1623

## కిలారం భీమణ్ణ

కర్పూరపు ప్రమిదలో వత్తివేసి వెలిగించవచ్చా?
మంటల మధ్యలో నిలబడి చెడుతుందని
గడ్డి గాదం తెచ్చి మండించవచ్చునా?
పదునుగా వుందని తన మేనిని పొడుచుకొని
ఖడ్గం పదును సులలిత మనవచ్చా?
ఆ గుణం అక్కడక్కడికే సరి
ఇది నిశ్చయం నిజలింగాంగికి జ్ఞాన బేధం
కాల కర్మ విరహిత త్రిపురాంతక లింగని తెలుసుకొన్న వాని తీరు / 1624

వేటగానిలా, జాలరిలా, పసిడిదొంగలా
ఇలావంచక దొంగల్లా మాటల్లో బ్రహ్మం పలికి
సర్వ సంసారంలో లేస్తూ మునుగుతూ
వేగుతూ జోగుతూ మరి
బ్రహ్మానందపు సుఖులెట్లువుతారో?
ఇలా అనకూడదు సమయాన్ని తప్పకూడదు
క్రియను తెలుసుకొని జ్ఞానాన్ని మరవకుడదు
ఈ బేధాన్ని తెలుసుకొని ముందుసాగిన వానికి గాక
కాల కర్మ విరహిత త్రిపురాంతక లింగము సాధ్యం కాదు /1625

www.lingayatreligion.com

## కూగిన (కూతల) మారయ్య

నారీ, కొయ్యా కలిసి వంగి నందువల్లే
బాణం వదలడానికి అనువయ్యింది
భక్తీ, విరక్తీ కలిసినందువల్లే
వస్తువును తెలుసుకోవడానికి వీలయింది?
ఆ వస్తువు త్రికరణాలను వేధిస్తే తిరిగి మూడు గుణాలు నష్టం
ఆ నష్టంలో పంచేంద్రియాలు నాశనం అవుతాయి
సప్తధాతువుల విసర్జనం. అష్టమదాలు పుట్టువు చెడింది
పదహారుల తొడిమలు జారింది. ఇరవై అయిదుల దారితప్పింది
సద్భావనిష్ఠ నాశనమయింది
వీటికిలోనైన కులవాసన దారి తప్పుతుంది
నేనెవరన్నది తెలిసినపుడు
కూతల కులానికి దూరమయింది
మహా మహిమ మారేశ్వరు నెరిగినందువల్ల! /1626

ప్రకాశించే ఆభరణానికి రక్షణ కానీ
నిజ శీల కాంతి తరంగానికి రక్షణ వుందా?
సంసారికి ప్రకృతి సహజ రాగ ద్వేషాలు కానీ
మనసు, మహంలో, విలిచిన లింగాంగికి
ఈ రెండింటి భేదం వుంటుందా!
ఈ గుణంతోటి అంగ, లింగాంగాల సంగం
మహా మహిమ మారేశ్వరా! /1627

## కోల శాంతయ్య

చేగర్ర (బ్జ), భిక్ష పాత్ర ధరించి
ఫాల నేత్రుని లీలలు పాడుతూ
కడుపు నింపుకోవడానికి తిరగడం బాల చేష్టగాక
ఫాల నేత్రుని నెలవుకాదు
పొల్లు మాటలను విడిచి మూడక్షరాల నెలవును తెలిసికో
పుణ్యారణ్య దహన భీమేశ్వరలింగ నిరంగ సంగా! /1628

దారి తెలియకుండా ఇష్టలింగాన్ని కట్టే గురుడు
వెలుతురుకు చిక్కిన మిణుగురవయ్యాడు
గురువు చేతిలో చిక్కిన శిష్యుడు
కీటకం చేతికి చిక్కిన ఈగలాంటివాడు
చేటి దాసుల కూటమిలా అయింది
అదెక్కడి తేడా నిన్ను నువ్వు తెలుసుకో
పుణ్యారణ్య దహన భీమేశ్వరలింగ నిరంగ సంగా! /1633

www.lingayatreligion.com

వ్రత నియమం ప్రదర్శించి
మోసంతో చేసే భక్తి కంటే
పశువును చంపి పచ్చి మాంసం భక్షించడమే మేలు
పశుపతి భక్తుడై అసత్యంతో అందరినీ వంచించి
పిసినిగొట్టు తనంతో హింసించి, వేధించి తెచ్చుకోవడం క్షుద్రునికే సరి
అది అబద్ధం కాదు నిన్ను నీవు తెలుసుకొని చూడు
పుణ్యారణ్య దహన భీమేశ్వరలింగ నిరంగ సంగా! /1640

## గజేశ మసణయ్య

కౌగిలిలో స్పర్శసుఖాన్ని నిరాకరించే మనసుకన్నా
గొడ్రాలుగా వుండటం ఎంతో మేలు చూడమ్మా
అతని కంటి చూపు మనస్సు సహింపదు
సిద్ధమై వేచివడలిన విధానం చూడమ్మా
ఈకలు పెరికిన హంసలా అయ్యానయ్యా
మహాలింగ గజేశ్వరుడున్న తావున! /1644

వలచిన వారిని చంపాలంటే నానబెట్టిన కత్తివాదర ఎందుకు?
వారిని వలదన్న చాలదా?
వడగళ్ళు కరగినట్లు
వారి తోడుగా కరగిపోతే చాలదా?
ఇసుక బొమ్మ పాదాలకు నీరు పోసినట్లు
వారితోడుగా కరగితే చాలదా? అమ్మా!
మహాలింగ గజేశ్వరుని శరణులను విడిపోతే
నేయితో మంటనార్పినట్లయ్యా నమ్మా! /1651

కలల చెలి కాడు ఇంటికి వస్తే
తలచేదింకెవరిని చెప్పమ్మా
కూడే క్రియలో సుఖించడం కాక
తలచేదింకెవరిని చెప్పమ్మా
తలచుకొనే తొందర ఏలనమ్మా
మహాలింగ గజేశ్వర దేవుని కన్న తావున ఎడబాసితే
పిలువబడడంలో నేనేవైనా రాతిగుండె దానినా? /1655

మాతంగుల వాగులో ఉత్తముని నీడపడితే
రూపం చెడిపోతుందా అయ్యా
మర్త్యలోకపు మనుషుల జతలో శరణుడు తిరిగితే
శరణుడు మైలపడతాడా అయ్యా
మర్త్యుడైన భవుని మాట వర్తమానమను జీవుల
తీసి విసరక మానునా మహాలింగ గజేశ్వరయ్య! /1656

## గావుది మాచయ్య

తన దేహం తనకే భారమయ్యాక

తాను ఇక మోసేదేమిటి?
తనను తెలిపే జ్ఞానం తానే మరచిపోయాక
తాను తెలుసుకునేదేమిటి?
ఇది కారణం, త్రిపురాంతక లింగంలో
గావుది మాచయ్య చెప్పే మాటలు సత్యమనరన్నా! /1659

భక్తులు ధనాన్ని సంపాదించగానే
తమ తనువున్నంత వరకు గల గురులింగ జంగమునికి అర్పించాలి
ఇదే సద్భక్తికి దారి
తాను పోయాక తిరిగి తన బిడ్డల కోసమంటే
అది ఆచారానికి భంగం
ఆతడు స్వామి ద్రోహి
ఇది తెలుసుకొని కళ్యాణ త్రిపురాంతక లింగంలో
గావుది మాచయ్య చెప్పినది విని అందరూ
సత్యాన్ని తెలుసుకోండన్నా! /1660

## గుప్త మంచన్న

కాలాన్ని తెలుసుకోవడానికి కోడినయ్యాను
ఋతువు కాలాలను తెలుసుకోవడానికి కోకిలనయ్యాను
శాఖా చంక్రమణం తెలుసుకోవడానికి కోతినయ్యాను
పంచేంద్రియాల మరణాన్ని తెలుసుకోవడానికి మలత్రయానికి దూరమయినాను
నారయణ ప్రియ రామనాథుడు! /1662

కత్తి లేనివానికి కదనముంటుందా?
ఆత్మ లేని దేహానికి చైతన్యముంటుందా?
జన్మరహితుని నీతిని తెలియనివాడు
ఖచ్చితమైన జ్యోతిర్మయుని తెలియునా?
ఇష్టలింగమునెరుగని వాని మాటల నీతి
ఓటి కుండలో దాచిన నీరు
నారయణ ప్రియ రామనాథ! /1666

లోకము గురించైతే ఆచారపుమాట
తన గురించైతే అనాచారపుమాట
ఆచార సంపన్నులనెక్కడైనా చూస్తాను
అనాచార సంపన్నులనెక్కడా చూడలేదు
భవి భక్తుడు కావచ్చును కానీ భక్తుడు భవికారాదు
వెన్ననుండి నేయిగానీ, నేయి వెన్న కాగలదా?
తరువు ఎండిన మొడుగానీ, మొడేండినప్పుడు తరువుంటుందా?
ఇది అఘటితం, అనామయం
నారయణ ప్రియ రామనాథా! /1670

www.lingayatreligion.com

## గురుపురం మల్లయ్య

నా పాదమే పాదపీఠమై
నా కాళ్ళే చెక్కిన స్తంభాలై
నా భుజాలే నాగవేదికయై
నా అస్థియే చుట్టూ బొదెలై
నా అధరాలే లోపలివాకిలై
నా గురుకరుణయే లింగమై
నా అంగమే రంగమధ్యమై
నా హృదయకమలమే పూజయై
నా చెవులే కీర్తిముఖాలై
నా జపించే నాలుకె గంటయై
నా శిరస్సే సువర్ణ కలశమై
నా నయనమే ఆరని జ్యోతియై
నా చర్మమే నిర్మలమైన దుప్పటియై
నా మదియే మీకుపాహారమై
గురుపురం మల్లయ్యయున్నాడు...! 1671

పూటకొక రీతి వున్న మనస్సును చూచి
రోజుకొక రీతి వున్న తనువును చూచి
అప్పుడప్పుడు భయమనిపిస్తుంది
ఒక నిమిషంలో అనంతంగా స్మరించే మనస్సును చూచి
అప్పుడప్పుడు భయమనిపిస్తుంది
ఈ మనస్సు మిమ్ము స్మరించనీయదు
మనస్సు పగతో ఉన్నదయ్యా
సద్గురవా పురం మల్లయ్యా. /1672

## గోరక్షుడు

పిండిముద్దతో బొమ్మకు కాళ్ళు చేతులు చేసి
నేయితేనెలలో తడిపి
నిప్పుపై కాల్చి తిన్నప్పుడు
మళ్లీ కాలుచేతుల బొమ్మ ఉంటుందా
ఇది నిశ్చయవస్తు స్వరూపం
లోకపు దృష్టి దృశ్యాలకు నిశ్చయమై వున్నాడు
ఆత్మ లక్ష్యం నిర్లక్ష్యం
గోరక్షపాలక మహాప్రభు సిద్ధ సోమనాతలింగం /1673

## ఘట్టివాళయ్య

సముద్రపు ఘోష పైకెగసి
నిర్భర నిర్వేగంతో విరుచుకుపడుతుంటే
పట్టుకోగలరా ఎవరైనా దాన్ని?
ఆకాశాన పిడుగు ఆర్భాటంగా గర్జిస్తున్నప్పుడు
ఆపే శక్తి ఉన్నదా?

మహాద్భుతమైన అగ్ని ముందు
సారం లేని తృణకాష్ఠం నిలువగలదా?
సర్వమయమైన నిష్కళంక నిరంజనుడన ఐక్యానుభావికి
అండపిండ బ్రహ్మాండ అబ్ధి ఆకాశ ఆత్మలు ఉంటాయా?
చిక్కయ్యప్రియ సిద్ధలింగ లేదు లేదు ఆగుమాగుము.
(చిక్కయ్యప్రియ సిద్ధలింగ ఇల్ల ఇల్ల నిల్లు మాణు) /1674

పగిలిన కుండ సరిగ్గా అతుక్కోగలదా?
కాలిన చీర చాకలి బండపై ఉతికేందుకు నిలుస్తుందా?
బద్ధభవులని వదిలేసిన తర్వాత కాలంతో పొందికను
ఆశించటమెందుకు?
చిక్కయ్యప్రియ సిద్ధలింగా లేదు లేదు అన్నాను!
(చిక్కయ్యప్రియ సిద్ధలింగ ఇల్ల ఇల్ల నిల్లు మాణు) /1675

భూమి గొప్పదనాలా? మరి పాదాలకు లోబడింది
ఆకాశం గొప్పదనాలా? మరి కళ్ళకు లోబడింది
మహత్వం గొప్పదనాలా? మరి మాటలకు లోబడింది
ఘనం, ఘనమనేది ఇంకెక్కడిదిరా?
తెలివికి ఆచారం లేదు, గుర్తుకు నెలవు లేదు
చిక్కయ్యప్రియ సిద్ధలింగా లేదు లేదు అన్నాను!
(చిక్కయ్యప్రియ సిద్ధలింగ ఇల్ల ఇల్ల నిల్లు మాణు) /1679

## చందిమరసు

చంద్రుని వెలుగులో చంద్రుణ్ణి
సూర్యుని వెలుగులో సూర్యుణ్ణి
దీపం వెలుగులో దీపాన్ని చూడగలిగినట్టు
తన వెలుగులో తననే చూడగల్గే
నీ స్వరూపం నీవే
సిమ్మలిగె చెన్నరామా /1683

తనదైతేనేమి, ఇతరులదైతేనేమి అద్దం?
తన రూపం కన్పిస్తే చాలదా?
సద్గురువెవరైతేనేమి?
తనను తెలిసికొనజేస్తే చాలదా?
సిమ్మలిగె చెన్నరామా /1693

దారిబట్టి వెళ్తున్న మనిషి ఒకడు
పులి, కార్చిచ్చు, రక్కసి, అడవి ఏనుగులు
నాల్గు దిశల్లో తరుముకు రాగా
భయంతో దిక్కుతోచక
బావిని చూసి, తలవంచి పడేవేళ
పాముని చూసి, ఎలుక కొరికిన తీగ పట్టుకుని నిల్చోగా

www.lingayatreligion.com

తేనెటీగ ఒంటిపై ప్రాకి
ముక్కుకొనపై ఒక్కబొట్టు తేనె రాల్చగా
ఆ మధువును చూసి, పడిన కష్టాలనంతా మరిచి
నాలుక కొనతో ఆ తేనెను నాకినట్టుగా
ఈ సంసార సుఖాన్ని లోతుగా చూస్తే అది దు:ఖసాగరం
దాన్ని తెలిసి తెలిసీ అన్ని విషయాలలో సుఖమిలాంటిదని
నిర్విషయియై నిల్చున్న మూర్తి నీవె
సిమ్మలిగె చెన్నరామా /1699

## జగళగంటి (జగడాల) కామన్న

నశించే దేవుడు వద్దు, భావం మాయని భక్తీ వద్దు
ఏ విధంగానూ కందాచారాలు కూడా వద్దు
కామేశ్వరుడన్నదొకటినే ఎరుగుదును /1713

## జేడర దాసిమయ్య

అసలైన శివైక్యుడికి ప్రొద్దున్నే అమావస్య
మిట్ట మధ్యాహ్నమూ సంక్రాంతే,
మళ్ళీ అస్తమయం, పౌర్ణమి, పున్నమి;
భక్తుని ఇంటిముంగెలే వారణాసి కనరా రామనాథా!/ 1714

నేల నీ భిక్ష, పంట నీ బీక్ష
గ్రుని తిరిగే గాలి నీ భిక్ష
నీ దానాన్ని తిని, ఇతరులను పొగిడే
కుక్కలను ఏమనను రామనాథా! /1722

ఇరుసుకీల లేని బండి పడిపోక మానునా
ఇరుసుకీల బండికి ఆధారం
ఈ మహా గర్వమెక్కిన దేహమనే బండికి
శరణుల (భక్తుల) నుడుల గుడులే ఇరుసుకీల రామనాథా! /1735

గాడిదకేం తెలుసు కస్తూరి వాసన?
వేశ్యకేం తెలుసు గురు పెద్దలుత్తములని?
భక్తినెరుగని వ్యర్థజీవులు
మిమ్మ వారెక్కడ ఎరుగుదురు? రామనాథా! /1737

కులపంతాలు వదిలి మిమ్మల్ని ప్రేమించే భక్తులకు
తలవంచుతాను కులజలుగా ఒప్పి నేను
చక్కగా దరిచేరి మిమ్మ మెప్పించిన శరణులకు
తలవంచని వాడితల శూలానికి చిక్కిన తల కనుమా రామానాథ! /1739

భార్య ప్రాణానికి స్తనాలూ, కొప్పూ ఉంటాయా?
పారుని ప్రాణానికి ఉంటుందా యజ్ఞోపవీతం?

ఆఖరున ఉన్న అంత్యజనుని ప్రాణం పట్టి ఉందా పిడికర్ర?
నీవు పెట్టిన అడ్డంకిని ఈ జడులైన లోకులెలా తెలుసుకుంటారు
రామనాథా! - జేడర (సాలె) దాసిమయ్య /1760

చన్నులూ, జుట్టు పెరిగితే ఆడదంటారు
గడ్డాలు, మీసాలు వస్తే మగాడంటారు
మధ్యన తిరుగాడే ఆత్మ
ఆడకాదు మగకాదు కనుమా రామనాథ! - జేడర (సాలె) దాసిమయ్య /1764

పతిపతులొకటైన భక్తి హితమైనది దేవునికి
సతిపతులొకటికాని వారి భక్తి
అమృతంలో విషం కలిపినట్టు కనుమా రామనాథా! - జేడర దాసిమయ్యా/1771

సతితోడి పొందును, ఆకలికాహార సేవన,
పృథ్వీ పతి పూజను
తెలివుంటే ఇతరుల చేత చేయించేవారుంటారా రామనాథా! -జేడర దాసిమయ్యా /1772

## జోదర మాయణ్ణ

మొదట పరసతిని పార్వతియని
నడిపించింది పలికించింది గురువచనం
తరువాత నన్ను శరణసతియని
నడిపించింది పలికించింది గురువచనం
ఇకపై సతులందరూ గురుసతులని
నడిపించింది పలికించింది గురువచనం
నడిచింది తప్పక, పలికింది పొల్లుపోక
నడిపించింది పలికించింది గురువచనం
కలవరంలేక కులికే మనస్సును
శంభు సోమనాథలింగని సంగం
సుసంగం చేసింది గురువచనం / 1779

## డక్కా బొమ్మన్న

చేతకత్తితో పోరాడేప్పుడు అది
కత్తియా, చేయా, మనసా?
అంగ లింగం సంబంధంలో సంధించేప్పుడు
అంగమా? లింగమా? ఆత్మయా?
ఈ మూడంగాలను గ్రహించినప్పుడు
కాలాంతక భీమేశ్వరలింగమును గ్రహించినట్లే /1780

నిండిన పడవలోని ఒక సరంగు వల్లనే
సుఖంగా క్రమిస్తారు కదా పడవలోనివారు
సకలేంద్రియాలనే అంగమనే పడవలో
లింగమనే సరంగువల్ల క్రమించేదారి చూపవయ్యా

కాలాంతక భీమేశ్వర లింగమా! /1781

బ్రహ్మకు సరస్వతిగా వేన్నంటి వచ్చింది మాయ
విష్ణువుకు లక్ష్మిగా భవమునకు నడిపించింది మాయ
రుద్రుడికి ఉమాదేవిగా తలపై తొడపై వేధించింది మాయ
నువ్వుగింజకు నూనెలాగా, ముల్లుకు మొనలాగా, పూవుకు గంధంగా
వారివారి అంగాల్లో మాయని ప్రతిరూపమై
ఎడతెరిపిలేకుండా వేధిస్తోంది మాయ
డక్క చప్పుడు నిలవకముందే ముందే నిర్ధారంచుకోండి
కాలాంతకుడైన భిమేశ్వరలింగుని తెలుసుకోవాలని - డక్కా బొమ్మన్న/1782

శిల అనే భావం చూసి రూపమైంది శిల్పి చేతిలో!
పాషానభావం ఇంకి కళగా మారింది ఆచార్యుని చేతిలో!
కళ నెలవైంది పూజించేవాని చిత్తంలో!
చిత్తం పరవస్తులో కలిసి కాలాంతక భీమేశ్వరలింగమైంది /1784

సతి గుణాన్ని పతి చూడాలి కానీ
పతి గుణాన్ని సతి తెలుసుకోవచ్చా? అంటారు
సతివల్ల కలిగే కళంకం పతికి కీడు కాదా?
పతివల్ల కలిగే కళంకం సతికి కీడు కాదా?
ఒక అంగం కళ్ళు రెండిట్లో, ఒకటి చితికిపోతే
భంగమెవరికని తెలిసినపుడే
కాలాంతక భీమేశ్వర లింగానికి చక్కగా అతికింది. - డక్కా బొమ్మన్న /1785

## డోహార (డొక్కల) కక్కయ్య

నా కష్టకులపు సూతకం
మీ హస్తస్పర్శతో పోయింది
శుక్లశోణితం వలన వచ్చిన సూతకం
మిమ్ము ముట్టగానే బయలైనది
తాకిన, ముట్టిన సుఖాలనన్నిటినీ
లింగముఖానికి అర్పించినందున
నా పంచేంద్రియాలు బయలైనాయి
నా అంతరంగంలో జ్ఞానజ్యోతి ప్రసరించి
లోపలా బయలైంది
సంసార సంగమ అవస్థను మీరిన క్రియలో
నెమ్మది కల్గడంతో బహిరంగం బయలైంది
అభినవ మల్లికార్జునా
మిమ్ము ముట్టుకున్నందున నేనూ బయలైనాను /1786

నన్ను కష్ట కులంలో పుట్టించావయ్యా
ఓ లింగ తండ్రీ
చెడ్డానయ్యా మిమ్ము తాకరాదని భావించి
నా చెయ్యి తాకకుండా వుంటే మనస్సుతో తాకలేమా?

అభినవ మల్లికార్జునా! /1787

## తలారి కామిదేవయ్య

ఎద్దుగా ఉండి భుజం ఇవ్వనంటే సరియా?
తొత్తుగా ఉండి చెప్పింది విననంటే మెచ్చుకుంటారా?
భక్తుడిగా ఉండి గురువులనాదరించకపోతె అది వ్యర్థమంటాను
కామహరప్రియ రామనాథా! /1788

వ్యవహారం చేస్తూ లాభం గడించకపోతే
ఆ వ్యవహారమెందుకు?
గురులింగజంగములకు ఖ్యాతికై చేస్తే
పెట్టుబడి తప్పి లాభాన్ని కోరినట్టు
కామహరప్రియ రామనాథా! / 1789

## తురుగాహి (పసులకాపరి) రామన్న

కర్రతో పలువన్నెల గోవులను కదలక ఆపినట్టు
ఏకచిత్తుడవై సర్వవికారాలను కట్టి పెట్టి
ఇంద్రియాల ఇచ్ఛలో త్రివిధాలను పట్టుకున్నవారి సందులో దూరక
వస్తువు అంగంలోనే తన అంగం తల్లీనమై ఉండడమే
గోపతినాథ విశ్వేశ్వరలింగుని తెల్సుకోవటానికి దారి! /1790

## తెలుగేశ మసనయ్య

కామసన్నిభుడై తాను అందగాడైనచో
కామినీ జనులందరూ మెచ్చుకోవాలి
దానగుణశీలియై పిలిచి పెడుతుంటే
యాచకజనులందరూ మెచ్చుకోవాలి
వీరుడైతే వైరులు మెచ్చుకోవాలి
దుష్టడైతే తనను తాను మెచ్చుకుంటాడు
నా దేవుడైన తెలుగేశ్వరుడి భక్తుడైన యెడల
దేవుడూ మెచ్చుకుని జగమూ మెచ్చుకుంటుంది! /1791

గురు కరుణ పొందటనికి గుర్తు ఏదంటే
అంగం పై లింగం వెలసి వుండాలి
అంగం పై లింగం సాయతం లేకుండానే
ఉట్టినే గురుకరుణ కల్గిందనంటే అదెట్లా?
లింగవిహీనుడయినపుడు గురుకరుణ కల్గుతుందా?
ఆ మాట వినలేం
కాబట్టి, లింగధారణముండడమే సదాచారం
లేకపోతే అనాచారమంటానయ్యా, తెలుగేశ్వరా! /1792

## దశగుణ సింగిదేవయ్య

సతిసుత మాతాపితులకని స్వీకరిస్తే మీపై ఒట్టు చూడుమా
మానవుల సేవ చేస్తే మీ పై ఒట్టు చూడుమా
మిమ్ముగాక అన్యలకు మ్రొక్కితే మీపై ఒట్టు చూడుమా
నా సతినిగాక అన్యసతిపై ఆశపడితే మీపై ఒట్టు చూడుమా
తనుమనధనాల వంచన వుంటే
నాచయ్యప్రియ మల్లినాథయ్యా, మీ పై ఒట్టు చూడుమా /1793

పేళ్ళాం పిల్లలు వేశ్యలు
బంటులు పగవారు తప్పునాదేనయ్యా
జాగ్రత్ స్వప్న సుషుప్తిలో తప్పునాదేనయ్యా
నాచయ్యప్రియ మల్లినాథయ్యా,
నీవున్నవారిని నీవనని తప్పు నాదేనయ్యా. /1794

## దసరయ్య

పృథ్వి అంశం అంగమై
నీటి అంశం శుక్లశోణితమై
తేజం అంశం ఆకలియై
వాయువు అంశం జీవాత్మయై
ఆకాశపు అంశం బ్రహ్మరంధ్రమై
ఇలా ఈ ఐదుగుణాలున్న యెడల గెలుపు ఓటమి వదలవు
వీటినెక్కడవక్కడే దూరంగా ఉంచి
ఈ లాలనను వదలించవయ్యా
నాతో మీకు దాగుడుమూతలు వద్దు
అది నా తాకిడి కాదు
అది నీ తాకిడే దసరేశ్వరలింగా! /1795

## దాసోహల సంగణ్ణ

కుండలో వండిన అన్నాన్ని ఒక మెతుకకాక
పట్టి పట్టి పిసకతగునే?
గురుద్రోహిని లింగబాహ్యుని జంగమనిందుకుని
ఆచారభ్రష్టుని జ్ఞానహీనుని
తెలిసీ చూసీ చేరుకుంటే
మాంసాన్ని వదిలి చేపకై ఎగబడే నక్కలాగా కాదా?
సదాచారంలో చేరి ఉండాలి
కట్టాచారంలో నిలిచి వుండాలి
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు /1796

చూచేవాళ్ళంతా ఆడగలరా?
మట్లాడేవాళ్ళందరూ లింగాంగయోగం ఎరుగుదురా?
సాధన చేసే బాలురందరూ రణరంగంజొచ్చి పోరాడగలరా?

ఈ మాటలహారాల సంసారపు దొంగయొగులందరూ
లింగాంగనిహిత యొగం ఎరుగుదురా?
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు /1797

ఆడపిల్లి మింగిన పుంజు
తన కాలానికి సరిగ్గా లేచి కూస్తుందా?
లింగాన్ని తెల్సుకున్న చిత్తం
సంసారపు సందడిలో మునుగుతుందా?
ఈ ద్వందాన్ని తెల్సుకుని యొగసంబంధిగా ఉండాలి
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు. /1798

మట్టిలో పుట్టిన బంగారం, రాతిలో పుట్టిన రత్నం
ఆల్చిప్పలో పుట్టిన ముత్యం, వృక్షంలో పుట్టిన గంధం
అవి తమ స్వస్థలాలను మీరి
పరస్థలాలలో నిల్చి ప్రాప్తి పొందినట్టు
పిండాండంలో పుట్టి, అండాన్ని వదిలి నిజ పిండమైనట్టు
గురువు కరకమలంలో పుట్టి
లింగమూర్తి సర్వాంగంలో పెరిగి
జంగమమైన నిరాకార ప్రసాదంలో కలిసి ఆనందుడైనవాడికి
బంధమోక్షకర్మాల వెంటపడడం కూడదు
అది నిరంగవస్తువు
శంభువుకీవల స్వయంభువుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు /1799

1800
వాద్యానికి బంధంకానీ నాదానికి బంధమున్నదా?
తెలివికి బంధంకానీ తెలుసుకునేదనికి బంధమున్నదా?
తెలుసుకున్నానన్న భ్రమ జ్ఞానం లభించిందన్న గుర్తు
ఉభయమూ లేనప్పుడు బావశుద్ధత లేదు
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు.

1801
శిలలో నిప్పున్న రీతిగా
ఆదిమధ్యాంతము లనక
ఎక్కడ తాకితే అక్కడ నిప్పుకణిక జ్వలించినట్టు
సర్వాంగలింగుడైన శరణుడికి ఏ రీతిగా చూచినా
అక్కడెలింగం ముందుంటుంది
తనుగానిది భిన్నమను ముట్టు సూతకాల చట్రాలేం లేవు
పండులో విషం పెట్టినందువలన పండు వస్తుందా
ఆ పండు రసం తాగినవాడు కాక?

ఈ గుణం సర్వాంగలింగి సంబంధం కలది
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు.

1802
శ్రీ గురుడు గురుతునిచ్చి
గురుతు అండతో తెల్సుకొమ్మని చెప్పాడని
ఆ రెండింటినీ మరిచి వేరే తెలివి ముఖంలో
చేరుతున్నాననే మాంసపు దొంగలను చూడరా
మేక, కుక్క దూడ మొదలైనవి కూడ తమ యజమానిని ఎరుగును
ఇలా గుణాన్ని తెల్సుకోక ఊరికే వాగేవాళ్ళను దరిచేరడు
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు.

1803
సర్పం తాకితేనేమి విషం తీసిన తర్వాత:?
లౌక్యవర్తనం ఉంటేనేమి చిత్తం వస్తువులో చేరిన తర్వాత?
త్రవిదాలను తాకి పూజిస్తేనేమి?
త్రవిధమలత్రయాన్ని పట్టి ముక్కలుచేసిన పిదప!
మాటల మాలికలతో ద్వైతాద్వైతాలను ఎంత పలికితేనేమి?
చిత్తం వస్తువులో లేకపోయిన తర్వాత?
ఇవన్నీ తెలుసుకుని గురుకరజాతుడైనవానికి కర్తృ, భృత్యుడనే
సూతకపు జాడలేదు
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు.

1804
సుగంధపు వస్తువును భరిణెలో మూసి పెట్టినందున వాసన నిలిచింది కానీ
గాలిచేతి గంధాన్ని భరినెలో వేసి మూసిపెడితే
నిల్చిందా ఆ సువాసన?
ఈ గుణం లింగాంగి సంగం ఇరవు
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా
మాతుళంగ మధుకేశ్వరుడు.

1805
పట్టుకు పాములాగా, నీటికి నీటిపాములాగా
కొమ్మకు కోతిలాగా వారివారి అండలో
అజబీజానికి కాచుకొన్న నక్కలాగా తిరగటమెందుకు?
ఆయుసు తీరితే మరణం, ఐశ్వర్యమ పోతే దారిద్ర్యం రావటం
ఎక్కడున్నా తప్పదని తెలుసుకున్న తర్వాత
నోరుమూసుకుని చచ్చినట్టున్నవాడి విధమే
భక్తి విరక్తి పథం
శంభువుకీవల స్వయంభుకావల అతిబలుడు చూడుమా

www.lingayatreligion.com

మాతుళంగ మధుకేశ్వరుడు.

## నగెయ (నవ్వుల) మారితందె

అల్లిన వల పరిచి గింజలు చల్లి
పిట్టలు పట్టే దొంగులాగా
వాగద్వైతాన్ని నేర్చుకుని
సంస్కృతం మాటల అంగడిని ముందు పెట్టుకుని
చేపనోటిలో గ్రాసం వేసేటట్టుగా
అదేం మాట? చాటు మాట
ఆతురవైరి మారేశ్వరా? /1806

కత్తిని చేసిన కమ్మరి ధీరుడౌతాడా?
చిత్తంలో ధ్యానంతో శాస్త్రమనే ఆధారంతో
కవిత్వపు లక్షణాలతో
అనిత్యమనిత్యమని ఇతరులకు చెప్పే కర్తృ కాకుండా
ఆ ప్రాణలింగాంగయొగం తానేకావాలి
ఆతురవైరి మారేశ్వరా /1807

గురువులో గుణం లేనప్పుడు పూజ్యునిగా మ్రొక్కించుకోవడం
లింగంలో లక్షణం లేనప్పుడు త్రిసంధ్యాకాలంలో పూజలుగైకొనటం దేనికి?
జంగమంలో జాతిలేనప్పుడు చిన్న పెద్దా అని ఆరోపాలేందుకు?
ధిన్నేమనాలి?
గురువు భవానికి లోనయ్యాడు లింగం లక్షణానికి లొనయ్యింది
జంగముడు జాతికి లోనయ్యాడు
ఇదంతా చెప్పి చెప్పి
నాకిది మంచిదో చెడో కపటం వద్దు
ఆతురవైరి మారెశ్వరా /1808

1809
తాను మరణించేటప్పుడు ఆయుధం రమ్మని పిలుస్తుందా?
తీరాన ఉండి మడుగులో పడేటప్పుడు
ఆ మడుగు కలుద్దాం రమ్మని పిలుస్తుందా?
చీకటి ఆవరించిన ఇల్లు పిలుస్తుందా జ్యోతిని
నీవొచ్చిన పనికై నన్ను ఉండనట్లు చేస్తావని
ఆశ్చర్యంగా అంటున్నాడు అతురవైరి మారేశ్వరుడు.

1810
నడిచే కాలం, సాచే చెయ్యి, యొచించే నోరు
సర్వములో కలిసే కోరిక కల్గి
ఘనలింగమందు తన్మయుడైనవాని అంగం
పిచ్చివాడు కన్న కలలా, మూగవాని కావ్యంలా
నీటిపై రాతలా, మండే ధూమంలాగా
ఇదెవరికైనా అసాధ్యమే అతురవైరి మారేశ్వరా

www.lingayatreligion.com

1811
విత్తనంపగిలి చిగురు మొలకెత్తేటప్పుడు ఆకు ఎక్కడుంటుంది?
ఆకు ముడతలు వీడి చేలేప్పుడు కొమ్మ ఎక్కడుంటుంది?
కొమ్మ విడివడి పూవు కనపడేప్పుడు పండు ఎక్కడుంటుంది?
పండు ముదిరి రసం నిండేటప్పుడు రుచి ఎక్కడుంటుంది?
రుచి జార్రుకుని అది జీర్ణమైన పిదప అదేమి సుఖం?
వీటన్నిటి నీతిని తెలుసుకో అతురవైరి మారేశ్వరా

1812
మట్టియనేసి దేహం, బంగారమనేది కాంక్ష
స్త్రీ అనేది సకల సుఖభోగాలు
అన్నా, ఇది చెప్పక మట్టి ముద్దను చేతిలో పెట్టి
తిన్నగా వెళ్లావు అతురవైరి మారేశ్వరా

1813
సమతకు సమాధానం చెప్పే పుస్తకం ఎద్దుపైన
కొట్టే దుంగ చేతిలో, బాగున్నది ఈతని ఇరవు
మాటలో ఆగమం, మనస్సులో చిల్లున్న కుండపై ఆశ
ఇది నీతికాదు అతురవైరి మారేశ్వరా

## నిజగుణయోగి

నేనున్నంతవరుకు నీవున్నావులే మాయా!
నేను లేకున్న నీవు లేవు
నేను నీవనే రెండూ నశిస్తేనే
ఆనంద నిజగుణయోగం./1814

## నివృత్తి సంగయ్య

నచరాచరాలకంతా ఆశయే ప్రాణం
నచరాచర చతురస్రబలాలలోన
ఆశలేకుండా చరించే లింగంగిని చూపుమా
ఆశయా బద్ధైతే లోక: కర్మణా బహు చింతయా
ఆయు:క్షీణ న జానాతి వేణుసూత్రం విధీయతే
అన్నట్టుగా ఆశను ధిక్కరించి
నిరాశలో నడిచేవారిని సరియుంటాను చూడుమా
నివృత్తి సంగయ్య/1815

## నులియ (నులకల) చందయ్య

1816
ఏయే కాయకంలో వచ్చినా భావశుద్ధంగా
గురులింగ జంగమాలకు చేసేదే (శివ) దేవపూజ
చేసేపని చేయక మాటకు మాట చెప్పటం
అదెలాంటి పూజ?
అది చందేశ్వరలింగానికి ఒప్పదు, మడివాళయ్య. /1816

www.lingayatreligion.com

కందజేసి, కుందజేసి, బంధించి కనబడినవారిని బ్రతిమలాడి తెచ్చి
జంగమానికి చేశామనే కష్టపక్వాన్నం లింగానికి నైవేద్యంకాదు
తనువు కరిగించి మనస్సు శ్రమించి వచ్చిన జంగముని అనువు గ్రహించి
ఎడంలేక సంశయంలేక జంగమలింగానికి
దాసోహం చేసేది కాయకం
గుమ్మడికాయ అడవి ఆకుకూరైనా
కాయకంతో వచ్చింది లింగార్పితం
చెన్నబసవన్న ప్రియ చెందేశ్వర లింగానికి నైవేద్యం చెల్లింది /1817

కత్తి పట్టుకున్నవారందరూ నరకగలరా?
సాధన చేసే బాలురందరూ యుద్ధం చేయగలరా?
ఆశపడి పనిచేసేవారందరూ సద్భక్తులౌతారా?
అది చందేశ్వరలింగానికి కూడని పని /1818

1819
గురువును గ్రహిస్తే ఉత్పత్తికి ఆవల వుండాలి
లింగాన్ని గ్రహిస్తే స్థితికి ఆవల వుండాలి
జంగమాన్ని గ్రగిస్తే లయానికి ఆవల వుండాలి
ఈ గుణాన్ని గ్రహించక సద్భక్తుడు కాడు
చన్నబసవన్న ప్రియ చందేశ్వరలింగాన్ని చుడలేడు

గురువైనా కాయకంచేతనే జీవన్ముక్తి
లింగమైనా కాయకంచేతనే రాతిగురుతు తొలగేది
జంగమమైనా కాయకం చేతనే వేషంయొక్క పాశం తెగేది
గురువైనా జంగమ సేవ చేయాలి
లింగమైనా జంగమ సేవ చేయాలి
జంగమమైనా జంగమ సేవ చేయాలి
చన్నబసవన్న ప్రియ చందేశ్వరలింగ జ్ఞానం ఇదే! /1820

1821
తనువు గురువుకన్నప్పుడు, మనస్సు లింగానికన్నప్పుడు
ధనం జంగమానికిన్నప్పుడు
మరో దానిపై ఆశతో పొగడటం దేనికి?
ఆ గుణం చందేశ్వరలింగానికి దూరం
1822
జలచరానికెందుకు తెప్ప కనికరం?
విహంగానికెందుకు ఆడుగుల గుర్తుల మెట్లు?
మధుర రసానికెందుకు పైనుమడి తీపి?
కల్పవృక్షానికెందుకు ఋతువుల కనికరం?
దాసోహాన్ని గ్రహించి చేసేవానికి ఇంకెందుకు పూజలూ పుణ్యాలు?
చన్నబసవన్న ప్రియ చందేశ్వరలింగానికి ఎడతెరపి లేదు.

1823

నేనంటూ ఉన్నంతవరకు గురుపూజ చేయాలి
నేనంటూ ఉన్నంతవరకు లింగపూజ చేయాలి
నేనంటూ ఉన్నంతవరకు జంగమపూజ చేయాలి
నేనూ నీవన్న ఉభయం పోతే
చన్నబసవన్న ప్రియ చందేశ్వరలింగాన్ని ఏమీ అనలేదు

సత్యశుద్ధ కాయకం చేత వచ్చిన ద్రవ్యంలో
చిత్తం చలించకుండా ఉండాలి
నియమపరమైన కూలిలో నిత్య నియమంలో తప్పుండకూడదు
నియమమైన కూలిని వదిలి
హేమంపై ఆశతో కామించి ద్రవ్యాన్ని గ్రహిస్తే
తాను చేసే సేవ నష్టమయ్యా
నీ ఆశల వేషపాశానాకి నీవే వెళ్ళు
నాకు మన జంగముని ప్రసాదంలోనే
చందేశ్వరలింగానికి ప్రాణమయ్యా /1824

## పురం నాగణ్ణ

జిపించే మనస్సుకు మట్టి చూపావు
దర్శించే కళ్ళకు స్త్రీని చూపావు
పూజించే చేతికి బంగారం చూపావు
ఇలా త్రివిధాలను చూపించి
మరుపునుంచావయ్యా
అమరగుండం మల్లికార్జునయ్యా
నీవు చేసిన విన్నాణానికి నేను నివ్వెరపోయాను /1825

## ప్రసాది భోగణ్ణ

తత్త్వాలవలన గురిని చూడగల్గానంటే
మర్కట దర్పణంలాగే, నాతాడినట్టే కాని
వేరొక గుణం ఉండదు.
కొండ గుహల్లో పిలుపు ప్రతిధ్వనించినట్లు
విశ్వాసమెంతో అంతే
చెన్నబసవన్నప్రియ భోగమల్లికార్జునలింగడు అలా వుంటాడు. /1826

1827
భక్తి అన్నది వేళ్ళు, విరక్తియన్నది చెట్టు, ఫలమనేది జ్ఞానం
పక్వానికి వచ్చిందన్నప్పుడే అవధిజ్ఞానం
తొడిమ వదిలినప్పుడే పరమజ్ఞానం
రుచి చూసినప్పుడే అంతరీయజ్ఞానం
సుఖతన్మయుడైనప్పుడే దివ్యజ్ఞానం
దివ్యతేజస్సు తగ్గినప్పుడే పరిపూర్ణ జ్ఞానం
అది మహాకాయమనటానికి ఆస్పదం లేదు
చన్నబసవన్నప్రియ భోగ మల్లికార్జునలింగం

అప్రమాణమైన కారణంగా.

1828
లోహపు పిండమైనా
ఖడ్గంకాక ముందే నరకగలదా?
పూలమొక్కెతే పూవ్వు వాసనతో
వికసించే ముందే ఆ మొక్క ఆకుకు సువాసన వుంటుందా?
ఇలాగే ద్వైతాద్వైత భేదాల ఉభయస్థల వివరముంటుంది
చన్నబసవన్నప్రియ భోగ మల్లికార్జునలింగంలో

1829
గాలి వీవనప్పటి మహార్ణవంలాగా
నదం చూసిన తన్మయత్వంలాగా
శూన్యం లేశమాత్రం లేని నిశ్చయంలాగా
వస్తువులో లేపమైన సుచిత్తుని అంగం
చన్నబసవన్నప్రియ భోగ మల్లికార్జునలింగం కూడే కూటమి.

## ప్రసాది లెంక బంకన్న

1830
ప్రసాదమే అంగమయన వాని ఆస్తిత్వం ఎలాంటిదంటే
ఎండని కుండ పగిలి ముక్కలైనట్టు
మరీచికా జలాన్ని నింపి పోసిన అంగంలాగుండాలి
మంట మధ్యలో కరిగే కర్పూరపు కొండలాగుండాలి
మహాప్రసాదాన్ని గైకొనేటప్పుడు మళ్లీ బదులు ఇచ్చుకోకూడదు
ఆడంబరం లేకుండా దహన చండికేశ్వరలింగంలో
కూడి వుండాలి

## బహురూపి చౌడయ్య

1831
పగలురాత్రులనేవి ప్రమిదయై
సంవత్సరాలు వత్తియై
జీవజాతి వెలుగును వెలుగుతో గ్రహిమచాలి
వెలుగున్నచోట ఆతడు నడిపించినట్టు నడవాలి
వెలుగున్నచోట ఆతడు పలికినట్టు పలకాలి
చమురనే జవ్వనం తరగక ముందు
వెలుగు చీకటిగాక ముందు
రేక్కణ్ణప్రియ నాగినాథా, వెలుగును, వెలుగుతో గ్రహించాలి.

1832
ఆడాను ఐదుగురితో కలిసి
చేసాను శివుని సంగం
చూసాను నేను వీవన్న భేదం చూసి

చేరాను చెడులేని గుంపులో
ఆట ముగిసింది, చూపు చూసింది
రేకణ్ణ ప్రియ నాగినాథా.

నోటిలోనున్న రుచిని ఊమ్మివేసి మింగనౌనా?
కంఠోనున్న రూపాన్ని ఎడంచేసి చూడగలమా?
చేతిలోని వస్తువును వదిలి పట్టుకోగలమా?
తనలోని ఘనాన్ని భిన్నంగా పెట్టి చూస్తారా?
రేకణ్ణ ప్రియ నాగినాథా
బసవుని వల్ల బ్రతికాయి ఈ లోకాలన్ని - బహూరూపి చౌడయ్య/1841

## బళ్ళేశ మల్లయ్య

1844
అపార మహిమాన్వితుడంటుంది మీ ఢంకా
కోరుకున్నదిచ్చేవాడంటుంది మీ తప్పెట
జగవందిత లోకనాయకుడంటుంది మీ శంఖం
పరదైవం లేదంటుంది మీ ఢమరుకం
శివుడు వేధించడనేవారి నోటిని త్రిశూలంతో పొడుస్తానని
బళ్ళేశ్వరలింగని చాటింపు ముల్లోకాలలోనిదయ్యా

1845
ఏ ప్రాణికి నొప్పి కలిగించొద్దు
పరస్త్రీల సంగం వద్దు
పరధనానికి ఆశపడవద్దు
పరదైవానికి నమస్కరించవద్దు
ఈ చతుర్విధాలు తహతహగా చేస్తున్నప్పుడు
పరులు చూస్తారు, చూడలేదని అనుకోవద్దు
బళ్ళేశ్వరలింగుని కెవరు చాటు చెయ్యకూడదు గనుక
అఘోర నరకంలోకి నెట్టుతాడు.

## బాచికాయకం బసవన్న

కులగోత్రాజాతి సూతకాల చేత
చెడినవారు కోటానుకోటి
జనన సూతకంచేత చెడినవారు అనంతకోటి
మాటల సూతకంచేత మోసపోయినవారు
మను మునిస్తోమ అగణిత కోటి
ఆత్మ సూతకంచేత అహంకరించి చెడినవారు
హరిహర బ్రహ్మాదులందరూ
యదృష్టం తన్నష్టం అన్నది గ్రహించక
పదునాలుగు లోకాలు పురాకృత కర్మ మూలంగా
మళ్ళీ మళ్ళీ పుడుతూనే ఉన్నారయ్యా
ఇలా సూతకపు ప్రపంచాన్ని వదలలేని పాషండులైన కుమతులకు
పరబ్రహ్మం ప్రాప్తిస్తుందా అయ్యా?
ఈ కారణంచేత నామరూప క్రియలకు దొరికేవాడు కాదయ్యా

అగమ్య అప్రమాణ అగోచరమయ్యా
బసవప్రియ విశ్వకర్మటానికి కాళికావిమల
రాజేశ్వరలింగం కాక మిగిలినవారికి లేదంటాను. -బాచికాయకం బసవన్న/1846

1847
భూమిచాటున స్వర్ణంలాగా
చిప్పచాటున ముత్యంలాగా
నీటిచాటున అగ్నిలాగా
అద్దంలో దాగిన మహా ప్రకాశంలాగున్న
ఘనలింగాన్ని గ్రహించు
రుద్ర విష్ణు బ్రహ్మాదులు
తమ ఆత్మ జ్ఞానం (నిశ్చింత) అనే నిజాన్ని పోగొట్టుకున్నారు
ఇష్టప్రాణభావ సంబంధులైన
సద్భావాచారం కూడిన శరణునికి కాక
మిగిలిన దురాచారులకు సాధ్యంకాదు
బసవప్రియ విశ్వకర్మటానికి కాళికావిమల రాజేశ్వరలింగం

1848
వజ్రంతో చేసిన కుండను సూది గుచ్చగలుగుతుందా?
భద్రగజం మేకమందచేత గర్జించుకొబడుతుందా?
నిర్ధరభటుడు గజదొంగచేత అదిలించబడతాడా?
ఇవన్నీ ఇర్ధారంగా తెల్సుకున్నప్పుడు సకల విషయ, రోగ, రుచుల్లో
మిగిలిన తాపత్రయాలకు లింగాంగి శరీరాన్నిచ్చుకుంటాడా?
ఇవన్నీ చూచి మోచేతి కంకణానికి అద్దమెందుకు?
తాను చూచి తెల్సుకున్నాక ఇంకెవరో చెప్పటమెందుకు?
ఇది గ్రహించి బసవన్నప్రియ విశ్వకర్మటానికి
కాళికావిమల రాజేశ్వరలింగం జన్మలేనివాడయ్యాడు.

## బాలబొమ్మన్న

1849
పాము బిలంలో కర్ర ఉంచినంతనే
కర్ర వెంటే పాముపైకి వచ్చినట్లు పరవస్తువు
ఇది నెలిసిన వెంటనే నిజవస్తువు యొక్క గుణమొహంలో అచ్చొత్తినట్లు
రెండు మాసిపోవాలి, వీరశూర రామేశ్వర లింగంలో.

## బాల సంగన్న

1850
బంగారానికి బహిరంతరము లుంటాయా?
కర్పూరం, చందనం, అగరు, బంతి, చామంతి
ముల్ల, మల్లే, మందారం, మరువం, దవనం
పచ్చ, సంపెంగ, మొగలి మొదలైన
సకల పత్ర పుష్పాలన్నింటికి బహిరంతరము లుంటాయా?

తమలో అందం ఉన్నంతవరకూ సర్వాంగములలో
సుగంధం పరిపూర్ణంగా ఉన్నట్లే
కమఠేశ్వరలింగంలో ఉభయ సూతకములు
మాసినట్లుంటుంది శరణుని ఉనికి.

## బాహూరు బొమ్మన్న

1852
కాగిన లోహంపై నీరు చల్లితే
నీటిని త్రాగింది వేడియా? (లోహమా?) ఇనుమా?
గ్రహించుటే అంగలింగ సంబంధం
పాలు పొంగినప్పుడు గమనించి నీరు చల్లితే
ఆ నీటిని త్రాగింది పాలా? పాత్రా?
ఇది గ్రహిమచుటే
క్రీయాజ్ఞానం ఆత్మ లింగ సంబంధం
ఇట్లే ఉభయముల లోతు నెరిగినప్పుడు
క్రీయకు వర్తనం ఎరుకకు సంగము
ఈ గుణం సంగన బసవని క్రీడ
బ్రహ్మేశ్వర లింగం లోతు తెరిగినవారి వినోదం.

1854
కృషితో రెపటి ఫలాన్ని పొందునట్లు
కత్తి సాముతో రాగల శతృ బలాన్ని గెలుచునట్లు
సత్క్రియామార్మంలోని మర్మధర్మాలు గ్రహించి
ఎదురయ్యే అసుర కర్మాల తమో బంధాల నీది
గెలవాలంటే ఇంతకు మించిన మార్గంలేదు
ఇది వస్తుపూజారి విశ్వాసం - సంగన బసవని సంబంధం
బ్రహ్మేశ్వర లింగాన్ని తెలుసుకోవడానికి నమ్మకమైనదారి.

1859
నోరు మూసి ముక్కుతో తినవచ్చా?
ముక్కు మూసి నోటితో వాసన చూడవచ్చా?
కళ్ళు మూసి చెవితో చూడవచ్చా?
చెవి మూసి కళ్ళతో వినవచ్చా?
ఇలా వీటికి ఆత్మ ఒక్కటే అని అంటే
తమతమ స్వస్థానాలలో కాక నిదర్శనాలు వెదుకరాదు
ఏ స్థలాన్ని నమ్మినా, ఆ స్థలంపై విశ్వాసం ఉండాలి
ఇది సంగన బసవని భక్తి
బ్రహ్మేశ్వర లింగము నెరుగుటకు ఏర్పడిన మార్గం.

## బిబ్బి బాచయ్య

1866
గుడ్డివాడు అద్దాన్ని పట్టుకొని వున్నా ఏమిలాభం

బధిరునికి గాంధర్వమున్నా స్వర సంచయం తెలియునా?
అజ్ఞానికి దేహావసర పూజలేకాక
ఏణాంకధర సోమేశ్వరలింగం గురించిన
జ్ఞానం సన్నద్ధమై ఉండాలి.

1868
తిలలో దాగిన తైలమును దంచి తీసినట్లు
చందనం మరుగునున్న గంధాన్ని అరగదీసి శ్వాసించినట్లు
సారంగ వాద్యనాదాన్ని తెంపి గ్రహించినట్లు
ఇష్ట జ్ఞానమును తెలిసికొనుటకు ఇదే దృష్టాంతము
ఏణాంకధర సోమేశ్వరలింగంలో ప్రాణలింగి స్థలమిది.

1871
నీరూ మన్నులా, వేరు సారంలా, గంధము చెట్టులా
ఒకటి నొకటి వదలి ఉండలేనట్లు
అంగ లింగ ప్రాణయోగ సంబంధంలో ఎడము లేదు
ఏణాంకధర సోమేశ్వరలింగానికి.

1876
రుచిలేని పండు, వాసనలేని పూవు
సారములేని ద్రవం, అవి ఎవరికి యోగ్యం?
అజ్ఞాని ఇచ్ఛానుసారపు వట్టి డాంభిక పూజ
చేరేనేలేదు, ఏణాంకధర సోమేశ్వరలింగందరికి

## బొక్కసం చిక్కన్న

1878
గాంధర్వానికి రాగాల పేర్లు పెట్టినట్లు
స్వర మొకటయినా, సంచార సంగతి గతి వర్ణములు వేరయినట్లు
ఆవులవన్నెలు వేరయినా పాలవన్నె ఒకటయినట్లు
కాయకాలు ఎన్నయినా
చేసే చేత, శరణులతో నడత
లింగమును కూడే కూటం ఒక్కటయి ఉండాలి
బసవన్నప్రియ నాగరేశ్వర లింగము నెరుగుటకై

1879
చలి ఉన్నంతవరకు వెచ్చ చేసికోవలి
వేడిమి ఉన్నంతవరకు చల్లదనము సమకూర్చుకోవాలి
ప్రొద్దున్నే మేల్కొని, రాత్రి పడుకోనే వరకు
అద్వైతం అనేది అసత్యం చూడుమా
ఇది కారణం, క్రియ మరువలేదు
ఎఱుక శూన్యమని విడువలేదు
అది శిలలో దాగిన అగ్ని, నువ్వుల్లోని నూనె

www.lingayatreligion.com

వాని పొందికలో కులమును చూడాలి
బసవన్నప్రియ నాగరేశ్వర లింగము నెఱుగుటకై

## భోగన్న

1880
అయ్యా మీ శరణుల ఉనికి
వెలగుతున్న దివిటీలా ఉన్నదయ్యా
మీ శరణుల చిన్నె
పవనుడు మోసే పరమళంలా ఉన్నదయ్యా
అగ్ని అనే గద్దెపై
కర్పూరమనే రాజును కూర్చోబెట్టగా
రాజు గద్దెను మింగెనా?
గద్దె రాజును మింగెనా? అనే న్యాయంలో
కన్నుల గద్దెమీద
సద్గురు లింగమనే రాజును కూర్చోబెట్టగా
ఆ లింగము కన్నులను మింగెనా?
కన్నులు లింగమును మింగెనా?
ఈ ఉభయమును మ్రింగిన వయ్యారపు విలాసం
నిజగురు భోగేశ్వర! మీ శరణులలోనే కాననగును.

1881
రెక్కలు విరిగిన పక్షిలా
అవాలు తిన్న ఎద్దులా
అద్దాన్ని చూచి మైమరచిన జింకలా
తుమ్మెదలకు విషమైన సంపంగి పూవులా
నా తను మన కులములకు
నీ జ్ఞాపకమను జ్వాల తాకి
చావకుండానే చచ్చితినయ్యా
పచ్చగట్టి మోపులో కట్టిన నిప్పులా
నిజగురు భోగేశ్వరా! మీ సంగసుఖ మదేలా?

## మడివాళ మాచిదేవుడు

1889
తింటే భూత మంటారు
తినకుంటే చకోరి అంటారు
ఊళ్ళో ఉంటే సంసారి అంటారు
అడవిలో ఉంటే మర్కట మంటారు
మాట్లాడితే వదరుబోతు అంటారు
మాట్లాడకపోతే నంగనాచి అంటారు
నిద్రపోకుంటే చోరుడంటారు
నిద్రపోతే జడదేహి అంటారు
ఇట్లు వసుధలో ఈ ఎనిమిది విధాలను

www.lingayatreligion.com

పోగొట్టుకోవటం మన వశం కాదు, చూడరా! కలిదేవర దేవా!

1893
పృథ్వి పైనుండు శిలను తెచ్చి ప్రతిమలు చేసే
శిల్పకారుడట గురువైనాడు, రాయి శిష్యుడైనాడు
ముందువెనుక లెరుగని గురువు
తొలుత ప్రశ్నించని, ఉపదేశమును గ్రహించని శిష్యుడు
ఈ రెండూ, శిల్పిచేతి రాళ్ళ బొమ్మలాగున కనుమా
కలిదేవయ్యా!

1895
వచన రచనలను చెప్పే పగటి వేషగాళ్ళంతా
భక్తులవుతారా అయ్యా?
వచనం తనలా ఉండదు, తాను వచనంలా ఉండడు
అదెట్లంటే
తను మన ధనములనన్నీ వెనుక ఉంచుకొని
మాటల గడ్డివామిని ముందుంచుకొని
యజమానిని చూచి కుక్క తోక నాడించినట్లుగా
అయినదన్నాడు కలిదేవుని దేవయ్య!

వేదం, విప్రుల బోధ
శాస్త్రం, సంతలో సందడి
పురాణం, తుంటరుల గోష్ఠి
ఆగమం, అనృతపు మాట
తర్క వ్యాకరణం, కవిత్వ ప్రౌఢి
ఇలా వీరి అంగము మీద లింగములేని భాష
ఈ కారణంగా
తన్ను తానెరిగిన అనుభావికన్నా మిన్న లేదన్నాడు
కలిదేవుడు /1896

1898
సింహం ముందు జింక చిందులా?
ప్రళయాగ్నిముందు మిణుగురుల విలాసమా?
సూర్యుని ముందు కీటకాల గంతులా?
మీ ముందు మా ఆటలా? కలిదేవర దేవా?

1899
స్వయంభూలింగానికి ప్రతిష్ఠిత శిల్పాలకు
కట్టిన లింగం క్రింద వాలేట్లు సాగిలపడే
పైన పటారం లోన లొటారుల నేమందునయ్యా? కలిదేవర దేవా!

1900
కాంతకై చస్తే చావు పుట్టుకలు
కనకానకై చస్తే చావు పుట్టుకలు

www.lingayatreligion.com

మట్టికై చస్తే చావు పుట్టుకలు
పరధనం పరకాంతలకై చస్తే చావు పుట్టుకలు
శివభక్తుడై ఏకలింగ నిష్ఠా సంపన్నుడై
శివాచారమునకై చస్తే ముక్తి అని చెప్పెను కలిదేవయ్య.

## మడివాళ మాచిదేవుని సమయాచారపు మల్లికార్జునుడు

కరస్థలంలోని లింగాన్ని వదలి
ధరలోని ప్రతిమలకు ఒరిగే
నరకపు కుక్కల నేమందునయ్యా
పరమ పంచాక్షరమూర్తి శాంత మల్లికార్జునా./ 1901

1902
సతిని చూచి సంతోషించి
సుతులను చూచి సమ్మోదించి
అతిబుద్ధితో మైమరచి వాలి
సతీసుతులను సమసారంలో మతిచెడి
ఉన్మాదులైన వారిని ఏమందును
నా పరమ పంచాక్షరమూర్తి శాంత మల్లికార్జునా!

## మధువయ్య

1903
ఆహారం ఆకలిగొని తన్ను తాను తిన్నదెవరూ ఎరుగరు
నీళ్ళు దప్పికగొని నేలను త్రావుట నేవరూ ఎరుగరు
దేవుడు రూపం దాల్చి అందరిలో గతిచెడుట నెవరూ ఎరుగరు
విపరీతపు చిన్నె అయింది
అర్కేశ్వరలింగని లక్ష్యంలోనికి వచ్చిన కారణంగా!

1904
తెరచాప స్థంభంపై కాకిలా
జీవి ఎంత ఆరాటపడినా
ఆశయను వలకు చిక్కిన వారెవరైనా
నిశ్చయము నేఱుగ గలరా?
కూటికోసం కోటి వేషాలు వేసే
చిత్త శుద్ధాత్మలేని వారిని ఒప్పదు అర్కేశ్వరలింగము

1905
తనవు నిర్వాణం -మనస్సు సంసారం
మాట బ్రహ్మం -నీతి అధమం
ఇదెట్టి జ్ఞానం?
హంతకుని చేతి కత్తిలా
ఇది తగినది కాదు, అర్కేశ్వర లింగము నెరుగుటకు

1906
లింగము నెఱిగి అంగము లయం కావాలి,

మొలకెత్తి బీజం నష్టమైనట్లు
స్వయంభువే వెలసి ప్రతిష్ఠ అక్కరలేనట్లు
అర్కేశ్వరలింగము నెరిగిన గురిపై వలపు.

## మనసంద మారితందె (తండ్రి)

1907
ఇష్టలింగం ప్రాణలింగములని
వేరొక కట్టడిని చేయవచ్చునా?
చెట్టు విత్తులో దాగి
విత్తు చెట్టును మ్రింగిన రీతిగా
ఇష్ట ప్రాణములు కలసిపోయి ఉండాలి
చిప్పలోపడ్డ చినుకు ముత్యమైనట్టు, ఉభయముల లక్ష్యం తానే
మనసన్నది మారేశ్వరా!

1908
రాయి ఒరపిడితో రత్నమైనట్లు
నీరు సారము చిక్కనై లవణమైనట్లు
వాన గాలితో చేరి బలమైనట్లు
పూర్వత తొలగి పునర్జాతుడైన పిదప
నావాళ్ళంటూ కలిసిపోతే
ఆ పద్ధతి అచారానికీ దూరంగా ఉంది
మతాపిత సహొదర బంధువులని
మనసు కలిపి కలసినప్పుడు
ఆచారానికి భంగం, విచారానికి దూరం
పరమార్థానికి చెల్లదు
వీటినన్నీ కడగికొని నిలిచినప్పుడు
మనసన్నది మారేశ్వరా!

1909
దేహమున్నమత వరకు శివభక్తునకు కాయకమే కైలాసం
కాయకము లేని వాని జ్ఞానం వ్యర్థం
పూట కూలీలా కుండ గంజిని ఆశించవద్దు
ఇస్తారని ఒకరింటికి మాటిమాటికీ పోవద్దు
ఇట్టి వీరి అడుగులను చూచటకు ముందే అణిగితివికదా,
మనసన్నది మారేశ్వరా!

1910
కీర్తి కోసం పూజ, అది ఐశ్వర్యాన్ని కరిగించడం మొదలైంది
వైరాగ్యపు విరక్తి మూడింటికి తావిచ్చింది
వాగద్వైతాల ఈర్ష్యాపరుల
గెలుపోటములకు రాతిగుండెగా మారింది
ఇవన్నీ తెలిసి కలదు లేదు అనుటలోనే

మనసన్నది మారేశ్వరా!

## మనుముని గుమ్మటదేవుడు

1920
అమృతం గుటకేయక మరచి
అంబలి కాశపడువానిలా
శంబరవైరి తనలో ఉండి
కుజాతీమయుని వెంట పోవువానికి
గుమ్మటనాథుని అగమ్యేశ్వర లింగం లేదంటిని

1921
ఉత్పత్తి గురువులో, స్థితి లింగంలో
లయం జంగమంలో
మూటిని తెలిసి మీరిన ఘనకూటం వస్తువులో
ఇది చేరువైనది గూటిలోని దానినెరిగి కలుసుకో
గుమ్మటనాథుని అగమ్యేశ్వర లింగమును.

1922
కాయ సూతకం మాసి జీవుని భవము తొలగి
జ్ఞాన గురువు ఇచ్చిన భావ లింగం ఉండగా
మరి దేనినో చూచుటెందుకు?
పతి ఉన్న సతి దరికి మరొకడు వస్తే బాగుంటుందా?
దానివలే మీకయినది
లింగం ఉన్నట్లు జీవుల అంగమును చూచి
బ్రతికితమను భడవల కెందుకు?
గుడి గుమ్మటనాథుని అగమ్యేశ్వర లింగం
వారి నెఱిగినవాడు కనుక, ఒల్లడు

1925
దారి చడూపిన వారందరూ
భయానికి నిర్భయలు కాగలరా?
వేదశాస్త్ర పురాణాగమములను చెప్పు వారందరూ
శోధించి గలరా నిజతత్త్వమును?
పిరికివాని శృంగారం, సూర్యుని తీక్షణత అందం
తెలియని వాని సంగం
ఈ రీతి వీరి సందేహం తీర్చు
గుడి గుమ్మటనాథుని యజమాని అగమ్యేశ్వర లింగంలో
ఎడబాయక జతగూడుము.

## మరుళ శంకరదేవుడు

1926
సంసార సాగరాన్ని దాటేటప్పుడు

ఎరుకనే తెప్పను తెచ్చి
జ్ఞానమనే సరంగు తెప్పలో కూర్చోని
సుజ్ఞానమనే గట్టి గెడగకొయ్యను పట్టి
నేనీ వాగును చూచి సరంగు నడిగితే
నేను దాటిస్తానన్నాడు
నేను నిన్ను నమ్మి తెప్పనెకా సరంగన్నా అని
నేను తెప్పెక్కి కూర్చోని వాగులోకి పోబోతే
కామమనే పెద్ద మొద్దు అడ్డుపడింది
క్రోధమనే సుడిగుండంలో
అహంకారమనే తిమింగలం వచ్చి నిలిచింది
మాయ అనే మొసలి నోరు తెరుచుకొని వుంది
మొహమనే గడుసు అలలు లేచి పడుతున్నాయి
లోభమనే చీకటి సంద్రంలోనికి లొక్కొంటోంది
మరపు అనే గర్జన తోస్తూ వున్నది
మత్సరమనే సుడిగాలి తలక్రిందులు చేస్తోంది
వీటన్నిటినీ పరిహరించి
నన్ను నదిని దాటించాడు సరంగు
ఈ నదిని దాటించిన సరంగు కూలకై నన్నడగ్గా
కూలి ఇవ్వడానికేమీ లేదంటే
చేతులు కట్టి నన్ను లాకెళ్ళాడయ్యా
అరువిచ్చిన కూలికి తన పశువుల్ని కాయించాడయ్యా
తెలియక తెప్పను ప్రవాహం దాటించిన కూలికి
పశువుల కాచాను కనుమా!
శుద్ధ సిద్ధ ప్రసన్న ప్రభూ
శాంత చెన్న మల్లికార్జున దేవయ్యా
మీ దయ, మీ దయ, మీ దయ!

1927
సామాన్యరాలికి రంభత్వం ఉంటుందా?
సంభ్రమం అణిగినపుడు నవరసాంగముల కళ ఉంటుందా?
భక్తునికి సమయమను సంభ్రమం ఉంటుందా?
పరుసవేది దిశనుండి పాషాణత్వం మూసినట్లు నీవు వచ్చావు కదా!
శుద్ధ సిద్ధ ప్రసన్న ప్రభువా!
శాంత చెన్న మల్లికార్జున దేవయ్యా
ప్రభుదేవుని కారుణ్యంతో బ్రతికితిని.

## మల్లికార్జున పండితారాధ్యుడు

1928
ధనం, యవ్వనం ఉన్నప్పుడు శివ! శరణం అనని
మానవా! తలచుకో, నీవు చెటిపోకముందే!
ధనం నిలవదు, యౌవనం నిలువదు, నీ ప్రాణం నిలువదు
దీనిని తెలిసికొని శ్రీ మల్లికార్జునుని తలచుకో

నీవు చెడకముందే.

# మళుబావి సోమన్న

1929
లేనిసిరి, అయువులేని బ్రతుకు
సుఖంలేని సంసారం
అల్లాడించే శరీర సంగం
అలసట తెచ్చే జీవ భావం
వీటి కలవరం మోసిపోనిదే
మళుబావి సోముని తెలిసికొనలేము.

1930
నడవడి, నుడి సిద్ధాంతమైతే కుల, వెలి, సూతకములు లేవు
నుడి శ్రేష్ఠము, నడవడి హీనం ఐనప్పుడు
అదే విడుదలలేని అంత్యజత్వం
దొంగతనం, వ్యభిచారంతో దారి తెలియకుండా
చెడు నడవడితో మరల కులజులమని బుకాయించే వారున్నారా?
అచారమే కులం, అనాచారమే అంత్యజత్వం
ఇట్లే ఉభయములను తెలిసి గ్రహించాలి
చేతి ఉలి, కత్తి పాదగూటానికి క్రిందవ్వకు!
తెలుసుకో నిజాత్మారామ రాముని!

# మాదార చెన్నయ్య

వేద శాస్త్రములకు బ్రాహ్మణుడై
వీరవితరణకు క్షత్రియుడై
సర్వము నెంచి చూచుటలో
వైశ్యుడై వ్యాపారానికి లోబడి
కృషి చేయుటకు శూద్రుడై
ఇట్లే జాతి గోత్రములకు లోనైన నీచ, శ్రేష్ఠములను
రెండు కులములుకాక
అంత్యజులు పదునేనిమిది జాతులన్న కులాలు లేవు
బ్రహ్మను తెలిసినచో బ్రాహ్మణుడు
సర్వజీవహిత కర్మలకు లోబడినప్పుడు చర్మకారుడు
ఈ ఉభయమును తెలిసి మరచిపోలేదు
ఉలి, కత్తి, పాదగూటమునకన్నా క్రిందకావద్దు
నిజాత్మారామ రాముని తెలుసుకో! - మాదార చెన్నయ/1931

శుక్లం, శోణితం, మజ్జ, మాంసం, ఆకలి, దప్పిక
వ్యసన విషయాదులు ఒకటే భేదం
చేయు కృషి వ్యవసాయం, ఎన్నోకానీ
కానవచ్చే చూపులకు, జ్ఞానాత్మ యొకటే తేడా
ఏ కులమైనా తెలిసినచో పరతత్వ భావి
మరచినచో మలమాయా సంబంధి
ఇట్లే ఉభయముల తెలిసి మరువలేదు

www.lingayatreligion.com

ఉలి, కత్తి, పాదగొటాలకు క్రింగుగావద్దు
నిజాత్మారామ, రాముని తెలుసుకో! -మాదార చెన్నయ్య/1932

# మాదార (మాదిగ) ధూళయ్య

1936
తిలల్లోని తైలం, ఫలంలోని రసం
హేమంలోపలి వర్ణం, మాంసంలోని క్షీరం
చెరుకుగడలోని సారం, రుచి
లోపలిది వెలుపలకు రానిదే కుల సూతకం విడువదు
ఇష్టలింగంలో కనిపించు విశ్వాసం దృష్టము కానిదే
శిల యొక్క కుల సూతకం విడువదు
విడిచేదాక జ్ఞాన శూన్యత లేదు, కామ ధూమ ధూళేశ్వరా?

1937
ఎండమావుల నీరు త్రాగిన వారున్నారా?
హరివుల్లును బట్టి అలుగు సంధించిన వారున్నారా?
పడగళ్ళకు సూత్రము కూర్చిన వారున్నారా?
బయలులో దాగిన బ్రహ్మ
శిలలోపల ఆడే తీరు తెలియని సూతుకులకు
మహా ఘనానికి దారి ఎందుకు? కామ ధూమ ధూళేశ్వరా!

సత్య శుద్ధ కాయకమును చేసి తెచ్చి
వంచన లేక ప్రపంచమును మరచి
నిత్యజంగమ దాసోహమును చేయు
సద్భక్తుని హృదయంలో అచ్చొత్తినట్లున్నాడు
కామ ధూమ ధూళేశ్వరుడు! - మాదార ధూళయ్య/1938

# మారేశ్వరొడెయడు

1940
వడ్డిస్తే తినదు, వెంటనే మాట్లాడదు
చూడదు, పలుకదు, వేడదు, పీడించదు
ఎండినపేడను చేతికందించి
చెప్పకే పోయితివే మారేశ్వరా!

# మెరె మిండయ్య

1941
అంగంలో ఉండి చేతిలోకి వచ్చావు
చేతిలోంచి మనసుకెందుకు రావయ్యా?
నేను పాడితే, నీవు విని, నోరు చెవి నొవ్వవా అయ్యా?
నీవు చచ్చే దినం లేదు, నేను మిగిలే దినం లేదు
నీ అంగం అణగదు, నా మనసు ఉడుగదు
క్రియ అనే కొలిమిలో చిక్కి
మేలెరుగక మిడుకున్నాను
ఐఘటానికి తావు చెప్పుమా! ఐఘటదూర రామేశ్వర లింగమా!

1947

బంగారం విశిష్టం, మన్ను అధమం అన్నప్పుడు
అది నిలిచి కరగుటకు
మట్టి బాన ఇల్లయినది
ఇష్టమెరిగిన వస్తువును నమ్మడానికిదే నిదర్శనం
ఐఘటదూర రామేశ్వర లింగము నెరుగుటకు

1949
తనవారన్యులు కారు
కాంతా కనకం మట్టి, పట్టిపోరడం వల్ల
ఆ మూడింటినీ వదలితే అన్యులు తన వారవుతారు
తెలిసిన వానికీ సరి, జగత్కాయుడైన వానికీ సరి
ఆశ ఒకటే తేడా, ఉభయానికి వెలిగా ఉండు
ఐఘటదూర రామేశ్వర లింగము నెరుగుటకు

1955
ఫలం రసమును నింపుకొని ఉన్నట్టు
నేల నిధానమును నిల్పుకొని ఉన్నట్టు
తల్లి గర్భమలో శిశువును పోషించుటలో ఒరిమితో వున్నట్లు
ఉంటివికదా నీవు గురై
తెలియదగు ఆత్మను దాచుకొని ఉంటివికదా జ్ఞాన సంపాదనకు
గురుతైన మూర్తిలో అంగమును మరచి, వస్తువును మరువకుండా వుండు
ఐఘటదూర రామేశ్వర లింగము నెరుగుటకు

# మేదర కేతయ్య

1961
భక్తుడికి సుఖమా ఒకటే దు:ఖమా ఒకటే!
మంట పంటా ఉభయమూ ఒకటే
అట్లవకుంటే భక్తునికే హాని
జంగమమని ప్రమాణీకరించి
తన కళ్ళముందే ఎవరెవరినో భజించటానికి
తన అంగము వినియోగిస్తే
తీర్థప్రసాదాలకు అతడేవుడో కడుదూరమా గవరేశ్వరా.

1962
పెట్టుబడి లేక లాభ ముంటుందా?
నిరీక్షణ లేక పరీక్ష వుంటుందా?
గురువు లేక లింగముంటుందా?
ఇలాంటి వేషభాషలకు రోసిపోయాను కనుమా గవరేశ్వరా.

# మైదున (మరిది) రామయ్య

1963
మంచురాళ్ళు నీళ్ళలో కలిపిన రీతి
ఉప్పురాయి ఉదకంలో వేసిన రీతి
కర్పూరం ప్రమిదలోని జ్యోతి వెలుగులో కలిపిన రీతి
మహాలింగ చెన్న రామేశ్వర లింగంలో కలిపి
రెండు మాసి ఒదిగితే నిజలింగైక్యుడు

1964
ఇసుకలో రసముందా? నీడకు అడ్డుందా?
రణంలో తపముందా?
స్నేహం చెడిన పిదప మోహము నరయవచ్చునా?
మహాలింగ చెన్నరామేశ్వరా
మనసు విరిగిన పిదప కళ్ళకు విషమయ్యా

1965
శివ శరణుల రాకను గని
తలవమచి చేతులు మోడ్చి వినయం చూపాలి
శరణమన నొల్లదీ మనస్సు
ఆ క్షణంలో సత్ఫలలాభాల భక్తి నెరుగదు కనుక
శరణ మన నొల్లదీ మనస్సు
పాలకులని నమ్మి నమ్మి కున్నందున
మహాలింగ చెన్నరామేశ్వరుడు నావైపు చూచి నవ్వుతున్నాడు.

## మోళిగె మారయ్య

1971
తెలివి తెలియవచ్చే వరకు అర్చన కావాలి
పుణ్యము నెరెగే వరకు పూజలు కావాలి
తానేమిటో తెలిసే వరకూ అన్ని నియమాలు పాటించాలి
కాలం, కర్మం, జ్ఞానం, భావం తానున్నంత వరకూ భజించాలి
తన్ను మరచి వస్తువుకై నిలిచి మళ్ళీ
బత్తల పోయేవాడికి ఎక్కడా భయంలేదు
ని:కళంక మల్లికార్జున

రాతిలో మట్టిలో చెట్టులో దేవుళ్ళున్నారని
ఎక్కెడెక్కడో యాతన పడే అన్నలారా వినండహో
అవన్ని అక్కక్కడ వుంచిన ఘనతకు గురుతేకాని
ఆతడు మాటల కతీతుడయ్యా
మనసెక్కడ వుంటుందో అక్కడే ఆతని వునికి
ని:కళంఖ మల్లికార్జునా/1981

1983
చేతుల్తో లింగపూజ చేసూ
మనసులో సంసార గుంజాటనపడ్తూ
ఇదెక్కడి లింగపూజ
ఇదెక్కడి జంగమపూజ
ఇలాంటి సిగ్గులేని ముక్కు తెగినవారిని చూపవద్దురా
ని:కళంక మల్లికార్జున

## రాయసం మంచన్న

2022
కత్తి మొననే గట్టిగా పట్ట గలిగినపుడు

www.lingayatreligion.com

కత్తి ఏమి చేయ గలుగుతుంది
పాము నోరు తెరువకముందే దాని తలను పిడికిట బట్టితే
విషమేమి చెయగలుగుతుంది
మనసులో వికారాలు తలెత్తక మునుసే,
మనసులో మహము నిలుపగలిగితే
ఇంద్రియాలేమీ చేయలేవు జాంబేశ్వరా!

2023
వ్రాసి మళ్లీ తుడిపితే ఆ వ్రాత శుద్ధం కాదంటాను
ఎరుక గల్గి మళ్లీ మరచిపోతే అది ఎరుకకు భంగమంటాను
చచ్చిన పిదప సముద్రమూ ఒకటే, గుక్కెడు నీరు ఒకటే జాంబేశ్వరా

2024
మరాళం పాలునీరు సంగమంలో
నీరువదలి పాలనే గ్రోలే భేదం చూడుమా
నూనె నీటితో కూడినప్పుడు అది తనవల్లనే వ్యాప్తమై
అది చక్కగా మండే విధం చూడుమా
మంటిలోంచి వచ్చిన బంగారం మట్టిని తప్పించుకొని
వెలపెరిగిన భేదం చూడుమా
తనలో తానుండి తనను తెలుసుకోక
రోదించే విన్నాణము కనుమా!
బాగా శ్రమించే అన్నలందరూ పసిడి, కాంత, మట్టి వీటి వలలో చిక్కి
నీధులున్న అన్నల వాకిళ్ళలో నిలిచి
రంగు మాసిన వారిని చూచి
నవ్వుకొంటున్నాడు జాంబేశ్వరా.

## లద్దె సోమయ్య

ఏ కాయకమైనా నీవే చేసి
గురులింగ జంగముల ముందుంచి
సమర్పించి దయతో మిగిల్చింది స్వీకరించి,
తెగులు వస్తే పొగులు వేడి చేస్తే రగులు
జీవంపోతే చావు, దీనికంతా దేవుడి దాక్షిణ్యమెందుకు
బాపురే లద్దె సోమేశ్వరా/2025

## వచనభండారి శాంతరసు

2026
మలాన్ని కడుగ వచ్చుగానీ
అమలాన్ని కడగ గలమా? అయ్యా
మాట్లాడ వచ్చుగానీ తర్కించ వచ్చుగానీ
బ్రహ్మాన్ని తెలియ గలమా? అయ్యా
పని చేయవచ్చు గానీ
మర్మకూటం కూడనయ్యేనా? అయ్యా
యుద్ధ వ్యూహం చెప్పవచ్చుగానీ

పోరాడ గలమా? అయ్యా
మాటలు కలిపి కవిత చెప్పవచ్చునే కానీ
ఉమకాంతుని తెలియగలరా?
ఈ మాటల మాటకు బెదిరి
అలేఖుడైన శూన్య శిలలోనికి చేరాను చెప్పరా

# వీర గొల్లాళుడు

2027
రాయి లింగము కాదు ఉలి మొనకు పగిలింది
మాను (చెట్టు) దేవుడుకాదు మంటలో కాలింది
మన్ను దేవుడు కాదు నీటిచుక్కకు కరగింది
ఇట్టి ఇవన్నీ తెలుసుకొన్న చిత్తం దేవుడు కాదు
అవయవ చేష్టల మొత్తానికి లోనై సత్వం కోల్పోయింది
ఇలా వుండి పోయిందిపోగా మిగిలిన వస్తువు అదేదంటే
కన్న, కన్నవాళ్ళకు చేయిచాపక
పూనిన వ్రతంలో మరొకటి కలపక
విశ్వాసం గ్రహించి నిలువగల్గితే, ఆ నిజలింగం కాక
మరొకటి మరొకటి అని వెదుకక నిల్చిన వాడే సర్వాంగలింగి
వీర బీరేశ్వర లింగానికి లోనైన శరణుడు.

# వేదమూర్తి సంగణ్ణ

2028
సమయం తెలిసి కొక్కొరకో అని అరిచే కోడిపుంజుకు అదెట్టి జ్ఞానం?
మధుర రసాల తావు గుర్తించి వేళ్ళే చిరు చీమకు అదెట్టి జ్ఞానం?
తను భుజించి మదిని తలచినదే తడువుగా
శిశువుకు తీప్తికలిగే తాబేటి జ్ఞానమేది
ఇలా జీవ జాలమంతా జ్ఞానమయం
తెలిసి నడిస్తే వేదవేద్యుడు
తెలిసి నడిస్తే శాస్త్ర సంబంధి
తెలిసి నడిస్తే పురాణ పుణ్యవంతుడు
తెలిసి నడిస్తే సకలాగమ భరితుడు
ఇదే పంచాక్షరికీ మూలషడక్షరులకూ తేడా
జగతికి ఆధారమెవ్వరని, అది ఏకమేవా ద్వితీయుడని తెలిసి
సోహం కోహంల నర్థము చేసికొని
తెలిసినదానిలోని నిజాన్ని వస్తువుకు ఒడలని ప్రమాణించి
మాటకూ నడతకూ ఏకత్వం కలవాడే వేదవేద్యుడు కనుమా
తానే లలామ భీమేశ్వర లింగమైన కారణంగా

# వైద్యుడు సంగన్న

2029
భక్తునికొకటే వాక్యం బ్రదుకు కొకటే ఫలం
విరుక్తుడు వదలిన దానిని పట్టినప్పుడు మళ్ళీ తాకితే కుక్క చచ్చిన దుర్గంధం

అలాగే సత్క్రియలో నడచేవాడు తన నిత్య నేమములు తప్పి
చెడు నడతలకులోనై, మళ్ళీ సొమ్ములు సమర్పించి
భక్తుల, స్వాముల వద్ద దోష పరిహారం చేసుకొన్నానని వచ్చే
మట్టి పెళ్ళల్లాంటి మూర్ఖుల చూడగానే
మరుళ శంకరప్రియ సిద్ధరామేశ్వర
లింగమైనా కూడ ఒప్పుకోలేను

# శంకర దాసిమయ్య

2030
జింక యతిలా, కాకి కోయిల్లా స్నేహంగా వుండకూడదా?
గిర్రున తిరిగి చర్రున మరగి బడలిపోయే
వారి నీచాతి నీచమైన అసహ్యత కనుమా
పగలురేయనక తిరిగేవారిని చూచి అసహ్యపడుతున్నాను
ఎరిగిన శరణుడు మరచిన మానవుడు
కుళ్ళిన కసవును మోస్తూ ఊరూరూ తిరిగి అమ్ముకొనే
కాషాయంబరిధారుల నొల్లడు నిజగురుడు శంకరదేవుడు.

# శివ నాగమయ్య

2031
అంగంపై లింగం వున్న తరువాత లింగహీనులతో కలవరాదు
అంగంపై లింగమున్న తరువాత
లింగ ముఖంగా క్రియలన్నీ చేసుకుపోవాలి
అంగం ముఖంగా చేయరాదు
లింగ సంబంధియై కూడ అంగముఖంగా వున్నవారు లింగానికి దూరమయ్యా
నాగప్రియ చన్నరామేశ్వరా.

2032
అంగం పట్టి కౌగిలించి కనులనిండుగా చూచి
చేతులారా వెనుదీయక పూజించి
మనసుకు తెరపివ్వక మథనముచేసే నిరంతర సుఖం
ఈశాన్యమూర్తి మల్లికార్జున లింగంతోడి కలయిక

2033
కాయకమంటూ కాయాన్ని శ్రమ పెట్టక, తనువు కరుగక, మనసు నొవ్వక
వెగించి, వేధించి చేసేది దాసోహమా?
ఏకాయకమైనా ప్రాణమే చివరిదై, ద్రవ్యం మొదలుగా
చిత్త శుద్ధితో ప్రేమతో వచ్చినదానికి సంతసించి
లింగ దేహాలకంతా ఒకే ప్రమాణంలో సమర్పించినది
ఈశాన్యమూర్తి మల్లికార్జున లింగానికి తృప్తి

# శివలెంక మంచన

పరధనాన్ని వద్దనడమే వ్రతం

www.lingayatreligion.com

పరస్త్రీలను కూడకుండా వుండడమే శీలం
ఈ ప్రాణిని చంపకుండా వుండడమే నేమం
సత్యాసత్యాల మరచివుండటమే నిత్యనేమం
ఇది ఈశాన్యమూర్తి మల్లికార్జున లింగమనకు సందేహంలేని వ్రతం /2039

2040
రసాన్ని గ్రహించేందుకు నాలుకగా వచ్చి
గంధాన్ని గ్రహించేందుకు నాసికగా వచ్చి
రూపాన్ని గ్రహించేందుకు నయనాలుగా వచ్చి
శబ్దాన్ని గ్రహించేందుకు చెవులగా వచ్చి
స్పర్శను గ్రహించేందుకు చర్మానివై వచ్చి
ఇలా ఘటం (దేహం) మధ్యలో నిలిచి
పంచవక్త్రుడవైనావయ్యా
ఈశాన్యమూర్తి మల్లికార్జున లింగమా

2043
అనాటికానాటికి నూరేళ్ళు నిండాయన్న ధైర్యముండాలి
గతించిన పురాతనుల్ని తలుచుకొంటూండాలి
జంగముడు మఠానికి వస్తే వంచన లేకుండా సేవించాలి
నాకిదే వర ప్రదానం
బసవప్రియ కూడల చెన్నసంగమ దేవా!

## సంగమేశ్వరపు అప్పన్న

తిథి వారాలంటూ తెలియనయ్యా - శుభలగ్న, దుర్లగ్నాలన్నవీ
తెలియనయ్యా
దీన్నెరిగి తిథివారాలు పద్దెనిమిది కులాలంటారు
నేనివన్నీ తెలియనయ్యా
రేయొక్క వారం పగలొక్క వారం
భవిదొక కులం భక్తుడిదొక కులం
మాకు తెలిసింది ఇంతేకదా!
బసవప్రియ కూడల చెన్నసంగమ దేవా! /2047

2050
భక్తులైన వారు (భక్తుల) ఇంటికి వచ్చినపుడు
తమ ఇళ్ళల్లో తామున్నట్లుండాలి
అదరక, బెదరక, చెదరక తమ శుద్ధిలో తాముండాలి
తాము ప్రభువులు కదా బంటుల్లా వుంటే
బసవప్రియ కూడల చెన్నసంగడు పళ్ళూడగొట్టేను!

## సకలేశ మాదిరాజ

2057
అశన వ్యసనపరు లనంతానంతాలు
కాషాయాంబర ధారులనంతానంతాలు

www.lingayatreligion.com

సకలేశ్వర దేవా
నీవు తప్ప ఇతరము నెరుగని వారు ఎక్కడో ఒక్కరు.

2058
జంజాటం వద్దని అడవులకు పోవడంలో
ప్రయోజనం లేదు అదో మూర్ఖత్వం
ఊళ్ళో ఉంటే నరుల హంగు
అడవుల నుంటే తరువుల హంగు
లభించిన పదార్థాన్ని లింగార్పితము చేసి స్వీకరించే
శరణుడే జాణ, సకలేశ్వర దేవా.

2059
ఆశలున్న వారికన్న అల్పులు లేరు
ఆశారహితుల కన్న అధికులు లేరు
దయకల్గి వుండటం కన్న ధర్మం లేదు
ఆలోచనల కన్న సహాయకులు లేరు
సచరాచర లోకానికి సకలేశ్వరున్ని వదలి, దైవం లేదు.

2063
చెరువును కట్టవచ్చు గానీ నీరు నింపగలమా?
కత్తి నీయవచ్చు గానీ మొనగాని తనమీవచ్చునా?
పెళ్ళి చేయవచ్చు గానీ మగతనం కూర్చవచ్చునా?
ఘనమును చూపగలమే గానీ తలపుల్లో నిలుపగలమా?
చదువు ఒకవంతు బుద్ధి మూడు వంతులు
అనే లోకంలోని సామెతలాగా
సద్గురు కారుణ్యమునైనా సాధించిన వాడులేడు సకలేశ్వరా.

2064
కర్త యొకడే దేవుడు, సత్యమే మంచిమాట
భృత్యాచారమే ఆచారమయ్యా
మరో దేవుడు లేడు, మరో ఆచారము లేదు
మరో మంచిమాట లేదు
మహంతు సకలేశ్వర దేవుని మెప్పించిన పురాతనుల దారియిది
సందేహాలన్ని మాని నమ్మవలసినది.

# సగరం బొమ్మణ్ణ

2094
మీ అంగ దర్శనం చేత కన్నుల మైల తొలిగింది
మీ తలపుల నెమరువేతలో మనసు మైల తొలిగింది
మీ గురించిన మాయని తెలివతో అన్నిమైలల భ్రాంతి తొలగింది
ఇటువంటి నానా విధాలైన భేదోపభేదాలన్నీ
మీ కారుణ్యంలో లయమైనాయి

www.lingayatreligion.com

సగరం బొమ్మని ఒడయడా తనుమన సంగమేశ్వరా

2095
శరీర వ్యవహారంలో వుండి కరణాలు చెప్పినట్టల్లా ఆడకుండా వుంటే
శరీరంతో సంగమే మేలు
ఇంద్రియాల సంసర్గంలో వుండీ వాటి తాకిడి
సంగం తెలిసివుంటే ఇంద్రియాలతో సంగమే మేలు
అజ్ఞానంలో వుండి, బయటపడి తన చావు నెరిగితే
సావయవమే మేలు
సగరపుబొమ్మని ఒడెయడు
తనుమన సంగమేశ్వర లింగము కూడి సంగమించిన పిదప.

2096
బురుజుల మీదనిల్చి పోరాడేవారికేమి భయం?
రాతి అరుగు పైనున్న గుడ్డివారికేమి భయం?
నా సుఖ దు:ఖాలకు సంతసించాను
నీవు ముందు నేను వెనుకగా వున్న పిదప
నాకొచ్చిన అయాసమేమి?
సేవకునికైన అవమానం యజమానిదైనట్లు,
సగరం బొమ్మని ఒడెయెడైన తనమన సంగమేశ్వర లింగా
నీ వుండగా నాకింకేమి భయం?

## సత్తిగె (గొడుగుల) కాయకం రామయ్య

ఉదయంలో ఉత్పత్తియై, మధ్యాహ్నానికి స్థితిని చేరి
అస్తమయ వేళలయందే దేహాన్ని పొందిన పిదప
నిశ్చింతగా నిల్చి కష్టాలు విడివడే తావు చూపరా
పగలు ఆకలి, దాహం, రేయికి విషయవ్యసన వ్యాపారాలు
ఇలాంటి దేహంలో చేరి
పమచ భూతాలైదింటికి నెలవైతివికదా ఐఘంటేశ్వర లింగమా /2099

కాయకమని కల్పించుకొని చేసేవేళ
దొంగలాగ పెళ్ళాం, పిల్లల కోసమని
దాచుకొన్న బుట్టలో తీసుకొనిపోయి
పరమ పవిత్రమైనది ఇచ్చినా
అది గురు పర, చర ఈ మూడింటి ప్రసాదము కాదు
అట్టివాడు మృఢ భక్తుడని వాడింట్లో చేరి తింటే
కుక్క తినగా మిగిల్చిన ఎంగిలి మాంసాన్ని నక్కలు తిన్నట్లు
ఐఘంటేశ్వర లింగము సాక్షిగా…! /2100

## సిద్ధాంతి వీరసంగయ్య

www.lingayatreligion.com

నీటి చినుకు వలన ఏర్పడిన ముత్యం
శాంతంగా వున్న తటాక జలంలో వేయగా
తొలుతటి తన స్వరూపం వచ్చిందని
తాను గట్టిపడలేదు
ఈ ముత్యం అరీతిగా నీటి చునుకులా మారలేదు
ముత్యం చినుకుల భేదాన్ని గ్రహించిన వారిని
ద్వైతాద్వైతాలు తెలిసిన వారంటాను
అలాకాక గెలుపోటములకు పోరాడే
రాతిగుండెల వారికి ఎక్కడ?
గోళకాకార విశ్వ విరహిత లింగము సాధ్యమయ్యేను? /2101

సుంకరి బంకన్న
అంగంలో వుండి అవధానివై
భావంలో వుండి భవచ్ఛేదనమై
సుఖంలో వుంటూ ప్రాణాంతకుడవై
సకలభోగాల ననుభవిస్తూ భోగవిరాగియై
బంకేశ్వర లింగాన్ని చూస్తూకూడ
చూడ నట్లుండు మదిలోని ఘనంలో నిలిచి! /2102

అన్నంపైని ఆసక్తి నిద్రపైని ఆసక్తి
అంగనల పైని ఆసక్తిలింగముపై నుండాలి
(ఇష్ట)లింగంలో మోహ మలవరచుకుంటే
తన్ను తానీయగలడు మన చెన్నబంక నాథదేవుడు /2103

క్షయకారణమనే పట్టణానికి లయకారణుడనే ప్రభువు
పొలిగాడు ప్రధాని, మదోన్మత్తుడు తలవరి
ఇలాంటి పట్టణ ప్రభువు
మరపుల మహారాజ్యాన్ని పాలిస్తూండగాను
అతనికి అడుగుల పైబడి బెదిరే వారెవరూ లేరు
తను బంకేశ్వర లింగాన్నికని తెలియని కారణంగా /2105

మనసు, బుద్ధి, చిత్తం, అహంకారము లనేవే తన వైరులు
నిర్మల సుచిత్తం దివ్యజ్ఞానమే తన కయినవాళ్ళు
పగను మరవగల్గితే
తనను తాను తెలుసుకొంటే దాని ప్రతిస్పందనే దివ్యజ్ఞానం
ఇట్టీ రెంటిని తెలుసుకో బంకేశ్వర లింగంలో /2107

## సొడ్డళ 'బాచరసు'

అన్నలమనే అన్నలను వెక్కిరించింది పసిడి
అన్నలమనే అన్నలను వెక్కిరించింది పడతి
అన్నలమనే అన్నలను వెక్కిరించింది వసుధ (మన్ను)

పసిడిని కన్నపిదప అన్నల కన్నలున్నారా?
పడతిని కన్నపిదప అన్నల కన్నలున్నారా?
వసుధను కన్నపిదప అన్నల కన్నలున్నారా?
పసిడి, పడతి, వసుధలనే మచ్చును జగతి కళ్ళల్లో
పోసి మిమ్ము తలచేందుకు తెరవు చూపవుకదా
ముక్కంటి సొడ్డళ గరళధరా! /2110

తినితిని, మెక్కి తిరిగే వారంతా యోగులా?
ఆహారానికేడ్చువాడు యోగియా?
వ్యసనాలకు దాసుడైనవాడు యోగియా?
వీరిని యోగులంటే వెంటనే ముక్కులు కోస్తా
యోగుల యోగి శివయోగి
సొడ్డలుడా! సిద్ధరాముడొకడే యోగి /2112

దాత మానవుడంటే
తరమూ నోటిని చెరువుగుంతలోకి
మానవుని హృదయంలో తానీశ్వరుడు దూరి
అవరసమైనంత ఇప్పిస్తాడు దేవరాయ సొడ్డళా/2115

లింగదేవుడే కర్త శివభక్తుడే ఉత్తముడు
చంపకుండుటే ధర్మం
అధర్మంగా వచ్చిన దాని నొప్పుకొననిదే నియమం
భయం లేకుండా ఉండటమే వ్రతం
ఇదే సత్య పథం మిగిలినదెల్లా మిథ్యమని చూడరా
దేవరాయ సొడ్డళా /2125

## అడపం అప్పన్న

అన్నము పెట్టిన నేమి? బంగార మిచ్చిననేమి?
మగువ నిచ్చిననేమి? మట్టి నిచ్చిననేమి?
పుణ్యముగలదందురు
వారి నుండి అయిన సొమ్మేమి? వారివ్వడానికి
ఇందులో పున్నెమేది? పాపమేది?
నదీ జలాన్ని నదికర్పించి,
తనకు తను పుణ్యం కలదనే బడుగు బాపనవానిలా,
నదమల మైన చిర మహాఘన లింగాన్నెరుగక,
ఇట్టివేమి చేసినా చివరికి నిష్ఫల మన్నవాడు
మన బసవప్రియ కూడల చెన్న బసవన్న /2134

అయ్యా, మీ శరణుల వేషాలు చూపి గ్రాసాన్ని వేడుకొనువారు కారు!
దేశాలు దిరిగి నేర్చిన పలుకులు పలుకువారు కారు.
బాగుగా పలుకుదురు, ఆశలు లేక నడిచెదరు, రోషమూ లేక
పలుకుదురు.
హర్షించక విందురు, విరసం లేక ముట్టుకొందురు

సరసమున్న చోటనే వసింతురు
ఈ విధాన కలగలవుకొని అన్యము లేని
నిజైక్యునికి నమో నమో అంటాను
బసవప్రియ కూడల చెన్న బసవన్న,
ఇటువంటి శరణుల ఉనికిని నేనేక్కడ ఎరుగుదునయ్యా /2135

నింగినే నెట్టుతున్నవాడికి
నిచ్చెన దాక్షిణ్యముంటుందా?
ఒక్క మనసును ఆపగలరా?
వేరొక సాకారముంటుందా?
కావాలి, వద్దు అనేవి రెండూ లేనివాడికి
ఇహలోకపు దాక్షిణ్యముంటుందా?
ఈ హెచ్చరిక మీలో ఏకమైయున్న శరణునికి తప్ప
లోకపు మానవులకుంటుందా,
మీ ఉనికి తెలుసుకోవడం?
బసవప్రియ కూడల చెన్న బసవన్న /2137

లోక విస్తారమూ, నింగి విస్తారము
పాదము పాతాళము నుండి అట్టట్టు
మకుటం బ్రహ్మాండము నుండి అట్టట్టు
విశ్వ బ్రహ్మాండాన్ని తన కడుపున దాచుకొనియున్న
దేవుడిప్పుడు నా దైవం.
ఆ దేవునిలో నేను దాగి, నాలో ఆ దేవుడు దాగవున్నాము
ఇట్టి దేవుని నమ్మి "నేను" చెడి ముక్తుడనయ్యాను.
ఈ దేవుని ఎరుగక
జగమంతా రాతి దైవాలు, మట్టి దైవాలు, కొయ్య దైవాలని
వీటినారాధించి చెడినారే.
స్వర్గ మర్త్య పాతాళము వారందరూ
నా దేవుడి నెరుగి అర్చించలేదు,
పూజించలేదు, భావించలేదు.
ఇది కారణము, ఏ లోకము వారైనా కాని,
నా దేవుడినెరిగితే
భయము లేదు, బంధనము లేదు
నెర నమ్మితే, మన బసవప్రియ కూడల చెన్నబసవన్నా/2147

శీలవంతులు, శీలవంతులంటారు
శిలత్వమునెవరు ఎరుగుదురు చెప్పుమా?
నేలకు శీల మనవచ్చునా?
శ్వపచ పద్దెనిమిది జాతుల నడవడి నుడువులకు ఒకటే ఆయింది.
నీళ్లకు శీలమందునా?
చేప మొసళ్లు ఖగమృగాలు జలకాలాడిన ఎంగిలి.
బంగారానికి శిల మందునా?
రొమ్ముకు బరువు ఆయినది.
మగువకు శీల మందునా?

కళ్ళు చెదిరించి వేధిస్తుంది.
శీలమింకేది చెప్పండన్నా
దీనికి వశమైనవారంతా దు:శీలులు.
దీన్ని పట్టి పట్టక, వదలి వదలక,
తన మనసుకు శీలమైయుండడమే.
అచ్చమైన శీలమురా,
బసవప్రియ కూడల చెన్నబసవన్నా. /2164

## అడపం రేచన్న

భక్తుడంట! త్రివిధ మలంలో ఉంచుతాడా చిత్తాన్ని?
విరక్తుడంట! సకల వ్యాపారానికి సర్వేంద్రియ వర్గంలో,
సుచిత్తునొదలి మళ్ళీ విరక్తుడౌనా?
ఈ ఉభయ భావాన్ని నిశ్చయించుకొంటే,
కుసుమ గంధంలా, ముకుర బింబంలా,
మండే కర్పూరముల ఉనికిలా,
ని:కళంకుడు కూడల చెన్న సంగమదేవుడు తానైనాడు శరణుడు. /2180

కొయ్య దేవునికి నిప్పుతో పూజలుంటాయా?
మట్టి పడవలో నిండుచేరును దాటవచ్చునా?
పిరికివాడిని నమ్మి రణరంగానికి పోవచ్చునా?
ఇట్టి గుణములను కనిపిస్తున్నా కడతేర్చి,
ప్రమాణించినా దేనికి తగును?
అలా ఉత్తి గర్విష్ఠుల, ఆచారభ్రష్టుల విటుల,
చర్చాగోష్ఠిని జరపేవారల, బహుయాచకుల,
బడాయి పరిహాసకుల, త్రివిధంలో సూతకమును వెదుకు
విశ్వాసఘాతకుల, అప్రమాణపాతకుల,
భక్తిని పట్టగా భక్తుడంటే,
విరక్తిని చేపట్టగ కర్తువంటే,
దీక్ష బూనగ గురువు అంటే,
తప్పు కనిపిస్తే ఎత్తి చూపిస్తాను
గుట్టులో చిత్తాన్ని విడువకుంటే,
ఇది మీకు నిశ్చయము కాదంటాను,
మరీ వీటిని వదలకపోతే
ని:కళంకుడు కూడల చెన్న సంగమదేవుణ్ణైనా ఎత్తి వేస్తాను. /2181

## హావినహాళు కల్లయ్య

ఆయానాటి ప్రొద్దుటి సంసారం ఆయా ప్రొద్దే గ్రహిస్తుంది
ఎన్నడయ్యా మిమ్ము స్మరిస్తాను? ఎన్నడయ్యా మిమ్ము పూజిస్తాను?
సమచిత్తంతో మిమ్మల్ని స్మరిస్తే
రేపటికన్నా నేడే మంచిది మహాలింగ కల్లేశ్వరా /2182

www.lingayatreligion.com

ఏ నేమాన్ని చేపట్టడు, ఏ కర్మాన్నీ పొందడు,
ఏ శీలాన్ని గ్రహించడు, ఏ తపస్సుకీ పూనుకోడు
ఏ గోడవలకీ పోడు, కేవలాత్మకుడు.
సాకారుడు నిరాకారుడనిపించుకున్న సహజుడతడే
మీ శరణుడు, మహాలింగ కల్లేశ్వరా /2187

ఒప్పి ఒప్పించుకోవాలి, ఒప్పకుంటే లేదు,
పలు కొమ్మలకు ఎగురకు, అజ్ఞాని!
గెంటి చూస్తాడు, తాకి చూస్తాడు,
తట్టి చూస్తాడు, నొక్కి చూస్తాడు,
గెంటితే, తట్టితే, నిష్ఠ నొదలకుంటే,
తన్ను తానిచ్చుకొంటాడు మహాలింగ కల్లేశ్వరుడు / 2192

## హుంజినకాళగ (కోడి పంద్యాల) దాసయ్య

ఓడినపుంజును పెంచుకొంటాను
వ్రతము చేడినవారిని చూడను,
చంద్ర చూడేశ్వరలింగమా /2212

## హెండద (సారాయి) మారయ్య

మట్టియనే ఘటము నడుము
బంగారమనే సుర పుట్టింది
మగువ అనే గిన్నెలో అలా తాగగా
మత్తు తలకెక్కింది
ఈ ఉన్మత్తతలో మగ్నులైన వారందరూ
వారు పెద్దవాలెరా కాగలురురా?
భక్తి విరక్తి అనేది ఇచటనే ఉండిపోయింది,
ధర్మేశ్వరలింగం వైపు మళ్ళినట్టులేదు. /2213

## హెుడెహుల్ల బంకన్న

కట్టెను నిప్పులో పెట్టగా,
ఆ కట్టెలోని నిప్పు నేనున్నాను, నువ్వొద్దని అన్నదా?
/2214

## కరస్థల మల్లికార్జునదేవుడు

అంతరంగంలో ఎరుక లేనప్పుడు
బహిరంగ క్రియవలన ఫలమేమి?
అది గ్రుడ్డివాని బ్రదుకు లాంటిది
బహిరంగంలో క్రియ లేనివాడికి
అంతరంగంలో ఎరుక కల్గి ఫలమేమీ?
అది అడవిగాచిన వెన్నెల లాంటిది
అంతరంగంలో ఎరుకా, బహిరంగంలో క్రియ

www.lingayatreligion.com

ఈ ఉభయాంగాలు ఒక్కటై వుండాలి
అదేమంటే "అంతర్జ్ఞాన బహిఃక్రియా ఏకీభావో విశేషత:"
అనుట వలన
అంతరంగంలో ఎరుక, బహిరంగంలో క్రియగల మహాత్ముడే
భక్తుడు, మహేశ్వరుడు, ప్రసాది, ప్రాణలింగం, శరణుడూ ఐక్యుడూ కాగలడు
మన పరమగురుడు శాంతమల్లికార్జునుడు తానే కాగలడు /2235

వారధిలోని వడగళ్ళు చీల్చి
దూలాలూ స్థంభాలుగా పేర్చి ఇల్లు కట్టుకొని
కావుండగలమా అయ్యా?
అగ్నిలో పడిన కర్పూరము భరిణను చేసి
పరిమళము నింపి, వూసికొని
సుఖించగలమా అయ్యా?
వాయువు నందలి పరిమళమును బట్టి
మాలలల్లుకొని శిగలోపల
ముడువనౌనా అయ్యా?
దవ్వుల నెండమావుల నీరు కడవలో నింపి
మొసికొనివచ్చి వంటజేసికొని
తినగలమా అయ్యా?
మీ నెలవు నెరిగి చేరి పరవశుడై
తన్ను మరచిన పరశివయోగికి
తిరిగి పరిభవాలుంటాయా?
పరమగురు శాంత మల్లికార్జునా /2236

సతులను చూచి సంతోషిస్తూ
సుతులను చూచి సమ్మోదిస్తూ
అతి తెలివిచేత మైమరచిపోయి
సతి సుతులనే సంసారంలో
మతిచెడి మూర్ఖులైన వారినేమంటాను?
నా పరమగురు శాంత మల్లికార్జునా /2237

## కాడసిద్దేశ్వరుడు

గురువంటే నశిస్తుంది భవగజం
గురువంటే తొలగుతుంది బహుజన్మల దోషం
గురువంటే మూన్నూటరవది నాళ్ళ రోగబాధలు చచ్చిపోతాయి
గురువంటే కాల, కామ, మాయాదుల ముళ్ళు కాలిపోతాయి
గురువంటే సకలైశ్వర్యాలు దొరికిపోతాయి
ఇటువంటి గురువుగారి శ్రీ చరణాలకు తలవంచి
నమోనమో అని బ్రతికానయ్యా
కాటలోనున్న శంకరప్రియ చెన్నకదంబలింగమా! నిర్మాయప్రభూ /2243

జంగముల్ని చూస్తే తిడతారు

www.lingayatreligion.com

సన్యాసి, జోగులకు నమస్కరిస్తారు
లింగాన్ని చూస్తే చెలరేగుతారు
భంగు సారాయి కలవారికి తలవంచుతారు
హరపూజ అంటే నిందిస్తారు
నరపూజకైతే పొంగుతారు
గురువిచ్చిన లింగాన్ని నమ్మరు
విప్రులు మొదలుగా శ్వపచుడు తుదిగా
నొటొక్క కులాలవాళ్ళు కూడి చేరి
ఒక అడవిరాయిని తెచ్చి లింగమని
ప్రతిష్ఠించిన దానికి ఒకపూట ఉపవాసం ఉండి
నియమనిష్ఠలతో నడుచుకొనేవారు
శరణులంటే మీ ప్రమథులంతా నవ్వుతారయ్యా
శివా దయగనుమంటే
ఇలాంటి వ్రతభ్రష్ఠులైన లంజలకొడుకులను
ఎలా దయచూస్తాడయ్యా
కాటలోపల శంకరప్రియ చెన్నకదంబలింగమా! నిర్మాయప్రభూ /2244

పదిమందికిపెట్టి పదకొండవానికి పెట్టనివాడు
భక్తుడా? కాడు కాడు
భిక్ష నిచ్చేటప్పుడు మొహం చూచి పెట్టేవాడు
భక్తుడా? కాడు కాడు
గణారాధన చేసేవేళ
లోనొకటి బయటొకటి వడ్డించేవాడు,
భక్తుడా? కానే కాడు
కారణం ఏమిటంటే వారు తామస భక్తులు
ఇలాంటి తామస భక్తులకు
శివా దయచూడు దయచూడు అంటే ఎలా దయ చూస్తాడయ్యా
కాటలోపల శంకరప్రియ చెన్నకదంబలింగమా! నిర్మాయప్రభూ /2255

## కుష్టగి కరిబసవేశ్వరుడు

నాడు హనుమంతుడు సముద్రం లంఘించాడని
నేడు కోతి అరుగుల మీదుగా ఎగిరినట్లు
రాణిగారు మేడపై నెక్కిందని
దాసి తిప్పపై నెక్కినట్లు
రాకుమారుడు గుర్రమెక్కాడని
కోతి కుక్కపై నెక్కినట్లు
మదించిన ఏనుగు సోమవీధిని చెరలాడిందని
మదించిన మేక బోయలవీధి నొచ్చి గొంతు విరుచుకొన్నట్లు
ఎదపై నున్న మగణ్ణి కాదని
పెరపూరి జారుని కొనియాడే జారిణిలా
కన్న, కన్నవారి నంతా పూజించే భండముండల

www.lingayatreligion.com

ముక్కడి మొగాలను చూడజాలము కాక చూడజాలము
శివుని సాక్షిగా
అఖండ పరిపూర్ణ ఘనలింగ గురు చెన్నబసవేశ్వర
శివుని సాక్షిగా! /2257

ఒడిని లింగము విడిచి గుడిని లింగము ముందు నిలిచి
పదములు లెక్కించే
తుంటరి (తాగుబోతు మాదిగల) ముఖము చూడకూడదు
అఖండ పరిపూర్ణ ఘనలింగ గురు చెన్నబసవేశ్వర
శివుని సాక్షిగా! /2258

లింగ స్వరూపము నెరుగని వానికి
జంగముని జడుడన్న వానికీ
గురువును నరుడన్న వానికీ
పరమ ప్రసాదము నెంగిలన్న వాడికి
కుంభీ నరకము తప్పదు కనుమా
అఖండ పరిపూర్ణ ఘనలింగ గురు చెన్నబసవేశ్వర
శివుని సాక్షిగా! /2266

పందిని అందలమెక్కిస్తే రాజు కాగలదా అది?
కుక్కకు బంగారు జీనువేస్తే
గుర్రము కాగలదా? అది
కన్నెపిల్ల మచ్చల వెలయాలు కాగలదా తాను?
కనకము ఇనుము కాగలదా?
వయ్యారపు భక్తి చూపి, తప్పెడి
అన్యకారుల ముఖము చూడరాదు
అఖండ పరిపూర్ణ ఘనలింగ గురు చెన్నబసవేశ్వర
శివుని సాక్షిగా! /2268

## గణదాసి వీరన్న

కులాలెన్ని యంటే రెండే కులాలు
అవేవంటే భవులదొక కులము, భక్తులదొక కులము
అష్టావరణములే అంగముగా
పంచాచారాలు ప్రాణముగా నున్న
భక్తుని కులమెంచగ చూస్తే
రారాని భవముల్లో వచ్చుట తప్పదు
నీటి చినుకతోనైన ముత్యము తిరిగి నీరు కాగలదా?
ఆకాశమున కెగసిన పొగ తిరిగి వెనుకకు వచ్చునా?
మట్టితో చేసినకుండ తిరిగి పాతమన్ను కాగలదా?
వెనుక వామనముని మహాభకదతుల గృహాల
విన్నపమాలించి కూడా

కులమునకు బెదరి తిననొల్లక పోయిన కారణంగా
హావినహాళు కల్లయ్య గారింటి
కుక్కయై పుట్టలేదా?
కనుక శివభక్తుల తిని మిగిల్చిన
ప్రసాదముగొని తీరవలేను
ఇట్లన్నవాడు శాంత కూడల సంగమ దేవుడు. /2269

శివ భక్తుడేవూళ్ళో వుంటే నేమి?
ఏ వాడలో నుంటే నేము?
మూలవాడలో నుంటే ఏమి?
శివ భక్తుడున్నదే కైలాసం
ఆతని ఇల్లే శివుని రాచనగరు
ఆతని ఇంటి చుట్టూరావున్న లోకమంతా శివలోకం
సాక్షి:
చాండాలవాటికాయాం చ శివభక్తస్థితో యది|
అత్రాపి శివలోక: స్యాత్ తద్గృహం శివమందిరమ్||
అన్నందున
ఇట్టి శివభక్తుని అంగణాన్ని చూస్తేనే
కోటి బ్రహ్మహత్యలు, కోటి శిశుహత్యలు
అన్నీ అన్నీ అణిగిపోతాయి
ఆ భక్తులకు సాష్టాం నమస్కారం చేసిన వారికి
అష్టైశ్వర్యాలు, అష్టమహాసిద్ధుల ఫలం చేకూరుతుంది
వారు తినగా మిగిలిన ప్రసాదం గైకొన్నంతనే
సద్యోన్ముక్తులు కావడం తప్పదు
ఇటువంటి శివభక్తులను ఎవరితో ఉపమించాలయ్యా
ఆతడు మహాదేవుడు గాక వేరా?
అతడు అగమ్య అగోచర అప్రమాణ ఆనందమహిముడు
అటువంటి సద్భక్తుని శ్రీచరణములు నాలోనే చూపినవాడు
మన శాంత కూడల సంగమ దేవుడు. /2270

# గురు సిద్ధదేవుడు

అంగం మీద లింగం ధరించి
శివభక్తులని తెలిపి శివాచార మార్గం విడిచిపెట్టి
భవిశైవదైవాలకు లింగం నేల తాకెట్లు సాష్టాంగపడి
శరణమనే తొత్తులకు శివజన్మం ముగిసి
సూర్యచంద్రులున్నంత వరకూ ఇరవై ఎనిమిది కోట్ల నరకాలు తప్పవు
ఆ నరకాలు ముగియగానే శునక, సూకర జన్మలు తప్పవు
ఆ జన్మాలు ముగిసిన పిమ్మట రుద్రప్రళయం తప్పదన్నాడు కనుమా
సంగన బసవేశ్వరుడు /2271

# గుహేశ్వరయ్య

జ్ఞాన వర్తనం, జ్ఞాన మయభాషణం
జ్ఞాన మూలం తెలిసిన శరణుల పాదాల్లో నన్నుంచి
కాపాడవయ్యా గొహేశ్వర ప్రియ నిరాళలింగా! /2272

ఆకాశంలో ఎగిరిపోయే పక్షి గమనమార్గాన్ని
వెంబడిస్తున్న పక్షికి తెలుస్తుంది గానీ నేలమీద కోడికి తెలుస్తుందా?
ఆ లింగంతోడి సంగసుఖాన్ని ప్రాణలింగులు తెలియుదురు గానీ
మరపులో వుండి మాట్లాడే మూర్ఖులు
మీ మార్గాన్ని వారెట్లా తెలుసుకోగలరయ్యా
గొహేశ్వర ప్రియ నిరాళలింగా! / 2273

ఊరికే శివశివా అన్నంతనే భవం తొలిగిందనే
తెలివి హీనుల మాటలు వినకూడదు
అదేమి కారణమంటే
చీకటింట్లో వుండి దీపాన్ని తలచుకొంటే
వెలుగు ప్రసరిస్తుందా?
కామ జ్వర పీడితులు రంభను తలచుకొంటే
కామ జ్వరం చల్లారుతుందా?
ఇలాంటి క్షుల్లక మనుజులు అనేది విని
నవ్వుతున్నాడు మా గొహేశ్వర ప్రియ నిరాళలింగుడు! /2274

మతిలేని బంటు చేతిలో ముప్పైరెండాయుధాలుంటేనేం?
జారస్త్రీ సర్వాభరణాలు పట్టుకొంటే నేమయ్యా?
అంధుని చేతిలో అద్ధముండినా ఫలమేమయ్యా?
ధర్మదూరుని చేతిలో ఎంత ధనమున్నా ఏమయ్యా?
తెలివి లేనివాడు రూపవంతుడైతే మాత్రమేమయ్యా?
ప్రాణలింగము నెరుగుని క్షుల్లక మనుజులు అంగంపై
లింగము కట్టుకొని ఫలమేమయ్యా?
ఇలాంటి ఆరు విధాలు తేడాలు తెలియని భవులు
మీ మార్గం ఎలా తెలుసుకొనగలరయ్యా?
ఇట్లా పూజించే ఆ ద్రోహులను నేనేమందునయ్యా?
గొహేశ్వర ప్రియ నిరాళలింగా / 2275

# గోణి మారయ్య

ఖడ్గ ప్రహారం తప్పించుకొన్న పిదప కూడ
కత్తిమున తాకింది కదా అనే మూర్ఖులమాట వినలేము
జ్ఞానం, గ్రహించిన మనసులో మరపుకు చోటుంటుందా?
నిష్ఠలో నిష్ఠ కలిగితే, తప్ప
నిష్ఠాచరణ అలవడదు

www.lingayatreligion.com

అంతటికి, శరణని అందరి ఇళ్ళల్లో
భిక్ష స్వీకరించి
సల్లలిత భావులైన శరణునకు
గొనెలమాటుల చిక్కు తొడకులు లేవు
కేటేశ్వర లింగముతానే తానైన కారణంగా / 2276

## చెన్నయ్య

ఇష్టలింగానికి చూపి మృష్టాన్నం తినడమంటేనేమి?
ఆ ఇష్టలింగ ముఖంగా మీకు తృప్తి కలుగలేదా?
ఆ శరణుని ముఖంలా లింగ తృప్తి అవుతుంది గానీ
అంగ ముఖంగా శరణ తృప్తి పొందలేము
"వృక్షశ్య వదనం భూమీ లింగశ్య వదనం జంగమం"
అనే శృతిని చూచి భ్రమించిన భంగితులకు
శివలింగం మొదటేలేదని చెప్పినతడు మీ శరణుడు
చెన్నయ్య ప్రియ నిర్మాయప్రభూ /2277

వృక్షానికి భూమి ముఖమా? భూమికి వృక్షం ముఖమా?
శరణునికి లింగముఖమా, లింగానికి శరణ ముఖమా?
ఈ భేదం తెలిసినవాళ్ళు చెప్పండి
వృక్షానికి నీరుపోస్తే భూమి ఫలిస్తుంది
భూమిలో నీరుపోస్తే వృక్షం ఫలిస్తుంది
శరణ ముఖంగా లింగం తృప్తి పొందుతుంది
లింగ ముఖంగా శరణుని తృప్తి కలుగుతుంది
ఆ లింగ ముఖం శరణుడని తెలియని భంగితులకు
ఇష్టలింగం మొదటే లెదన్నవాడు మీ శరణుడు
చెన్నయ్య ప్రియ నిర్మాయప్రభూ /2278

## జక్కణయ్య

ఉప్పు ఉదకము కలిసినట్లు
నిప్పు కప్పురాలు కలిసినట్లు
వచనము పరిమళమూ కలిసినట్లు
ఆకాశం బయలూ కలిసినట్లు
తాను తానుకావడం తననుతానే కలిసినట్లు
ఝేంకార నిజలింగ ప్రభూ /2282

గురువులో గుణ మెంచలేదు
లింగములో సౌందర్య మెంచలేదు
జంగమములో కులము నెంచలేదు
ఈ కారణంగా భేదమేంచి
గురువులో గుణము నెంచానా

కర్మలకు చిక్కుకొంటా నయ్యా
లింగంలో సౌందర్యము నెంచితే
భవం పాలౌతా నయ్యా
జంగమము కులము నెంచానా
అఘోర నరకంలో పడతానయ్యా
ఇందుకు సాక్షి, నిప్పుల్లో సకల వృక్షాలాదిగా తెచ్చి
కాల్చి భస్మము చేయగా
ఆ భస్మం తొలి స్వరూపం గూర్చి పలుకలేమయ్యా
ఝేంకార నిజలింగ ప్రభూ / 2288

సర్వాంగాలలోనూ బయటా వున్న పరబ్రహ్మ లింగం
కరకమలానికి వచ్చింది చూడరా!
లింగాన్ని సాధించి రహస్యం ఛేదించడం తెలియక
అన్యదైవాలకై వఆలి భవానికి గురియైనారు చూడరా
అందువలన ఈ లింగ తత్త్వాన్నెరిగి పరతత్త్వంలో కూడి
పరిపూర్ణత నందగలిగితే అతడే నిర్ముక్తుడు చూడరా
ఝేంకార నిజలింగ ప్రభూ /2298

## తోంటద సిద్ధలింగ శివయోగి

చేతిలో పండు నుంచుకొని మానెక్కి కొమ్మవంచి
కాయను కోసుకొనే మందమతిలా
అనాది మూలాధపుడు
తన కరస్థల, మనస్థలాలలో నున్నది తానెరుగక
వేరెలింగముంది, వేరె క్షేత్రముంది అని
భిన్న లింగములకై పరిపరి యాచించు
ఈ వేశ్యాపుత్రులకు
గురువులేదు, లింగములేదు, జంగముడులేదు ప్రసాదంలేదు
ముక్తి అనే దేనాటికీ లేదు కనుమా
మహాలింగ గురు శివసిద్ధేశ్వర ప్రభూ /2322

మగనితో సిగ్గుపడే భార్య బిడ్డల నెట్లుకన గలదయ్యా?
లింగముతో సిగ్గుపడే వాడు శరణు డెట్లౌనయ్యా?
ఈ లజ్జ సిగ్గులనే పాశమిదేమయ్యా
సంకల్ప వికల్పాలచే సందేహించే భ్రాంతియే లజ్జయయ్యా
ఔనో? కాదో? ఏమొ? ఎట్లో అని
పట్టుకొంటూ, వదలుతొండే లజ్జాభ్రాంతి తొలగి వుండాలయ్యా
మగని గురుతెరుగని సతికి లజ్జే సిగ్గులు కలుగునయ్యా
లింగము నెరుగని వానికి
సంకల్ప వికల్పమనే సందేహ భ్రాంతి కలిగేనయ్యా
ఈ ఎరుక, మరవులనే ఉభయాల ముసుగు తీసి
నెరుగా ఎరుకలో సన్నిహితమవ్వని జడులకు

లింగానుభవము జతగూడునా అయ్యా?
మహాలింగ గురు శివసిద్ధేశ్వర ప్రభూ /2325

తల్లి లేని తండ్రి లేని
పుట్టు లేని, ఎవ్వరికీ కాని
అయోని సంభవుడవు నీవై నందున
నిన్ను నేను ని:కల లింగమన్నానయ్యా
మహాలింగ గురు శివసిద్ధేశ్వర ప్రభూ /2336

నూనెను త్రాగినవత్తి జ్యోతి తాకుతో జ్యోతియైనది గనుమా
సద్భక్తి స్నేహ మోహంతో లింగ స్పర్శను పొందగా
ఆభక్తుని తను, మన, కరణాలన్నీ లింగమైనవి గనుమా
లింగమునంటి మరిదేనిని తాకని నిర్మోహిని
మహేశ్వరుడంటాను గనుమా
మహాలింగ గురు శివసిద్ధేశ్వర ప్రభూ /2337

దేహమే దేవలం, కాళ్ళే కంభాలు, శిరమే శిఖరం గనుమా
హృదయ కమల కర్ణికావాసమే సింహాసనం
మహాఘన పరతత్వమనే ప్రాణ లింగానికి రూపమిచ్చి
మహాదళ పద్మపుష్పంతో పూజించి
పరమ పరిణామమనే నైవేద్యము సమర్పించి
ప్రాణలింగానికి ప్రాణ సంబంధమైన
పూజను చేస్తున్నాను గనుమా
మహాలింగ గురు శివసిద్ధేశ్వర ప్రభూ /2338

## స్వతంత్ర సిద్ధలింగేశ్వరుడు

అంధుని ముందర బహుభంగుల నృత్యము చేసినాఏమి?
గాంచి స్పందించునా అయ్యా
చెవిటికి సంగీత సాహిత్యములు వినిపింపనేమి?
విని, గ్రహించి స్పందించు నా అయ్యా
జ్ఞానానుభావము, లేనివారు ఏమి చదివి, ఏమివిన్నానేమి
నిజగురు స్వతంత్ర సిద్ధేశ్వరుని నెరగని వారి విద్య, వినుకడ
బధిరాంధకుల వినుకడ, దర్శనంలా వుంటుంది /2384

పాములవాడు పాములనాడించే టప్పుడు తనను జాగ్రత్తగా
కాచుకొంటూ పాముల నాడించినట్లు
ఏమాట మాట్లాడినా ఆచితూచి మాట్లాడాలి
అదెలాగంటే
తన వచనమే తనకు వ్యతిరిక్తం కావచ్చును గనుక
అన్యుల నుండి వచ్చిందనరాదు
మలిగినా వెలిగినా తన వచనంలోనే వుంది

నిజగురు స్వతంత్ర సిద్ధలింగేశ్వరా పగా-పగా
తన వచనమే తప్ప వేరుకాదు /2417

## దేశికేంద్ర సంగన బసవయ్య

చంద్రమౌళి యనిపించుకొని
కాముని కాల్చేనంటె నవ్వు వచ్చింది నాకు
మాయాకోలాహులు డనిపించుకొని
జడలో సుదతిని దాల్చినాడంటే నవ్వొచ్చింది నాకు
ని:కల గురునిరంజన చన్నబసవలింగ డనిపిందుకొని
నాకు పతియై భోగించినది చూసి నవ్వొచ్చింది నాకు /2427

## నిరాలంబ ప్రభుదేవుడు

శ్రీ గురుస్వామి కరుణించి ఇచ్చిన ఇష్టలింగం
కర, మన, భావల్లో వుంచి పూజించడం తెలియక
భ్రష్ట విప్రుని మాటవిని నష్టానికి గురయ్యే
కంచు, తామ్రం మొదలైన అనతదేవుళ్ళు భజనలు చేసే
మడ్డి జడమానవుల నాకెప్పుడూ చూపకుమయ్యా
నిస్సంగ నిరాళ నిజలింగ ప్రభూ /2436

## పరంజ్యోతి

కాయముదాల్చి మాయ వదలాలను మొద్దులకు
మాయ వదిలేదెట్లయ్యా
దేహముదాల్చి చూచి గాంచి
ఆ అమృతం భుజించామని పల్కుతారు
ఆ అమృతం తిన్నపిదప ఆకలుంటుందా? చెప్పరా
ప్రళయ విద్య, వాత, పిత్త, క్లేష్మాలను త్రావి
ఆ అమృతం త్రాగామన్న వారికి
ఏనాటికి కొరకదు కనరా
ఇటువంటి భ్రాంతులు, భ్రమితులు పడ్డపాట్లకు
కొనలేదు మొదల్లేదు
చిత్తే తానైన మహాత్మునికి
లయలేదు, భయంలేదు, అనువులేదు
దేహంతో చూడగల కోతిచేష్టలు, ఎన్నటికీ లేవు
మహొతోత్తముడైన
వరనాగుని గురువీరుడే పరంజ్యోతి మహావిరక్తి / 2437

www.lingayatreligion.com

# బసవలింగదేవుడు
అయ్యా మంటిపై నాసతో మోహించేనయ్యా
నా జీవాత్మ
కన్నెలపై నాసతో కరగి మరగిందయ్యా
నా అంతరాత్మ
పొన్నుపై ఆశామలంలో కంది కుందెనయ్యా
నా పరమాత్మ
ధనధన్యాలపై నాసతో పొడి పొడియైనదయ్యా
నా నిర్మలాత్మ
తల్లితండ్రి బంధు బలగమనే
ఆశల కొలనిలో పోట్లాడి చచ్చెనయ్యా
నా జ్ఞానాత్మ
అన్నదమ్ములు, అక్కచెల్లేళ్లు, వదిన మరదళ్ళను
ఆశల సంకెళ్ళలో చిక్కినదయ్యా
నా భూతాత్మ
ఇట్లీ జడాత్ముల సంగంవల్ల సత్య భ్రష్టుడైతినయ్యా
గురువర్యా ఇంక నాకు గతియేదయ్యా
శ్రీ గురులింగ జంగమమా
హరహర శివశివ జయజయ కరుణాకర
మత్ప్రాణనాథ, మహా శ్రీ గురుసిద్ధలింగేశ్వరా /2438

అయ్యా నాలో మీరెంత వెదికినా
రవ్వంత సుగుణం లేదయ్యా
నాలో మీరు గమనించితే
సప్త సముద్రాలంత సప్తద్వీపాలంత అపరాధ ముందయ్యా
తండ్రి నా అపరాధములు లెక్కించక
మీ కరుణార్ద్ర దృష్టితో కావుమయ్యా
పరమారాధ్య పరాత్పరమూర్తి
శ్రీ గురులింగ జంగమమా
మీకు ఈరేడు లోకాలలోనూ
అపరాధ క్షమితులను బిరుదున్నది కదయ్యా
హరహర శివశివ జయజయ కరుణాకర
మత్ప్రాణనాథ, మహా శ్రీ గురుసిద్ధలింగేశ్వరా /2439

# బాలసంగయ్య
ఈ వచనాను భావము నందున్న అర్థము
సకల వేదాగమశాస్త్ర పురాణాల్లోనూ ఉన్నది గనుమా
ఈ వనాను భావార్థము
సకల వేదాగమ శాస్త్ర పురాణాల్లోనూ లేదు కనుమా
ఈ వచనాను భావార్థము
సకల వేదాగమ శాస్త్ర పురాణాలకు అందదు గనుమా
ఈ వచనాను భావార్థము
సకల వేదాగమ శాస్త్ర పురాణాతీసము గనుమా
అప్రమాణ కూడల సంగమదేవా. /2441

నాదేహం అనే ప్రాకారంలో
మనస్సనే శివాలయం గనుమా
మనస్సనే శివాలయంలో
చిద్రూపమనే సింహాసనం గనుమా
చిద్రూపమనే సింహాసనం మీద
చిత్ప్రకాశమనే లింగం నెలకొల్పి
నిశ్చింత అనే హస్తమును తాకి పూజించగా
భవమాల తెగి భవరహితుడైతిని కనుమా
అప్రమాణ కూడల సంగమదేవా /2443

రాతిదేవుడు దేవుడుకాడు
మట్టిదేవుడు దేవుడుకాడు
కొయ్యదేవుడు దేవుడుకాడు
పంచలోహాలతో చేసిన దేవుడు దేవుడుకాడు
సేతురామేశ్వరము, గోకర్ణము, కాశి, కేదారము
మొదలైన అష్టావష్టి కోటి (86 కోట్ల) పుణ్యక్షేత్రాలు లోనున్న
దేవుళ్ళు దేవుళ్ళు కారు
తన్ను తానెరిగి తానేమని తెలిసిన
తానేపో దేవుడు చూడుమా
అప్రమాణ కూడల సంగమదేవా! 2444

బ్రహ్మ-దేవుడుగాడు విష్ణువు దేవుడుకాడు
ఈశ్వరుడు దేవుడుకాడు సదాశివుడు దేవుడుకాడు
సహస్రశివ, సహస్రాక్ష సహస్ర పాదుడైన విరాట్పురుషుడు దేవుడుకాడు
విశ్వతోముఖ, విశ్వతోచక్షు, విశ్వతోబాహు
విశ్వతోపాదుడైన పరమపురుషుడు దేవుడుకాడు
సహజ నిరాలంబమే తానని తెలిసిన మాహాశరణుడు తానే దేవుడు కనుమా
అప్రమాణ కూడల సంగమదేవా/2453

## మడివాళప్ప

నాకాలు నాచేయి నాకన్ను నాముక్కు
ననోరు నాఒళ్ళు నామనసు నాప్రాణం
ఇవి మోదలుగా సమస్తము నాదనేది అదేది?
ఏది అవునో అదే తానయ్యే కదా!
నిరుపమ నిరాళ మహాప్రభు మహాంతయోగి /2464

వచ్చినది వదలక రానిదాని కాసపడక
షడ్రసము లొక్కరీతిని చేకొని చవిగ భుజించి
చింతవిడిచి సంతోష మలుముకొని
నగవులకు పగలకొక్కమై తళతళమని మెరసి
వైరాగ్యమే ఆరోగ్యమై ఉండక, భవరోగ వ్యాధికి నెలవునై
సత్తు చచ్చిపోయింది అనంతకాల మనంత జన్మలందు

నిరుపమ నిరాళ మహాత్రప్రభు మహాంతయోగి / 2465

## ముమ్మిడి కార్యేంద్రుడు

విత్తులో వుండే వృక్షఫలాన్ని రుచిచూడగలమా?
బిందువులో నుండే సతీ సంభోగము సంఘటించేనా?
వాన చినుకులో నుండే హరమంజి ముత్యాలు
మూలగాచేసి కంఠంలో ధరించగలమా?
పాలలోవున్న నెయ్యి వెదికతే దొరికేనా?
చెరుకులోనున్న బెల్లం కళ్ళకు కనిపిస్తుందా?
తనలోవున్న శివతత్వము తలచిన క్షణంలో అనుభవానికి వస్తుందా?
భావించి తెలిసి, మధించి ప్రయోగాంతరంలో ప్రసన్నము చేసికోని
ఆ అనుభవ సుఖంలో ఓలలాడడం
అతిచతురుడైన శరణునికి గాక అన్యలకు వీలుందా?
మహాఘన దొడ్డ దేశికార్య గురుప్రభూ /2466

భక్తి అనే పాలను మనస్సులో పేరనిచ్చి
దానితో గడ్డగట్టిన ధృఢత్వపు పెరుగును
శరీరమనే పాత్రలో నింపి
తత్వమనే కవ్వంతో చిలుకగా
లింగమనే నవనీతము తేలిరాగా దాన్ని స్వీకరించి
జ్ఞానాగ్నిలో వెచ్చపెట్టగా
నిజవాసనతో ప్రకాశిస్తున్న నేయిని సేవించగా ఆ బలంతో
ఆత్మయే లింగమయింది కనుమా
మహాఘన దొడ్డ దేశికార్య గురుప్రభూ /2467

పగటివేళ చీకటి వుంటుందా?
రాతిరివేళ పగలుంటుందా?
జాగ్రత్సమయంలో స్వప్నాలుంటాయా?
దు:ఖమున్నప్పుడు ఆనందముంటుందా?
నీవు ప్రసన్నుడవై నప్పుడు నేనున్నాను?
నేను ప్రసన్నుడనై నప్పుడు నీవుంటావా?
నీవున్నకడ నేను లేను నేనున్నకడ నీవు లేవు
మహాఘన దొడ్డ దేశికార్య గురుప్రభూ /2468

## షణ్ముఖస్వామి

బసవన పేరు కామధేనువు చూడండహో
బసవన పేరు కల్పవృక్షము చూడండహో
బసవన పేరు చింతాంణి చూడండహో
బసవన పేరు పరసవేది చూడండహో
బసవన పేరు సంజీవనమూలిక చూడండహో
ఇటువంటి బసవ నామామృతము
నా నాల్కపైనిండి పోంగిపోరలి మనసు నిండింది
ఆ మనస్సు నిండి వెలువడి సకల కరణేంద్రియాల్లో నిండింది

ఆ సకల కరణేంద్రియాలు నిండి పొంగిపొరలి
సర్వాంగాలు రోమంచనమై నందున
నేను బసవాక్షరమనే పడవనెక్కి
బసవ బసవ బసవా అని
భవసాగరము దాటానయ్యా అఖండేశ్వరా. - షణ్ముఖస్వామి/2480

## హేమగల్లు హంప

అన్నపు గొడవలేని వాడికి
ఆరాటాల గొడవుంటుందా?
ఖేచర పవన సాధకునికి
భూచరమందడుగిడు కోరిక వుంటుందా?
వజ్రకవచం ధరించిన వాడికి
బాణపు భయ ముంటుందేమయ్యా
నిర్మాయునికి మాయపు ఆర్భాట ముంటుందా?
నిర్వ్యసనికి వ్యసనాల బెదరుంటుందా?
పరమగురు పడువిడి మల్లికార్జునిలో చేరినవాడికి
అన్యదైవాల భయం ఉంటుందా? /2489

ఉలి బాడిసలకు లొంగని మోడు
గొడ్డలి కొడవళ్ళకు లొంగునా?
పురాతనుల వచనామృతమను ఉలితో చీల్చి
బాడిసతో చెక్కితే సిగ్గిల్లని మనసు
వేదాగమాలనే గొడ్డలి కొడవళ్ళకు తెగేనా? తెగదు
మోడైన మనస్సు, పీడైన మనస్సు, పాడైన మనస్సు
బంధిత మనస్సు, రగిలిన మనస్సు, సర్వ చండాలపు మనస్సు యొక్క
సంగపు వలలో చిక్కి భంగపడుతుంటినిరా
నిర్భంగ నిర్లేప నిజగురు నిశ్చింత స్వయంభూ
పరమగురు పడువిడి సిద్ధ మల్లినాథ ప్రభూ /2490

నడువలేని కుంటివాడికి గ్రుడ్డి పెళ్ళాము దొరికితే
నడువగలదా వారి జీవితయానం?
మాటాడలేని మూగకు మహారాజు పట్టం లభిస్తే
ప్రజా, పరివార, రాజ్యాలను నడిపించ గలడేమయ్యా?
అజ్ఞాన గుణాల మాయతెగక
సుజ్ఞాన సంసార ముంటుందా అయ్యా
జీవన గుణమున్నంతదాక పరమాత్మని బోధకు పరుగులిడితే
స్వస్థిర చిత్తుడయ్యా
సంసార మాయయే ప్రాణాధికంగా నున్నవారికి ని:సంసార
ముండగలదా అయ్యా
పరమగురు పడువిడి సిద్ధ మల్లినాథ ప్రభూ /2494